మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 04.07.2026 | సంపుటి : 01 | సంచిక : 179 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 04.07.2026 | Volume : 01 | Issue :179 | Pages : 12 | Cost : 2/- |

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph:9440032006

# బిఆర్ఎస్ అప్పులు అక్షరాలా రూ. 8,21,651 కోట్లు

## - అనేక సంస్థలకు వేలకోట్ల బకాయిలు పెట్టిన ఘనులు

- చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు
- నాటి అప్పులు, తప్పులపై కెసిఆర్ స్పందించాలి
- హరీష్ రావు అబద్ధాలను కట్టిపెడితే మంచిది
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్,జూలై 3** :గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేసిన భారీ అప్పులు, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రస్తుతం లేనిపోని అబద్ధాలను ప్రచారం చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన తప్పులను తక్కువ చేసి చూపించేందుకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రయత్నిస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. మంత్రిగా పనిచేసిన విషయాన్ని మరిచిపోయి హరీశ్ మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టమైన లెక్కలను బయటపెట్టిన ఆయన.. గత పాలకులు రాష్ట్రంపై సుమారు రూ. 8,21,651 కోట్ల అప్పులు , బకాయిల భారాన్ని మిగిల్చారని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం ఎంతో శ్రమతో క్రమబద్ధీకరిస్తోందని వెల్లడించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల్లోని పిల్లలకు నాణ్యమైన భోజనం, బట్టలు , కనీస సౌకర్యాలను కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తమ ప్రభుత్వం వచ్చాకే విద్యా సంస్థల్లోని వసతులను మెరుగుపరిచి సంక్షేమానికి పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను డిప్యూటీ సీఎం తీవ్రంగా ఖండించారు. బొగ్గు గనుల కేటాయింపులు, ఉత్పత్తికి సంబంధించి మిగతా2లో...

# అమర్‌నాథ్ యాత్రికులకు మోడీ శుభాకాంక్షలు

- యాత్రలో పాల్గొనడం గొప్ప అనుభూతిగా వెల్లడి
- యాత్రలో జాగ్రత్తలు పాటించాలంటూ ఎక్స్ వేదికగా పిలుపు



**న్యూఢిల్లీ,జూలై 3** : అమర్ నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. శివభక్తులను ఉద్దేశించి రాసిన లేఖను ఎక్స్ వేదికగా పంచుకుంటూ మోదీ పలు కీలక విషయాలను ప్రస్తావించారు.'పవిత్రమైన అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనడం ఒక గొప్ప భాగ్యం. ప్రతి సంవత్సరం మంచు లింగాన్ని నేరుగా మిగతా2లో...

# కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల నటన అద్భుతం

## - కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా



**హైదరాబాద్,జూలై 3** : కాంగ్రెస్, భారాస నేతల నటన అద్భుతంగా ఉందని, బిగ్‌బాస్ షోను తలపిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గురువారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. ప్రజలు మీ నాటకాలు చూసి నవ్వుకుంటున్నారు. అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే రెండు పార్టీలూ అర్హత సాధిస్తాయని అన్నారు. మిగతా2లో...

# బిఆర్ఎస్ హయాం అప్పులపై తప్పుడు ప్రచారం

- తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న రుణాలు రూ.4.17 లక్షల కోట్లే
- మంత్రి జూపల్లికు హరీష్ రావు లేఖ



**హైదరాబాద్,జూలై 3** : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు... ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్బీఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు వెల్లడించారు. హరీశ్‌రావు లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హామీతో మిగతా2లో...

# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

## - హెచ్చరించిన వాతావరణ శాఖ



**విశాఖపట్టణం,జూలై 3** : ఉత్తర, పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

మిగతా2లో...

# రైతుభరోసా నిధుల విడుదల

## నాలుగు రోజుల్లో రూ.6,590.37 కోట్ల జమ



**హైదరాబాద్,జూలై 3** : రైతు భరోసా పథకం అమలులో తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. కేవలం నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.6,590.37 కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసి రికార్డు సృష్టించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. నేడు నాలుగో విడతలో 4 నుంచి 5 ఎకరాల భూమి ఉన్న రైతులకు రూ.1,188 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ఈ విడతలో

మిగతా2లో...

# రండి అప్పుల సంగతి తేలుస్తా...

- అబద్ధాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- మరోమారు హరీష్ రావుకు జూపల్లి సవాల్



**హైదరాబాద్,జూలై 3** : తెలంగాణ అప్పులపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చకు మరోమారు సిద్ధమయ్యారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని.. సాయంత్రం 5 గంటలకు వస్తానని బీఆర్ఎస్ నేతలకు మరోసారి సవాల్ విసిరారు. 'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి. నా లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తా. మీ లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తారా? బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? కేసీఆర్ రాకపోతే జూపల్లి చెప్తున్న లెక్కలు తప్పని మీడియాతో చెప్పమనండి. ఖబడ్దార్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్.. పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల పౌరుషమా చూసుకుందాం' అంటూ ఛాలెంజ్ చేశారు. 'నేనెక్కడికీ పారిపోలేదు. పారిపోయే లక్షణం నాకు లేదు. నా మాటకు కట్టుబడి ఉన్నాను. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్‌లాగా కేటీఆర్, హరీశ్ వ్యవహరిస్తున్నారు.

మిగతా2లో...

# రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణం

- ఈ జూలై నెలలో 10 ప్యాకేజీల పనులు ప్రారంభం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు: ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 3** : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో 'న భూతో న భవిష్యతి' రీతిలో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణానికి సంకల్పించామని,అందులో భాగంగా జూన్ 28న నల్లగొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర హ్యామ్ రోడ్ల పనుల పైలాన్ ఆవిష్కరణ చేసుకుని,పనులు ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మిగతా2లో...

# మంత్రి కొండా సురేఖతో పిసిసిఎఫ్ వినయ్ కుమార్ భేటీ

అటవీ సంపద పరిరక్షణ, పచ్చదనంపై కార్యాచరణ

- ను అమలు చేయాలని నూతన పిసిసిఎఫ్ కు దిశానిర్దేశర

మాజీ పిసిసిఎఫ్ సువర్ణను చీరతో సత్కరించిన మంత్రి

**హైదరాబాద్,జూలై 3** : రాష్ట్ర అటవీదళాల నూతన ప్రధాన సంరక్షణాధికారి (పిసిసిఎఫ్)గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కుమార్ శుక్రవారం అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖను జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అటవీ సంపద పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపు, జీవ వైవిధ్య సంరక్షణ, సామాజిక అటవీ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మిగతా2లో...



# అమర్‌నాథ్ యాత్రికులకు మోడీ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

దర్శించుకునే ఈ అవకాశం లక్షలాది మంది శివభక్తులకు అత్యంత పవిత్రమైన, మరపురాని అనుభూతిని ఇస్తుంది. ఈ సంవత్సరం యాత్రకు సిద్ధమవుతున్న భక్తులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ యాత్ర భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఒక శాశ్వతమైన అధ్యాయమని ప్రధాని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా సనాతన సంస్కృతిని అనుసరించే లక్షలాది మంది భక్తులు ప్రతి ఏటా బాబా అమర్‌నాథ్ ఆశీస్సుల కోసం జమ్మూ కశ్మీర్‌కు వస్తుంటారని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాలు, విభిన్న భాషలు, భిన్నమైన ఆచారాలు ఉన్నప్పటికీ.. మహాదేవుని ఆశీస్సులు పొందాలనే ఒకే ఒక సంకల్పంతో భక్తులంతా ఇక్కడికి తరలివస్తారని, ఈ రెండు నెలల కాలంలో బాబా బర్ఫానీ పవిత్ర సన్నిధిలో భారతదేశ 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుందని మోదీ అన్నారు. ఈ యాత్ర సజావుగా సాగడానికి అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కశ్మీర్ పోలీస్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఆరోగ్య కార్యకర్తలు, పరిపాలనా అధికారులు, పారిశుద్ధ్య కార్మి కులు, వాలంటీర్లకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపా రు. ఈ ఏడాది యాత్ర సందర్భంగా భక్తులందరూ తమ జీవితంలో ఐదు ముఖ్యమైన సంకల్పాలను స్వీకరించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అమర్‌నాథ్ యాత్ర మార్గంలో ఎక్కడా చెత్తాచెదారం వేయకుండా, పరిశుభ్రత నియమాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. వాతావరణ మార్పులు, వర్షాల నేపథ్యంలో జారే మార్గాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పరిపాలనా యంత్రాంగం ఇచ్చే ఆదేశాలను, ట్రాఫిక్ నిబంధనలను, భద్రతా సూచనల ను పూర్తిగా అంకితభావంతో పాటించాలని సూచిం చారు. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు, యాత్రికులు తమ ప్రయాణ ఖర్చులలో కనీసం 10 శాతం మొత్తాన్ని జమ్మూ కశ్మీర్‌లోని స్థానిక ఉత్పత్తుల ను కొనుగోలుకు కేటాయించాలి. ఇది అక్కడి కుటుం బాలకు, యువ తకు ఉపాధినిస్తుందన్నారు. రక్షాబంధన్ పండుగతో ముగిసే ఈ యాత్ర ముగింపు సందర్భం గా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అమ్మ పేరిట ఒక మొక్క ప్రచారం లో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాల న్నారు. దేశమే ప్రథమమనే భావనతో, మన బా ధ్యతలను ఏడాది పొడవునా నిజాయితీగా నిర్వర్తిస్తూ, 'వికసిత్ భారత్' నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించా లి. చివరగా, భక్తులందరి ప్రయాణం సుఖమయంగా, సురక్షితంగా, ఆధ్యాత్మికంగా సాగాలని ప్రధాని ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ అప్పులు అక్షరాలా రూ. 8,21,651 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించి సంస్థను నష్టాల్లోకి నెట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిని కాపాడుకోవడానికి అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని వివరించారు. సింగరేణిలో జరిగిన గత ప్రభుత్వ కాలపు అక్రమ వ్యవహారాలపై తాము విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో, బయటా అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించిన ఆయన, దమ్ముంటే తమతో నేరుగా బహిరంగ చర్చకు రావాలంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ. 8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. మంత్రిగా పనిచేశానని మర్చిపోయి మరీ హరీశ్ మాట్లాడుతున్నారని.. అనేక అంశాలపై అబద్ధాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలన్నారు. బీఆర్ఎస్ నేతల అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల పునాదులపై పదేళ్లు పరిపాలించారని.. బీఆర్ఎస్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు అనేక విషయాలపై అబద్దాలు చెబుతున్నారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకురావాలి. బీఆర్ఎస్ నేతలు చెప్పే అవాస్తవాలు ప్రజల్లోకి వెళ్లకూడదు. సోషల్ మీడియా వ్యవస్థల ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అబద్దాల పునాదులపై పదేళ్లపాటు పరిపాలన చేశారు. బీఆర్ఎస్ నేతలు కావాలనే ప్రభుత్వంపై పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ పార్టీ హయాంలో చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నాం. 2014 నుంచి 2023 వరకు అప్పులు చేసి రాష్ట్రంపై పెనుభారం వేసింది నిజం కాదా? వివిధ మార్గాల ద్వారా మీరు చేసిన అప్పు రూ. 8.21లక్షల కోట్లు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారు?అప్పుల అంశంపై నిత్యం మాట్లాడితే రాష్ట్రం పరువు పోతుందని తగ్గాం. మేం వచ్చాక రూ. 2.08లక్షల కోట్లు చెల్లించాం. 10 శాతం వడ్డీకి కూడా మీరు అప్పులు తెచ్చారు. కట్టాల్సిన వడ్డీని రూ. 34 వేల కోట్ల నుంచి రూ. 11వేల కోట్లకు తగ్గించాం. బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. సింగరేణిపై ప్రతిరోజూ అబద్దాలు చెబుతున్నారు' అని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో ఏ మూలన చూసిన నాణ్యమైన ఆర్ అండ్ బి డబుల్ రోడ్లు వినియోగంలోకి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. 'మంచి రోడ్డు - ప్రగతికి సూచిక' అని తాను బలంగా విశ్వసిస్తానని, దీంతో పల్లె పట్టణాలకు కనెక్టివిటీ పెరిగి,గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే స్థానికంగానే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు పనుల పురోగతిపై డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి లోని విభాగాల వారీగా పనుల పురోగతిపై కూలంకషంగా చర్చించిన మంత్రి,చేపట్టిన కీలక పనులు ఏ దశల్లో ఉన్నాయో అధికారులను ఆరా తీశారు. మొదటి ఫేజ్ లో సుమారు 13వేల కోట్లతో 6092 కి.మీ రోడ్ల పనులు 34 ప్యాకేజీల్లో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనుండగా..ఈ జూలై నెలలోనే 10 ప్యాకేజీల పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్యాకేజ్-2లో సుమారు 155 కోట్ల అంచనా వ్యయంతో 42కి.మీ పొడవుగల నల్లగొండ-మహబూబ్ నగర్ డబుల్ రోడ్డు పనులు ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో పనుల్లో వేగం పెంచాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు ఆశించిన స్థాయిలో లేవని,అయినా.. వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మూడు షిఫ్టుల్లో రోడ్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణం కోసం నిష్ణాతులై, నిరంతరం ఫీల్డ్ లో ఉండే ఇంజనీర్లను ఎంపిక చేసి,ప్యాకేజీల వారిగా పనుల బాధ్యతలు అప్పజెప్పాలని,పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయించడం చీఫ్ ఇంజనీర్ల బాధ్యతేనని మంత్రి స్పష్టం చేశారు. ఈనెల 6న కరీంనగర్ జిల్లాలో చేపట్టే హ్యామ్, రోడ్ల పనులకు ఆ జిల్లా మంత్రులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అందుకు సంబంధిత ఏర్పాట్లు చూడాలని సి.ఈ లు బి.వి రావు,వసంత్ నాయక్ లను మంత్రి ప్రత్యేకంగా ఆదేశించారు. రాజేంద్ర నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హై కోర్టు భవనం,జడ్జిల నివాస సముదాయ భవనాల నిర్మాణాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని,నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 16 శాతం పనులు పూర్తయ్యాయని సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి, నర్సింగ్ రావు వివరించగా....మూడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు జరగాలని,అందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి, నిర్మాణ సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని మంత్రి వారిని ఆదేశించారు. అక్కడ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న ఇంజనీర్ల సంఖ్యను పెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్ నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

# మంత్రి కొండా సురేఖతో పిసిసిఎఫ్ వినయ్ కుమార్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడం, ప్రభుత్వ లక్ష్యాలు, అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, తదితర అంశాలపై వీరిరువురు సమగ్రంగా చర్చించారు. అటవీ సంపదను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సురేఖ పిసిసిఎఫ్ కు సూచించారు. అటవీ శాఖ కార్యక్రమాల అమలులో సాంకేతికత వినియోగం, అటవీ రక్షణ చర్యల బలోపేతం, పచ్చదనం పెంపుదల, అటవీ అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణను మరింత వేగవంతం చేయాలని మంత్రి వినయ్ కుమార్ కు దిశానిర్దేశర చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల సాధనకు అటవీ శాఖ పూర్తి నిబద్ధతతో పనిచేస్తుందని పీసీసీఎఫ్ వినయ్ కుమార్ ఈ సందర్భంగా మంత్రికి హామీ ఇచ్చారు. అడవుల సంరక్షణకు అహర్నిశలు కృషి చేస్తూ, అటవీ సంపదను కాపాడుతున్న అటవీ అధికారులు, సిబ్బందికి ప్రతి ఏటా అవార్డులు, నగదు ప్రోత్సహాకాలు అందించేలా చర్యలు చేపట్టినందుకు గాను పిసిసిఎఫ్ వినయ్ కుమార్ మంత్రి సురేఖ గారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అటవీ రంగంలో ఈ చర్య మైలురాయిగా నిలుస్తుందని, అటవీ సిబ్బంది సేవలకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవానికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు. పదవీ విరమణ తర్వాత తనను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ పిసిసిఎఫ్ సువర్ణను మంత్రి కొండా సురేఖ చీరతో సత్కరించి, అభినందించారు. అటవీ శాఖకు ఆమె అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. పదవీవిరమానంతర జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్ష కురిసే అవకాశం ఉందని, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. వాయవ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే రెండు, మూడు రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం మేఘావృతమైన వాతావరణంతో శ్రీకాకుళం, పోలవరం, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. 40 మంది మృతి

**ఇస్లామాబాద్,జూలై 3 :**పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు.. లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 40 మంది ప్రయాణికులు మరణించారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ బలూచిస్థాన్ రాష్ట్రంలో షేరానీ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న షేరానీ జిల్లా ఉన్నతాధికారులు, వైద్యులు, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స కోసం ఝోబ్‌లోని ట్రామా సెంటర్‌కు తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇటీవల జరిగిన అత్యంత ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఇదీ కూడా ఒకటని అధికారులు తెలిపారు. సాంకేతిక లోపంతో ఓ బస్సు ఆగిపోయిందని, దీంతో అందులోని ప్రయాణికులను కూడా ఈ బస్సులోకి ఎక్కించారని అధికారులు చెప్పారు. దీంతో బస్సు ప్రయాణికులతో నిండిపోయిందన్నారు. ఈ ప్రమాదం జరిగిన బస్సు.. 36 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి బయలుదేరిందని పేర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభమైందని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల నటన అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పులతోపాటు అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రండి. మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆధ్వర్యంలో తేదీ, సమయం, వేదిక నిర్ణయిస్తాం. కాంగ్రెస్, భారాస పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు మేం సిద్ధం. మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు, అందించిన సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చిద్దాం. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని సంజయ్ అన్నారు.

## బిఆర్ఎస్ హయాం అప్పులపై తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్న రుణాలు కలిపి మొత్తం రూ. 4.17 లక్షల కోట్లేనని అసెంబ్లీలో వివరించినట్లు తెలిపారు. ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటించానని గుర్తు చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రూ. 1,77,058 కోట్ల అప్పు చేసినట్లు మంత్రి జూపల్లి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 2026 జూన్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ. 1,86, 067 కోట్లుగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. మరోవైపు, 2026 మార్చి 18న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రభుత్వం చేసిన ఎఫ్ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ. 3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ తమ లెక్కలను మార్చడం లేదని, కాంగ్రెస్ మాత్రం సందర్భానుసారంగా అప్పుల అంకెలను మారుస్తోందని విమర్శించారు. తమ అంచనాల ప్రకారం వివిధ మార్గాల ద్వారా ప్రస్తుత ప్రభుత్వం సుమారు రూ. 4.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ అంశానికి సంబంధించిన అసెంబ్లీ వీడియోలు, ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు, ఆర్బీఐ అధికారిక గణాంకాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరిన హరీశ్ రావు,అప్పుల అంశంలో తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

# రండి అప్పులు సంగతి తేలుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర అప్పు రూ. 3,17,015 కోట్ల అని ఒకసారి, రూ. 3,85,045 కోట్లు అని మరోసారి అసెంబ్లీలో కేటీఆర్ అన్నారు. రాష్ట్ర అప్పు రూ. 4, 26,499 కోట్లు అని ఒకసారి.. రూ. 4,17, 496 కోట్లు అని మరోసారి హరీశ్ అసెంబ్లీలో అన్నారు. కేసీఆర్ దిగిపోయే సరికి రూ. 8,21, 651 కోట్ల అప్పు ఉంది. నేను చెప్తున్న లెక్కలు తప్పు అయితే మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని తాజాగా సవాల్ చేశారు. కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులను కేటీఆర్, హరీశ్ ఎందుకు చెప్పడం లేదు. మిషన్ భగీరథ కోసం తెచ్చిన అప్పులు ప్రజలు కడతారా?' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అబద్దాలు చెప్పే వాడిని కాదని మంత్రి తెలిపారు. ఆత్మ గౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. ఉద్యోగానికి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకునే వాడినని తెలిపారు. రాజకీయాల నుంచి వ్యాపారంలోకి రాలేదని.. వ్యాపారం చేసి రాజకీయాల్లోకి వచ్చినట్లు జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

# రైతుభరోసా నిధుల విడుదల

(మొదటి పేజీ తరువాయి)

4.41 లక్షల మంది రైతులు లబ్ది పొందినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటివరకు మొత్తం 65.76 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా సాయం జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన అర్హులైన రైతులకు కూడా దశలవారీగా నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు

# ఉస్మానియా వైద్యుల అరుదైన చికిత్స

**అవయవ మార్పిడిలో రికార్డు సృష్టి**

**వైద్యులను సన్మానించిన మంత్రి దామోదర**

**హైదరాబాద్,జూలై 3 :** నగరంలోని ఉస్మానియా ఆస్పత్రిలో 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో వైద్యులను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్ర వైద్య రంగంలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. దేశ వైద్య చరిత్రలోనే అత్యంత అరుదైన ఘనతను ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రి సొంతం చేసుకుంది. అవయవదానం అనేది మహాదానం, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.' అని అన్నారు. ఉస్మాని యా ప్రభుత్వ ఆస్పత్రిలో తొలిసారిగా 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు అత్యంత విజయవంతంగా పూర్తి చేశారు. సుమారు 36 గంటల పాటు ఎంతో క్లిష్టంగా సాగిన ఈ శస్త్రచి కిత్సను విజయవంతం చేసిన డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని వైద్య బృందాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యుల ప్రతిభను, వారి



అంకితభావాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అవయవదానం అనేది మహాదాన మని, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా పిలుపుని చ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం గట్టి సంకల్పంతో పనిచేస్తోందని మంత్రి దామోదర స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే వైద్య రంగ బలోపేతానికి పెద్దపీట వేస్తూ గత రెండున్నరేళ్ల కాలంలోనే 15 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించారు. అంతేకా కుండా, తాజాగా మరో 6,238 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిం దన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలను నిరంతరం విస్తరిస్తున్నామని, ఉస్మానియా వైద్యుల ఘనతతో తెలంగాణ వైద్య రంగానికి జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు లభిం చిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల భూపోరాటంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సేన సమితి సంగారెడ్డి నాయకులు



**మన సమగ్ర ప్రజావాణి జులై 03 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**తెలంగాణ ఉద్యమకారుల భూపోరాట కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కలబ్గూర్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు. పోలీసుల కళ్లుగప్పి నిర్వహించిన ఈ భూపోరాటంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి చాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, వారి హక్కులను పరిరక్షించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమం, గౌరవ పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేణు మాధవ్, గోపాల్ రెడ్డి, చంద్రిక కరుణాకర్, కృష్ణ, నితిన్ ఆనంద్ యాదవ్, మనోజ్ రెడ్డి, నరసింహ రెడ్డి, కృష్ణ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ బిఆర్ఎస్ కు షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షుడు
- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్,



**ప్రజావాణి వేములవాడ టౌన్ 3 జులై 2026:**వేములవాడ రూరల్ మండలం తురుకాష్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఎస్‌కే హుస్సేన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సయ్యద్ మోదీన్, పలువురు గ్రామస్తులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు...గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు పేర్కొన్నారు..

## మెడికల్ అన్‌ఫిట్ కార్మికులకు సూటబుల్ జాబ్ ప్రక్రియ ప్రారంభం

- జూలై 6న కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు



**మంథని నియోజక వర్గం/సింగరేణి, జూలై 3: ప్రజావాణి:** సింగరేణి అండర్‌గ్రౌండ్ గనుల్లో పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికులకు సూటబుల్ జాబ్ కల్పించే ప్రక్రియ ప్రారంభమైనట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ–1 బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను తెలిపారు. ఈ మేరకు జూలై 6న కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సంబంధిత కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఇచ్చిన సమ్మె నోటీసు, అనంతరం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చల నేపథ్యంలో యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. వైద్య పరీక్షల్లో అర్హత సాధించిన వారికి సూటబుల్ పోస్టుల్లో నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సంబంధిత కార్మికులు జూలై 6న నిర్వహించే మెడికల్ టెస్టులకు తప్పనిసరిగా హాజరుకావాలని రంగు శ్రీను విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పూర్తి పరిష్కారం వరకు ఏఐటియుసి పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## కన్నాల నర్సరీ నుంచి 50 మునగ మొక్కల పంపిణీ



**మంథని నియోజక వర్గం, జూలై 03, ప్రజావాణి:** మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ నుంచి మంథని జేఎన్టీయూ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పింగిలి కృష్ణారెడ్డికి 50 మునగ మొక్కలను గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ నర్సరీలో అందుబాటులో ఉన్న మొక్కలను అవసరమైన వారు తీసుకెళ్లి నాటి సంరక్షించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కెసెట్టి మధుకర్, జేఎన్టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ పింగిలి కృష్ణారెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకుడు చిదురాల దామోదర్ రెడ్డి, జేఎన్టీయూ సిబ్బంది రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన మనోజ్ కుమార్ కు ఘనంగా సన్మానం

- దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు






**జమ్మికుంట జులై 3 (ప్రజావాణి)** ఇల్లంతకుంట మండలానికి నూతన తాసిల్దార్ గా వచ్చి బాధ్యతలు స్వీకరించిన మనోజ్ కుమార్ ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి దేవస్థానం మెమెశీటోముత్యాల తలంబ్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు త్వరిత గతిన అందజేయాలన్నారు. ప్రజల సమస్యల పైన సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్ గోలి కిరణ్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండారపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై ప్రభుత్వం అంత కక్ష సాధింపు ఎందుకు!?

- కుట్రలు పన్నే వారంతా రేపు సెల్యూట్ కొట్టక తప్పదు
- రా ళ్లు వేసిన చేతులే పూలు వేయక మానరూ
- బీ ఆర్ ఎస్ ఖమ్మం జిల్లా నాయకులు బంక మల్లయ్య



**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి జులై 3** బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వేరో వ్యవస్థాపకులు దళిత బహుజనుల నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా వివక్షత చూపడమే కాకుండా కక్షపూరిత చర్యలకు పాల్పడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం స్కీములను స్కాములను అదేవిధంగా బిజెపి వారి నాయకులు మరియు వారి కుమారుల వ్యవహార శైలిని బయటపడుతున్నందుకా ! చివరికి ఈరోజు కూడా తెలంగాణ రాష్ట్ర అప్పులు పై బహిరంగ చర్చలకు సిద్ధమవుతూ ప్రెస్ మీట్ కార్యాలయానికి వెళ్లి రెడీగా కూర్చున్నందుకా ఒక్కడిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రకంగా కూడగట్టుకొని ఇంత కక్ష కట్టడం కేవలం దళితుడైనందుకేనా!? లేక గతంలో కాంగ్రెస్ పార్టీ ఒక మంచి పదవి ఆఫర్ చూపి పార్టీలో చేరమని అడిగితే చేరనందుకా!? ఏమిటి ఈ కక్షపూరిత ప్రభుత్వ వైఖరి !? ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టీ విక్రమార్కపై ఆ సొంత పార్టీలోనే స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్న ఆయన పరోక్ష విమర్శలు చేస్తే తక్షణమే ఒక దళిత సామాజిక స్పృహ ఉన్ననాయకునిగా స్పందించి ప్రెస్ మీట్ లో ఒక దళితుడు ఉప ముఖ్యమంత్రి కా కూడదా ! మంచి బట్టలు వేసుకోకూడదా రాజశేఖర్ రెడ్డితో ఎందుకు పోలుస్తారు ఉండకూడదా అని ప్రశ్నించి నందుకా ! అందుకుమొన్నటికి మొన్న అయనుకున్న బుల్లెట్ ప్రూఫ్ కారును మరియు వ్యక్తిగత పోలీస్ సిబ్బందిని తొలగించడం నిన్న వారి సతీమణి మార్కెటింగ్ శాఖలో పనిచేస్తుండగా తక్షణమే బదిలీ చేసి లూప్లైన్లోకి బదిలీ చేయడం అడుగడుగునా కక్ష్య సాధింపు చేస్తున్న ఈ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్న సుమారు 36 లక్షల మాదిగల ఆత్మ గౌరవం నూ దెబ్బతీయడంతో పాటు ఇలా వ్యక్తిగత కక్షలకు పూనుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం సరైన విధానం కాదంటూ రాష్ట్రంలో ప్రజలు గత వారం రోజులుగా ఈ వ్యవహారం పై చర్చించుకుంటూ నేపథ్యంలో చివరికి వారి సతీమణి ఉద్యోగం లోను జోక్యం చేసుకోవడం ఎంతవరకు సబబు!? కాంగ్రెస్ పార్టీలో గత అనేక ఏండ్లుగా సీనియర్ ప్రజాప్రతినిధిగా ఉంటున్న దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి సతీమణి ఐఏఎస్ ఆఫీసర్ గా ఉంటే పది ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనపై గాని వారి సతీమణి పై గానీ ఎక్కడ వ్యక్తిగతంగా జోక్యం చేసుకోలేదు ఇంకా శ్రీధర్ బాబు గారితో పాటు అనేక మంది ప్రజా ప్రతినిధుల సతీమణులు అనేకమంది ఉద్యోగినీ లుగా ఉన్నారు రాజకీయ కోణం రాజకీయంగా వ్యక్తిగతమైన అంశాలు వ్యక్తిగతంగానే ఉంచుతూ బీఆర్ఎస్ పాలన అలా కొనసాగ డమే కాదు సంక్షేమ పథకాలను పారదర్శకంగా జవాబుదారీగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చిల్లర వేషాలు పిచ్చి సవాళ్లతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజల యొక్క ఆలోచన విధానాలను పక్కదారి పట్టించే విధంగా ఇలా వ్యవహరించడం ఎంతవరకు సబబు!? అనేక వాగ్దానాలు హామీలు ఇచ్చిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రశ్నించే వారిని గొంతు నొక్కడం కేసులు జైలుకు పంపడం ఈ పార్టీ యొక్క అనైతిక ఆలోచన ప్రజా వ్యతిరేకతను రోజు రోజుకు మూట కట్టుకుంటుంది గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గురుకులాల సెక్రటరీగా ఉంటూ అనేక పాఠశాలలో సౌకర్యాలను మెరుగు పరిస్థితుల్లో పాటు దళిత బీసీ వెనుకబడిన విద్యార్థులను చదువుల్లో తీర్చిదిద్దడం ఐఏఎస్ ఐపీఎస్ లకు కోచింగ్లకు ఉచితంగా పంపడం చదువే అన్నింటికీ మూలం అన్న నమ్ముకున్న ఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామంలో ఏ విద్యార్థిని అడిగిన ఏ ఉద్యోగి ని ఏ పోలీస్ ఆఫీసర్లను గతం ప్రస్తుతం ఉన్న ఆఫీసర్లందరును అడిగినా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ మచ్చలేని మాజీ పోలీసు ఆఫీసర్ అని ధైర్యంగా బలంగా చెప్పగలరు పోలీసులలో చాలామంది నిజాయితీ ఆఫీసర్లు ఉన్నారు కానీ ఒక నిజాయితీకి పరిమితం కాకుండా సమాజంలో ఏ వర్గాలైతే వెనకబడి ఇబ్బందులకు గురవుతున్నాయో ఆ వర్గాలను పైకి తీసుకుని వచ్చే లక్ష్యంతో పనిచేస్తున్న మాజీ పోలీస్ ఆఫీసర్ నాయకుడు ఆర్ఎస్
ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దళిత బహుజనల నాయకుడు
రాష్ట్రంలో గత అనేక ఏళ్లకు పరిచయం ఉన్న నాయకుడు ఆర్ఎస్పి ఈ ప్రభుత్వం ఈ కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా మొక్కవోని దీక్షతో ఆయన లక్ష్యాన్ని ముందుకు తీసుకుపోవడంలో వెనకాడరన్న సంగతి అందరికి తెలిసినా ప్రభుత్వం ఈ రకమైన కుట్రలను తెర లేపినా ఆయన్ని తెలంగాణ రాష్ట్రంలో దళిత బహుజనలు కంటికి రెప్పలా కాపాడుకుంటారని తనకు చీమ కుట్టినట్లు హాని చేస్తే తెలంగాణ రాష్ట్ర దళితుల బహుజనులు కదులుతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఇకనైనా ఈ ప్రభుత్వం ఇలాంటి వ్యవహారాలను మానుకోవాలని హితవు పలుకుతున్నాం తక్షణమే గతంలో ఆయనకున్న సౌకర్యాలు వారి సతీమణి ఏ పోస్టులోనైతే ఉద్యోగం చేస్తుందో అలానే కొనసాగించాలని తెలంగాణ రాష్ట్రంలో యావత్తు దళిత గిరిజన బహుజనుల తరఫున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం!
ఈరోజు ఆర్ఎస్ పై కుట్రలు పన్నే వారంతా రేపు ఆయన వద్దకు వెళ్లి సెల్యూట్ కొట్టక తప్పదు ఇవాళ రాళ్లేసిన చేతులే రేపు పూలు వేయక మానరు 2029లో ఎగిరేదే ఈ తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా అని గుర్తుపెట్టుకోండి!

## కాంగ్రెస్ ప్రభుత్వానివి 'డైవర్షన్ పాలిటిక్స్'.. చేతగాని సవాళ్లు, తుపాకీ రాముడి ముచ్చట్లు: ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి రవీంద్ర రావు, తాతా మధుసూదన్ మండిపాటు

- తెలంగాణ భవన్,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం
- హామీలు నెరవేర్చడం చేతకాక, కుంభకోణాలను కప్పిపుచ్చుకోవడానికే మంత్రుల వీధి రౌడీయిజం.
- రెండున్నర ఏళ్లలో 4 లక్షల కోట్ల అప్పులు తెచ్చి ఏ మురికి గుంటలో పోశారు?
- పాలేరులో తుమ్మలను, వైరా, కొత్తగూడెంలో బిఆర్ఎస్ అభ్యర్థులను వెన్నుపోటు పొడిచింది పొంగులేటి కాదా?
- రాజకీయ వ్యభిచారానికి కేరాఫ్ అడ్రస్ పొంగులేటి, రేవంత్ రెడ్డి.. బిఆర్ఎస్ కార్యకర్తలపై వ్యక్తిగత దాడులు చేస్తే ఖమ్మంలోనే రాజకీయ సమాధి తప్పదు.



**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి జులై 3** వచ్చి రెండున్నర సంవత్సరాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా దిగజారుడు మాటలు, గత ప్రభుత్వంపై ఆరోపణలతో కాలయాపన చేస్తోందని, ప్రజల దృష్టిని మళ్లించడానికే ముఖ్యమంత్రి, మంత్రులు వికృత భాషతో డ్రామాలు ఆడుతున్నారని ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్ర రావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు కాంగ్రెస్ మంత్రుల వైఖరిని, కుట్రలను తీవ్రంగా ఎండగట్టారు. ఈ ప్రెస్ మీట్‌లో మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.
లికేసీఆర్ పై విమర్శలు చేస్తే మీ అజ్ఞానానికే చేటు: ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్ర రావు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్ర రావు మాట్లాడుతూ, యాసంగి, వానాకాలం రైతు భరోసా ఇవ్వకుండా, రైతు కూలీలకు ?12,000, కౌలు రైతులకు ?15,000, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ?2,500, తులం బంగారం వంటి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర ఎత్తుగడలతో కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు.
"కేసీఆర్ పదేళ్లలో ?4 లక్షల కోట్ల అప్పు చేశారని ఏడుస్తున్నారు. మేము ఆ డబ్బుతో ?1.35 లక్షల కోట్ల విద్యుత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చాం, కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టాం, మిషన్ కాకతీయతో 48,000 చెరువులను బాగుచేశాం, మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీరు ఇచ్చాం, మెడికల్ కాలేజీలు, రోడ్లు నిర్మించాం. మరి ఈ రెండున్నర ఏళ్లలో మీరు తెచ్చిన ?4 లక్షల కోట్ల అప్పులు దేనికి ఖర్చు పెట్టారు? ఏ మూసీ ప్రక్షాళనలో, ఏ ఫ్యూచర్ సిటీలో దోచుకోవడానికి ఈ అప్పులు తెచ్చారో సమాధానం చెప్పాలి."
--- తక్కెళ్ళపల్లి రవీంద్ర రావు
గ్రామ, మండల, జిల్లా కమిటీలతో బిఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని, వచ్చే ఎన్నికల్లో ఖమ్మం జిల్లాను క్లీన్ స్వీప్ చేసి కాంగ్రెస్ అరాచక పాలనకు చరమగీతం పాడుతామని ఆయన హెచ్చరించారు. మంత్రులా? వీధి రౌడీలా?
– ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నిప్పులు
ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ మంత్రుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పాల్సిన మంత్రులు వీధి రౌడీల్లా సవాళ్లు విసురుతున్నారని మండిపడ్డారు.
చేతగాని సవాళ్లు – దొంగ అరెస్టులు: "ఒక మంత్రి తెలంగాణ భవన్ కి వస్తా అంటాడు, ఇంకో నలుగురు మంత్రులు తెల్లవారకముందే అమరవీరుల స్తూపం దగ్గర పోజులిస్తారు. తీరా చర్చకు వస్తున్న హరీష్ రావు ని, కేటీఆర్ ని అరెస్టులు చేయిస్తారు. మీ దగ్గర సరుకు లేకనే ఈ దొంగచాటు అరెస్టులు."
సింగరేణి కుంభకోణం, గురుకులాల టెండర్ల కుంభకోణం, మూసీ, ఫ్యూచర్ సిటీ, లగచర్ల బాధితుల సమస్యలపై ఈ ప్రభుత్వానికి సమాధానం చెప్పే దమ్ము లేక ఫ్రస్ట్రేషన్‌లో బూతులు తిడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇద్దరూ ఇటు కాంగ్రెస్ లో ఉంటూనే అటు బిజెపితో సంసారం చేస్తున్న 'రాజకీయ వ్యభిచారులు' అని మధుసూదన్ ఘాటుగా విమర్శించారు. ఈడీ రైడ్స్ భయంతో మోడీ, అమిత్ షా కాళ్ళు మొక్కిన పొంగులేటి, రేపు కాంగ్రెస్ కి కూడా వెన్నుపోటు పొడవడం ఖాయమన్నారు. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ లైనింగ్ పనుల్లో అత్యంత అవినీతిపరుడవు నువ్వే అని ఉమ్మడి రాష్ట్రంలో అందరికీ తెలుసు. కేసీఆర్, కేటీఆర్ ల కాళ్ళు మొక్కి, ఆర్థికంగా బలపడి, ఈరోజు వాళ్లనే తిడుతున్నావు. గతంలో వైఎస్ జగన్‌కు ద్రోహం చేశావు, 2018 లో బిఆర్ఎస్ లో ఉంటూనే పాలేరులో తుమ్మల నాగేశ్వరరావును, వైరాలో మదన్ లాల్‌ను, కొత్తగూడెంలో జలగం వెంకట్రావును వెన్నుపోటు పొడిచి ఓడించిన పాపం నీది కాదా?"--- తాతా మధుసూదన్
సోషల్ మీడియాలో బిఆర్ఎస్ నేతలపై వ్యక్తిగత దాడులు, బాడీ షేమింగ్, ట్రోలింగ్‌లకు భయపడే ప్రసక్తే లేదని.. మీరు గ్లాసుతో పోస్తే తాము బకెట్‌తో పోస్తామని, పొంగులేటి అక్రమ సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టి, ఖమ్మం జిల్లాలోనే ఆయనకు రాజకీయ సమాధి కడతామని తాతా మధుసూదన్ హెచ్చరించారు. అక్రమాలకు సహకరిస్తున్న అధికారులు కూడా వడ్డీతో సహా చెల్లించుకోక తప్పదని స్పష్టం చేశారు.
ఈ మీడియా సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జే సీ (గుండాల) కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ నగర మరియు మండల పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్, ఉద్యమకారులు గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నరేందర్, నాయకులు యలమద్ది రవి, బలుసు మురళీకృష్ణ, మంచా నాయక్, మహమ్మద్ రఫీ, మాటేటి కిరణ్, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవితతో ప్రభుత్వం చెలగాటం: జీవో 17 రద్దు చేయాలని బీఆర్ఎస్ ధర్నా

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 3** తెలంగాణలోని గురుకుల విద్యా సంస్థల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష విమర్శించారు. గురుకులాలకు సంబంధించిన జీవో నెం.17ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫారాలు, నోట్‌బుక్స్ వంటి కనీస అవసరాలు అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.17 కారణంగా రాష్ట్రంలోని చిన్న కాంట్రాక్టర్లు, చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, స్థానికులకు దక్కాల్సిన కాంట్రాక్టులను ఇతర రాష్ట్రాల కంపెనీలకు అప్పగించడం వల్ల తెలంగాణ సంపద బయటకు వెళ్తోందని ఆరోపించారు. చేనేత కార్మికులకు దక్కాల్సిన పనులను గుజరాత్‌కు చెందిన సంస్థలకు కట్టబెట్టడం వెనుక పెద్ద కుంభకోణం ఉందని విమర్శించారు.



గురుకుల విద్యా సంస్థల్లో జరుగుతున్న అవినీతిపై పోరాడుతున్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు రాజకీయ కక్షతో భద్రత తొలగించడం దారుణమని, హైకోర్టు ఆదేశాలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విద్యార్థులకు అందజేసే ట్రంక్ పెట్టెల కాంట్రాక్టును డ్రగ్స్ కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి అప్పగించడం ప్రభుత్వ ఉద్దేశాలపై అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఇది విద్యార్థుల భద్రత, సంక్షేమంతో చెలగాటం ఆడటమేనని



విమర్శించారు. వెంటనే జీవో నెం.17ను రద్దు చేసి, స్థానిక కాంట్రాక్టర్లు, చేనేత కార్మికులకు న్యాయం చేయాలని, గురుకుల విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను తక్షణమే కల్పించాలని దాసరి ఉష డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం దాసరి ఉషతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీరం రవి, బండ నిఖిల్, రాహుల్, అజీమ్, కన్నం శ్రావణ్, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మంథని శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ కు అనుమతులు

- మే 29న తాత్కాలిక మూసివేత
- జూన్ 4 నుంచి అనుమతులు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- నిబంధనలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు






**మంథని నియోజకవర్గం, జూలై-03, ప్రజావాణి:**జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పరిశుభ్రత, వడ్డింపు వంటి అన్ని అంశాల్లో ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లలో పనిచేసే సిబ్బందికి ఆహార భద్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, వినియోగదారుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లను తాత్కాలికంగా మూసివేసి, అవసరమైన లోపాలను సరిదిద్దిన అనంతరం మాత్రమే తిరిగి నిర్వహణకు అనుమతులు ఇస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు.మే 29న మంథని మార్కెట్ ప్రాంతంలోని శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మెస్, జూన్ 13న గోదావరిఖనిలోని డెస్టినేషన్ రెస్టారెంట్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో అపరిశుభ్రత, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి ఆయా రెస్టారెంట్లను తాత్కాలికంగా మూసివేసినట్లు తెలిపారు.తదనంతరం ఆయా సంస్థల నిర్వాహకులు పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన మార్పులు చేపట్టడంతో, ఫుడ్ సేఫ్టీ అధికారుల పునఃపరిశీలన అనంతరం శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మెస్‌కు జూన్ 4న, డెస్టినేషన్ రెస్టారెంట్‌కు జూన్ 30న తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు.

జిల్లాలోని ఇతర హోటళ్లు, రెస్టారెంట్లలో కూడా ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ఎక్కడైనా అపరిశుభ్రత లేదా నిబంధనల ఉల్లంఘన గుర్తించిన వెంటనే సంబంధిత సంస్థలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.హోటల్, రెస్టారెంట్ నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తూ.చ తప్పకుండా పాటించి ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రకటన లో పేర్కొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన దుద్దిల్ల శీను బాబు.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం చిల్లపల్లి గ్రామంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అక్కపాక సంపత్ తమ్ముని పెళ్లికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు హాజరయ్యాడు అతని వెంట కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్ మంథని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముసుకుల సయేందర్ రెడ్డి పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ బిఎల్ఏ సూపర్వైజర్లకు అవగాహన సమావేశం

- పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు



**మంథని నియోజకవర్గం, జూలై 03, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో ముత్తారం మండలం, మంథని మండలం, మంథని పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ సూపర్వైజర్లకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా బి ఎల్ ఏ సూపర్వైజర్లు చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అవసరమైన దరఖాస్తులు పూర్తి చేయించడంతో పాటు, నిబంధనల ప్రకారం ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. అనంతరం సూపర్వైజర్ల సందేహాలకు సమాధానాలు ఇస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం
- ఆరు గ్యారంటీలు తులం బంగారంపై సమాధానం చెప్పాలి
- ఇసుక క్వారీలతో రోడ్లు ధ్వంసం
- పక్కనే మానేరు ఉన్నా పిడికెడు ఇసుక దొరకని పరిస్థితి
- హుజురాబాద్ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట జూలై 03 ప్రజావాణి** హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ న్యూట్రిషన్ కిట్ రైతుబంధు వంటి సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. మూడు బడ్జెట్లు పూర్తయినా ఆరు గ్యారంటీల పరిస్థితిపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారురాష్ట్రంలో యూరియా కొరత తక్కువ వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవసరం ఎంత కీలకమో స్పష్టంగాకనిపిస్తోందన్నారువీణవంక మండలంలో ఇసుక క్వారీల కారణంగా గ్రామీణ రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, మల్లారెడ్డిపల్లి, దేశాయిపల్లి, పోతిరెడ్డిపల్లి, కోర్కల్, హిమ్మత్‌నగర్, కొండపాక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు మానేరు జలాశయం పక్కనే ఉన్నా స్థానికులకు పిడికెడు ఇసుక కూడా అందడం లేదని, ట్రాక్టర్ ఇసుక ధర రూ.7 వేల నుంచి రూ.9 వేల వరకు పెరిగిందన్నారుటీజీఎండీసీ రోడ్డు టాక్స్ పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నప్పటికీ రహదారుల మరమ్మతులకు నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. అలాగే కాల్వల ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేసి 8 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని, రూ.30 కోట్లతో చేపట్టిన వీణవంక రహదారి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# వీర్నపల్లిలో సామజిక తనిఖీ ప్రజావేదిక

- ఉపాధి పనుల నిర్వహణ ఖర్చులు వ్యయల పరిశీలన..
- చేపట్టిన పనులు పనులకు ఖర్చుచేసిన వివరాలు...
- పనులు చేసిన కూలీలు-కూలీలకు చెల్లించిన వేతనాలు



**వీర్నపల్లి జూలై 3 ప్రజావాణి:**వీర్నపల్లి మండల రైతు వేదికలో శుక్రవారం రోజు 2025-2026 ఆర్థిక సంవత్సరానికి చెందిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చేపట్టిన పనులు ఖర్చులు, పనులు చేసిన కూలీలు చెల్లించిన వేతనాలు ఖర్చులు వ్యయలపై సామజిక తనిఖీ సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశంలో 2025,2026 సంవత్సరా కాలంలో చేసిన పనులపై అధికారులు తనిఖీలు చేసిన చేసిన, చేపట్టిన పనులను పరిశీలించి నివేదికలు సమర్పించారు.ఈ సమావేశంను ఉద్దేశించి ఎంపీడీఓ శ్రీలేఖ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు,టి ఏ లు,ఫీల్డ్ అస్టెంట్లు, మెట్లు,గ్రామ సర్పంచ్ ల సమన్వయంతో పనులు నిర్వహించాలని అన్నారు. సోషల్ అడిట్ లో ఎలాంటి పొరపాట్లు జరుగ కుండా చూడాలని అన్నారు.ప్రస్తుతం ఉన్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు బదులు విబి-జి రాంజీ అనే పేరు ద్వారానే ఉపాధి హామీ పనులు నిర్వహించాలని అన్నారు.డి ఆర్ డి ఓ లక్ష్మి నారాయణ,మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్,ఎంపిడిఓ శ్రీలేఖ,ఏ పి ఓ శ్రీహరి,ఎస్ ఆర్ పి రవి, రాజ్ కుమార్,క్యూసి నవీన్ కుమార్,అన్ని గ్రామల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, టి ఏ లు, ఫీల్డ్ అస్టెంట్లు, మెట్లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్దె తమ ఏకైక లక్ష్యం

- గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీర్చుతాం
- గ్రామ సర్పంచ్ పడమటి రమేష్




**ప్రజావాణి పుల్కల్ జూలై 3.**పుల్కల్ మండల పరిధిలోని ముది మాణిక్యం గ్రామంలో గ్రామ సర్పంచ్ పడమటి రమేష్ గ్రామ అభివృద్ధి పనులకు నడుం బిగించారు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో మురికి కాలువలు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు అట్టి ఇబ్బందులను తమ దృష్టిలో పెట్టుకొని నేడు అట్టి నూతన మురికి కాలువపనులను సర్పంచ్ పడమటి రమేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముది మాణిక్యం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాము రాజకీయాల్లోకి వచ్చానని వారు అన్నారు తాము గ్రామ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామన్నారు ఎన్ని అష్ట కష్టాలు వచ్చినా అభివృద్ధి పనులను ఎవరు ఆపలేరన్నారు తమ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా గ్రామ ప్రజలకు మాత్రం అన్యాయం చేయలేమన్నారు గ్రామంలో కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సమాన న్యాయం జరిగే విధంగా తాము పని చేస్తామన్నారు ప్రతి వార్డుకు మురికి కాలువలు సీసీ రోడ్లు విద్యుత్ దీపాలు మంచినీటి సౌకర్యం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు ఇట్టి గ్రామాన్ని మండలంలోనే కాకుండా జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా తమ గ్రామ రూపు రేఖలే మారుస్తామన్నారు తాము చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కొందరు దుష్టశక్తులు తమపై నిందలు మోపడం సరికాదన్నారు అభివృద్ధి పనులకు ఎన్ని దుష్టశక్తులు అడ్డువచ్చిన అభివృద్ధి పనులు మాత్రం ఆపే ప్రసక్తే లేదన్నారు నిరంతరం గ్రామంలో ఉండి గ్రామ ప్రజల బాగో గు లు అనునిత్యం గ్రామలోని అన్ని వార్డులలో తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ప్రజలకు ధైర్యం చెప్పడమే కాకుండా వారి బాధక సాధకాలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా తాము పని చేస్తున్నామన్నారు ఇప్పటికైనా ఆరోపణలు చేయడం మానుకొని అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు గ్రామస్తులను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బానోత్ ఈశ్వర్. ప్రభాకర్. రెడ్డి అశోక్ రెడ్డి. పు ర్ర దుర్గయ్య. ఇందూరి మోహన్. సురేష్ మనోజ్ నరేష్ శివకుమార్ అనురాధ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సీతారామచంద్ర ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

- పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి,
- జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్ చంద్రశేఖర్






**షాబాద్//,జూలై 3 ( ప్రజావాణి)** షాబాద్ మండలంలోనివాళ్ళు సీతారాంపూర్ గ్రామంలో ఉన్న పురాతన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాలే యాదయ్య శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సుమారు మూడు కోట్ల రూపాయలతో, 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేసే విధంగా ఈ మహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాదాయ ఈ ఓ శ్రీనివాస శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, సహాయ స్థపతి వెంకటేష్ పాల్గొన్నారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆలయం పునర్నిర్మాణం అనంతరం మరింత వైభవంగా భక్తులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఆలయం మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని భక్తులు ఆకాంక్షించారు. పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తై స్వామివారి దర్శనం మరింత సౌకర్యవంతంగా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,గ్రామ సర్పంచ్ పావని చెన్నయ్య, మాజీ సర్పంచ్ పాండు రంగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్, సర్పంచ్ లు, సీతారాం పూర్ గ్రామ ఉప గోపాల్,గ్రామ పెద్దలు ఏకాంబరం రెడ్డి,వార్డు సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

- డీజీపీని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 3 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి వి ఆనంద్ ను శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రామంతాపూర్ డివిజన్‌లో సుమారు లక్ష మంది జనాభా నివసిస్తున్నారని, ప్రస్తుతం ఈ ప్రాంతం ఉప్పల్ పోలీస్ స్టేషన్, ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉండటంతో సమర్థవంతమైన పోలీసింగ్ నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అలాగే హబ్సిగూడ పరిధిని రామంతాపూర్ కి మార్చాలని వివరించారు.విస్తారమైన భౌగోళిక పరిధి, పెరుగుతున్న జనాభా, మాదకద్రవ్యాల కార్యకలాపాలు సంఘవ్యతిరేక శక్తుల నియంత్రణకు ప్రత్యేక పోలీస్ స్టేషన్ అవసరం ఉందని తెలిపారు. రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే నేర నియంత్రణ, నిఘా వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించవచ్చని పేర్కొన్నారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన కొత్త పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయాలని డీజీపీని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.

## బాస్ స్కీమ్ విద్యార్థుల ప్రవేశాలపై వివాదం విద్యోదయ హైస్కూల్ పైచర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల వినతి

- విద్యోదయ హైస్కూల్ యాజమాన్యం విద్యార్థులనుఇబ్బందులకు గురి చేస్తున్నారని
- తల్లిదండ్రులు మండల విద్యాధికారికి వినతిపత్రం



**జమ్మికుంటజూలై 3 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ హైస్కూల్లో బాస్ బి ఏ ఎస్ స్కీమ్ కింద చదువుతున్న విద్యార్థులను పాఠశాలలో కొనసాగించకుండా యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తోందని పలువురు తల్లిదండ్రులు మండల విద్యాధికారికి వినతిపత్రం సమర్పించారుతల్లిదండ్రుల కథనం ప్రకారం, ఈ విద్యా సంవత్సరంలో బాస్ స్కీమ్‌కు సంబంధించిన నిధులు ప్రభుత్వం నుంచి అందలేదని పేర్కొంటూ విద్యార్థులను కొనసాగించాలంటే ఫీజులు చెల్లించాలని పాఠశాల యాజమాన్యం ఒత్తిడి చేస్తోందని ఆరోపించారు. ఫీజులు చెల్లించకపోతే తమ పిల్లలను వేరే పాఠశాలలో చేర్పించుకోవాలని సూచిస్తున్నారని తెలిపారుబాస్ స్కీమ్ ద్వారా ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు గడిచినా తమ పిల్లలను తరగతులకు అనుమతించకపోవడం వల్ల వారి విద్యకు అంతరాయం కలుగుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారుఇప్పటికే అదే పాఠశాలలో చదువుతున్న పిల్లలను మరో పాఠశాలకు మార్చడం వల్ల వారి చదువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అంశంపై మండల విద్యాధికారి వెంటనే విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సమస్యను త్వరితగతిన పరిష్కరించకపోతే పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టాల్సి వస్తుందని తల్లిదండ్రులు హెచ్చరించారు

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం సన్మానం

- మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డైరెక్టర్ నల్లగొని సతీష్ శాలువా తో సన్మానం





**జమ్మికుంట జులై 3 (ప్రజావాణి)**వీణవంక మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వీణవంక ఎంపీడీఓ ఆఫీస్ కు వచ్చిన చైర్మన్ స్వప్న సదానందం ను వీణవంక మండల మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డైరెక్టర్ నల్లగొని సతీష్ శాలువా తో సన్మానం చేయడం జరిగింది మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వీణవంక మండలం లోనీ ప్రభుత్వ కార్యక్రమానికి రావడం పట్ల వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని వారి సందర్భంగా అన్నారు మండలంలో పార్టీలకతీతంగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం ఉన్న తప్పకుండా తనకు సమాచారం ఇవ్వాలని వారు అన్నారు

## డీకే రాజేష్‌ను ఘనంగా సన్మానించిన ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్




**ఆర్మూర్ టౌన్, జూలై 03(మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ పట్టణంలో ఇటీవల జరిగిన ఎస్ఎస్‌కే సమాజ్ ఎన్నికల్లో నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పట్టణ ప్రముఖుడు డీకే రాజేష్‌ను ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ శుక్రవారం తమ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, డీకే రాజేష్ అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయకుడని, ఆయనకు ఈ బాధ్యతలు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజ అభివృద్ధికి కృషి చేసే నాయకుడిని ఎన్నుకున్న క్షత్రియ సోదరులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గటడి ఆనంద్‌కు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌కే సమాజ్ నూతన ప్రధాన కార్యదర్శి డీకే రాజేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన క్షత్రియ సోదరులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్, అర్గుల్ సురేష్, రాంచందర్, నూకల శేఖర్, నవీన్, కేవీఆర్, వినోద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ నాచారం పటేల్ కుంట చెరువుల అభివృద్ధి పనులకు నిధులు పెంచండి

- వేం నరేందర్ రెడ్డి ని కోరిన వజ్రేష్ యాదవ్, మైనంపల్లి, పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 3 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గం లోని రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువుల అభివృద్ధి పనులకు నిధులు పెంచాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మల్కాజిగిరి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు మైనంపల్లి హనుమంతరావు , మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు.ఇప్పటికే కేటాయించిన అరకొర నిధులతో ఈ రెండు చెరువులలో అభివృద్ధి, సుందరీకరణ పనులకు సరిపోవన్నారు.రాజ్యసభ సభ్యులు ముఖ్య మంత్రి సలహా దారు వేం నరేందర్ రెడ్డి ని శుక్రవారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మల్కాజిగిరి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు మైనంపల్లి హనుమంతరావు , మందుముల పరమేశ్వర్ రెడ్డి కలిశారు.ఉప్పల్ నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి, సుందరీకరణ పనులకు సుమారు రూ.100 కోట్లకు పైగా నిధులను కేటాయించడంతో పనులు ప్రారంభం అయినట్టుగా చెప్పారు. కానీ, రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువులకు అన్ని రకాల సౌకర్యాలు చేపట్టేలా సరిపడా నిధుల కేటాయింపు జరుగలేదన్నారు. వెంటనే సరిపడా నిధుల కేటాయింపుతో పాటు సకాలంలో పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వేం నరేందర్ రెడ్డి ని కోరారు.దీనిపై వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో పాటు సంబంధిత అధికారులతో నూ అప్పటికప్పుడే మాట్లాడటం జరిగిందని వారు తెలిపారు

# శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షిణ...

- భక్తులతో పాటు గిరి ప్రదక్షణలో పాల్గొన్న శునకం
- భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు.
- ఘనంగా స్వర్ణగిరిషుని దివ్య విమాన రథోత్సవం.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 03**తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో శుక్రవారం రోజు శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించు కొని ఉదయం 6 గంటల 30 నిమిషాలకు స్వర్ణగిరి క్షేత్రంలోని స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు గిరి ప్రదక్షణ యొక్క విశిష్టతను విచ్చేసిన భక్తులకు వివరించి స్వామి వారి పాదాల చెంత కొబ్బరికాయ కొట్టిన అనంతరం గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి గోవింద నామాలను స్మరిస్తూ గిరి ప్రదక్షిణ చేశారు. ఈ గిరి ప్రదక్షణలో భక్తులతోపాటు శునకం (కుక్క) ప్రారంభం నుండి చివరి వరకు గిరిప్రదక్షిణలో పాల్గొనడాన్ని చూసిన భక్తులు ఆహా ఏమి ఈ శునక మహారాజు భాగ్యము ఒక కాలు విరిగిన కూడా లెక్కచేయకుండా గిరి ప్రదక్షణ చేసిందని ఆశ్చర్యపోయారు. నోరున్న మనుషుల కంటే నోరులేని మూగజీవాలకే భక్తి ఎక్కువగా ఉంటుందని , శునకాలకు కొన్ని అతీత శక్తులు ఉండడం వల్లనే వాటి కంటికి కొన్ని కనబడ తాయన్నారు. అందుకొరకే కాబోలు వాటి కంటికి భగవంతుడు కనబడి తన కొండ చుట్టూ తిరగమన్నట్టుగా మనతో సమానంగా గిరి ప్రదక్షిణ చేసిందన్నారు. గిరి ప్రదక్షిణ అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోని దివ్యాను భూతిని పొందారు. సాయంత్రం 6:30 నిమిషాలకు శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య విమాన రథోత్సవానికి ఆలయ ఈవో అమర్నాథ్ , ఆలయ సిపిఆర్ఓ సాయిబాబా , సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ కొబ్బరికాయలు కొట్టి రథోత్సవ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగి మహతానందాన్ని పొంది ఆనంద పరవశులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గిరి ప్రదక్షణ చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచి నీరు స్వామివారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ప్రస్తుత వానాకాలం దృశ భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో పందిర్లను ఏర్పాటు చేయడంతో పాటు చంటిపిల్ల తల్లులకు ఫీడింగ్ రూమ్స్ వంటి సౌకర్యాలను కల్పించడం జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అలాగే నేటి సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు స్వామి వారి దివ్య విమానా రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ



రథోత్సవంలో భక్తులు గోవింద నామ స్మరణలు , భజనలు కీర్తనలు చేస్తూ మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి దివ్య విమాన రథాన్ని లాగుతూ మహతా నందాన్ని పొందారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీ కృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం...

- స్వయంగా ఆర్టిసి బస్సును నడుపుతూ బస్ సర్వీస్ ప్రారంభోత్సవం.
- ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 03**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం కొరటికల్ గ్రామంలో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శుక్రవారం రోజు ప్రారంభించారు. గ్రామ ప్రజలు , విద్యార్థులు , ఉద్యోగులు , మహిళల చిరకాల కోరిక మేరకు కొరటికల్ గ్రామం నుండి ఉప్పల్ వరకు ఈ నూతన బస్సు సర్వీసును అందు బాటులోకి తీసుకురావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. స్వయంగా బీర్ల ఐలయ్య బస్సు నడుపుతూ బస్సు సర్వీస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కొరటికల్ నుండి ఉప్పల్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ బస్సు సర్వీసు ద్వారా ప్రతిరోజూ ప్రయాణించే విద్యార్థులు , ఉద్యోగులు , వ్యాపారులుమహిళలు,వృద్ధులు ఎంతో ప్రయోజనం పొందుతారని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్న ఆయన , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన ఆర్టీసీ సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు అవసరమైన గ్రామీణ రహదారులపై కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించడం , ఇప్పటికే ఉన్న సర్వీసులను బలో పేతం చేయడం ద్వారా విద్యార్థులు , ఉద్యోగులు , రైతులు , గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడు తోందని వివరించారు. గతంలో నష్టాల్లో ఉన్న తెలంగాణ ఆర్టీసీని ప్రజా పాలన ప్రభుత్వం సమర్థ వంతమైన నిర్ణయాలతో క్రమంగా లాభాల బాట పట్టించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయడం ద్వారా లక్షలాది మంది మహిళలకు ఆర్థిక భారం తగ్గిందని , ఇది ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు , ఆర్టీసీ అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలు , గ్రామ పెద్దలు , మహిళలు , విద్యార్థులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మనసు -- మెదడు: రెండూ ఒకటేనా?

ఒక్కసారి ఆలోచించండి...
"నాకు మనసు బాగోలేదు..."
"ఈ రోజు నా మెదడు అసలు పని చేయడం లేదు..."
"ఎందుకో తెలియదు... చిన్న విషయానికే కోపం వస్తోంది."
ఈ మాటలు మనలో చాలామంది ఎప్పుడో ఒకసారి చెప్పి ఉంటాం. కానీ ఒక ప్రశ్న...
మనసు (Mind),మెదడు (Brain) రెండూ ఒకటేనా?
ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకుంటే,మన గురించి మనకే కొత్త అవగాహన ఏర్పడుతుంది.

మెదడు అంటే ఏమిటి?
మెదడు మన శరీరంలోని అత్యంత సంక్లిష్టమైన అవయవం .సుమారు 86 బిలియన్ న్యూరాన్లు (నాడీకణాలు) పరస్పరం సంకేతాలను పంపుకుంటూ మన శరీరంలోని ప్రతి వ్యవస్థతో అనుసంధానమై పనిచేస్తాయి.మనం మాట్లాడటం, నడవటం, గుర్తుంచుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం, ప్రమాదాన్ని గుర్తించడం, శరీర కదలికలను నియంత్రించడం---ఇవన్నీ మెదడు నిర్వహించే పనులు.అందుకే న్యూరోసైన్స్‌లో మెదడును "శరీరానికి కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్"గా అభివర్ణిస్తారు.

అయితే మనసు అంటే?
మనసు ఒక అవయవం కాదు.దాన్ని ఎంఆర్ఐ స్కాన్‌లో నేరుగా చూడలేం. కానీ ప్రతి ఒక్కరూ దానిని అనుభవిస్తారు.
మన ఆలోచనలు, భావోద్వేగాలు,జ్ఞాపకాలు, నమ్మకాలు, ఊహలు, ఆశలు, భయాలు,స్వీయ అవగాహన---ఈ మానసిక అనుభవాల సమాహారాన్ని మనసు అని చెప్పవచ్చు.కాగ్నిటివ్ సైకాలజీ కూడా మనసును ప్రధానంగా ఆలోచన,జ్ఞాపకశక్తి,సమస్య పరిష్కారం,



నిర్ణయ ప్రక్రియ వంటి మానసిక ప్రక్రియల కోణంలో అధ్యయనం చేస్తుంది.
రెండూ ఒకటి కాకపోతే... సంబంధం ఏమిటి?
ఒకసారి ఊహించండి...
మీరు పరీక్ష హాలులో కూర్చున్నారు.ఇంకా ప్రశ్నాపత్రం కూడా చేతికి రాలేదు.అయినా గుండె వేగంగా కొట్టుకుంటుంది. చేతులకు చెమట పడుతుంది.

ఎందుకు?
ప్రశ్నాపత్రం మిమ్మల్ని తాకలేదు.కానీ "ఏమవుతుందో?" అనే ఆలోచన మెదడును అప్రమత్తం చేసింది.వెంటనే శరీరం స్పందించింది.అంటే ఒక ఆలోచన శరీరంలో మార్పులు తీసుకురాగలదని ఈ చిన్న సంఘటన చెబుతోంది.

శాస్త్రం ఏమి చెబుతోంది?
కాగ్నెటివ్ బిహేవియరల్ థెరపీ ప్రకారం ఆలోచనలు, భావోద్వేగాలు,ప్రవర్తన
ఈ మూడు పరస్పరం ప్రభావితం చేసుకుంటాయి.
ఆలోచన విధానం మారితే...బావోద్వేగాలు మారవచ్చు.ప్రవర్తన కూడా మారవచ్చు.న్యూరో ప్లాస్టిసిటీ ప్రకారం కొత్త అనుభవాలు, అభ్యాసం,కౌన్సిలింగ్, ధ్యానం ఇవన్నీ మెదడులోని నాడి సంబంధాలను కాలక్రమేనా మార్చగలవు.అంటే మన అనుభవాలు మెదడుపై ప్రభావం చూపగలవు. ముగింపుగా...మెదడు = శరీరానికి జీవశాస్త్రపరమైన నియంత్రణ కేంద్రం.మనసు =ఆలోచనలు, భావోద్వేగాలు,అనుభవాల ప్రపంచం. రెండు ఒకటి కావు కానీ ఒకటి లేకుండా మరొకటి గురించి పూర్తిగా అర్థం చేసుకోవడం కూడా సాధ్యం కాదు. ఈరోజు ఒకసారి గమనించండి...మీరు "నా మనసు బాగోలేదు " అని చెప్పినప్పుడు...నిజంగా బాధపడుతున్నది మనసా , మెదడా, లేక మీ ఆలోచన లేనా?తరువాత భాగంలో" మీ ఆలోచనలు నిజంగానే మీ మెదడును మార్చగలవా?"
పదే పదే ఆలోచించే విధానం మెదడులోని నాడీ సంబంధాలను కూడా మార్చగలదా?ఎవరో సైన్స్ చెప్తున్న ఆశ్చర్యమైన నిజాలను తదుపరి భాగంలో తెలుసుకుందాం.

## మంథనిలో ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారులు



**మంథని నియోజక వర్గ ప్రతినిధి, జూలై 03 ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డా. పి.ఎం. షేక్ మంథని మండలంలోని ఎంపీపీఎస్ గౌతమీనగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యా కార్యక్రమాల అమలును పరిశీలించారు.ఎంపీపీఎస్ గౌతమీనగర్‌లో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం, ప్రీ-ప్రైమరీ విభాగం, బోధన-అభ్యసన ప్రక్రియను పరిశీలించి విద్యార్థులకు స్పాట్ అసెస్‌మెంట్ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎల్ ఐ పి అమలు, తరగతి గది బోధన, విద్యార్థుల అభ్యాస పురోగతిని సమీక్షించారు.ఉపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, అభ్యాస ఫలితాల పెంపు, నాణ్యమైన బోధన, నిరంతర మూల్యాంకనంపై మార్గదర్శకాలు అందించారు. ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మి, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

# భూ రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా, ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి

భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీ.ఎస్ లోకేష్ కుమార్ స్పష్టం చేశారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ మందిరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్ సంబంధిత ఆర్డీవోలు, తాహాసిల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లతో జిల్లాలో భూ సర్వే అమలు తీరు, భూభారతి, సాదా బైనామా , రెవిన్యూ సదస్సులు నిర్వహణ సంబంధిత అంశాలపై భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ..మెదక్ జిల్లాలో 24 గ్రామాలు రీ సర్వే ఎంపికకగా 7 గ్రామాల్లో పూర్తి రీ సర్వే పూర్తి అయిందని,18 గ్రామ సభలు నిర్వహించారని తెలిపారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మెదక్ జిల్లా సమర్థవంతంగా భూ సర్వే నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. భూముల రీ సర్వే ప్రక్రియలో తాసిల్దార్లు ఆర్డీవోలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న అంశాలను భూ పరిపాలన నిబ నిబంధనలకు లోబడి సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ భూ సర్వేలో ప్రభుత్వ భూముల పరిరక్షణలో పటిష్ట చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు దారిద్య రేఖకు దిగువన ఉన్న నిజమైన భూ లబ్ధిదారులకు న్యాయం చేసే దిశగా ఈ రీ సర్వే జరగాలని స్పష్టం చేశారు. భూముల రీసర్వే ప్రక్రియకు సంబంధించి ఎక్విప్మెంట్స్ సరిపడా అందుబాటులో ఉంచుతామన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు ల్యాండ్ పార్సిల్ మ్యాప్స్ (LPM) భూముల సరిహద్దులు స్పష్టంగా ఉండేందుకు వీలుగా కొత్తగా ల్యాండ్ పార్శిల్ మ్యాప్ నంబర్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు.

వివాదాల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ గతంలో రికార్డుల్లో ఉన్న వ్యత్యాసాలను సరిచేస్తూ, సరిహద్దు వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో పటిష్ట ప్రణాళికతో ఈ సర్వే ప్రక్రియ పూర్తి







నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సేవలు, మ్యుటేషన్ ప్రక్రియలు పారదర్శకంగా, జాప్యం లేకుండా అందించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 134 గ్రామాలు సర్వే ప్రక్రియ పూర్తి అయినవని తెలిపారు. భూ సర్వే నిర్వహించేటప్పుడు గ్రామ సభలు ఏర్పాటు చేసేటప్పుడు డెడ్ లైన్ తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామసభల తేదీలు వాయిదా వేయకూడదని స్పష్టం చేశారు భూ సర్వేలో బౌండరీ ఫిక్సింగ్, ప్రభుత్వ భూములు గ్రామకంఠం సంబంధిత విషయాలలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గతంలో 1946 సంవత్సరంలో సర్వే నిర్వహించడం జరిగిందని అప్పటినుండి ఎలాంటి సర్వే జరగలేదని భూముల రి సర్వే ప్రక్రియ చేపట్టి నిజమైన భూలబ్ధిదారులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. లైసెన్స్ సర్వేయర్స్ కు గౌరవ వేతనం అందించే విషయంలో సుముఖత వ్యక్తం చేస్తూ వారం వారం చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ల్యాండ్ సర్వేయర్ ఏ, డి కిషన్ ను ఆదేశించారు. అనంతరం సాదాబైనామ, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై మండలాల వారీగా రివ్యూ నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులు కట్ ఆఫ్ డేట్ పెట్టుకుని పరిష్కరించాలన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ మరియు భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ ..ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహణ అత్యంత పారదర్శకంగా జరగాలని గతంలో నిర్వహించే సర్వే సాధారణ ఎక్విప్మెంట్తో జరిగిందని ఇది పూర్తిగా డిజిటల్ సర్వేనని సమర్థతతో పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, రీ-సర్వే కార్యక్రమం నిర్దేశిత గడువులోగా, అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి కావడానికి జిల్లా యంత్రాంగం పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుందని, కమిషనర్ గారి ఆదేశాల మేరకు పనుల వేగాన్ని మరింత పెంచుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బీరంగూడ గుట్ట ఆలయంలో 5,200 మొక్కలు నాటేందుకు వెల్స్ ఫార్గో శ్రీకారం





**అమీన్పూర్, జూలై 3 (ప్రజావాణి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రముఖ కార్పొరేట్ సంస్థ వెల్స్ ఫార్గో బీరంగూడ గుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ప్రాంగణంలో 5,200 మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టింది. కార్యక్రమంలో భాగంగా ఆలయ పరిసరాల్లో వివిధ రకాల మొక్కలను నాటారు. ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కార్యనిర్వహణ అధికారి దేవనాదం సమక్షంలో వెల్స్ ఫార్గో ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, ఆలయ ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపేందుకు ముందుకొచ్చిన వెల్స్ ఫార్గో సంస్థను అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం సమాజానికి ఆదర్శప్రాయమని అన్నారు. దేవాలయం తరఫున నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, అవి పెద్ద వృక్షాలుగా ఎదిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రకృతి పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని సంస్థలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సభ్యులు, ఆలయ అర్చకులు, ఎండోమెంట్స్ అధికారులు, వెల్స్ ఫార్గో ప్రతినిధులు, ప్రకృతి ప్రేమికులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాలను హరితవనంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

# ఓటరు జాబితా సవరణలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ





**బెజ్జంకి, జూలై 3 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంపై అవగాహన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్చార్జి కూన శ్రీశైలం, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కూన శ్రీశైలం మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని బీఎల్ఓలు, బీఎల్ఏలకు సూచించారు. అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని కోరారు. ఓటు హక్కుకు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఒకే వ్యక్తి పేరు రెండు చోట్ల నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు నమోదు కీలకమని పేర్కొంటూ, ప్రతి అర్హుడు SIR కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో ప్రవీణ్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు దూశెట్టి ప్రశాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోయిని ప్రశాంత్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టుదలతో వేములవాడకు మరో 500 ఇండ్లు మంజూరు

- 18వ వార్డులో ఘనంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసిన చైర్మన్ పుల్కం రాజు
- పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ రాజ్యం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**ప్రజావాణి వేములవాడ టౌన్ 3 జులై 2026**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సమాజంలోని నిరుపేద, అణగారిన వర్గాల సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అక్షరాలా సాకారం చేస్తోందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు. వేములవాడ పట్టణ పరిధిలోని 18వ వార్డులో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గాను శుక్రవారం స్థానిక కౌన్సిలర్ కొండ రాజశేఖర్తో కలిసి భూమిపూజ నిర్వహించారు. రెండవ విడత ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అద్భుతంగా ప్రసంగిస్తూ.. పేదవాడి సొంతింటి కల కేవలం నినాదాలకే



పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో నిజం కావాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ ముఖ్య సంకల్పమని కొనియాడారు. మన వేములవాడ నియోజకవర్గ అభ్యున్నతికి, పట్టణ సమగ్ర వికాసానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అకుంఠిత దీక్ష, పట్టుదల వల్లే వేములవాడ పట్టణానికి రెండో విడత కింద అదనంగా మరో 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి వేములవాడ నిరుపేద ప్రజల పట్ల ఉన్న అపారమైన ప్రేమ, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే తపనకు ఈ నివాస గృహాల మంజూరే సజీవ సాక్ష్యమని కొనియాడారు. గత పాలకుల వలె కాకుండా, రాజకీయాలకు అతీతంగా, ఎలాంటి సిఫార్సులు, అవినీతికి తావులేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని చైర్మన్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. పట్టణంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబం ఒక్కటి కూడా ఉండకూడదనే మహత్తర ఆశయంతో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో మున్సిపల్ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేరుస్తామని భరోసా ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, హౌసింగ్ ఏఈ, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మునగ చెట్లను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నర్సరీ నుండి మంథని జేఎన్టీయూ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పింగిలి కృష్ణారెడ్డికి 50 మునగ చెట్లను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నర్సరీ నుండి ఎవరైనా మొక్కలను కావలసిన వాళ్లు తీసుకెళ్లి నాటుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మధుకర్ మంథని జేఎన్టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ పింగళి కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు చిదురాల దామోదర్ రెడ్డి జేఎన్టీయూ సిబ్బంది రాజు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఖానాపూర్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

- పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే: ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

**ప్రజావాణి నంగునూరు, జూలై 3 :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, గ్రామ సర్పంచ్ బల్ల మల్లేశం హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ డీవైఆర్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం



చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రజలు ప్రభుత్వానికి సహకరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ బల్ల మల్లేశం మాట్లాడుతూ, గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు పేదల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శనివారం రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్, విక్రమ్ రెడ్డి, చేర్యాల బాలయ్య, తిరుపతి, గ్రామ కార్యదర్శి నాగరాజు, గ్రామ పెద్దలు, మహిళలు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ జాహిద్ నగర్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 3 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ బీరప్ప గడ్డ డివిజన్లోని జాహిద్ నగర్ లో పిస్తా హౌస్ నుండి విజ్ఞాన్ స్కూల్ వరకు సుమారు 27 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జాహిద్ నగర్ లో సీసీ రోడ్డుకు నిధులు శాంక్షన్ కావడం ఆ పనులను ఈరోజు కాలనీ సభ్యులతో కలిసి సిసి రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టామని అన్నారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చొరవతో డివిజన్లోని అన్ని ప్రాంతాలలో సిసి రోడ్డు నిర్మాణ పనులు సాగుతున్నాయని, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో తప్పనిసరిగా పర్యవేక్షించాలని కాంట్రాక్టర్ కూడా నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన సిసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా ఈ రోడ్డు నిర్మాణం వల్ల కాలనీ ప్రజలకే కాదు పిస్తా హౌస్ నుండి బ్యాంక్ కాలనీ, మీదుగా బోడుప్పల్ చనగచెర్ల మేడిపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లడానికి ఆల్టర్నేట్ రోడ్డు గా బాగా ఉపయోగపడుతుందనిరోడ్డు నిర్మాణ సమయంలో ప్రజలకు కొంత అసౌకర్యం కలుగుతుందని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఫరూక్, ఒబేద్, రవి వర్మ, ముద్దం శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్ ,శ్యామ్ బంటి గౌడ్, జహీర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సాయి టవర్స్ మాక్ టవర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మన బడి -- మన పిల్లలు -- మన భవిష్యత్తు

- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవగాహన సమావేశం
- ప్రైవేట్ స్కూల్ వద్దు ప్రభుత్వ పాఠశాల లే ముద్దు

**నడి కూడా జులై 03( ప్రజావాణి)** కొకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞాన ప్రసూనాంబ, ప్రీస్కూల్ హెడ్ మాస్టర్ రావుల రమేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఓదెల శ్రీలత, ఉప సర్పంచ్ ముక్కెర రాజు శరత్, పేర్వాల లింగాల తిరుపతి, మేకల కుమారస్వామి వార్డు సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మరియు తల్లిదండ్రుల సమక్షంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ "మన బడి -- మన పిల్లలు -- మన భవిష్యత్తు" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, పరిశుభ్రమైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, క్రీడా సదుపాయాలు వంటి అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు.






ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, రవాణా ఖర్చులు, ఇతర అదనపు భారం వల్ల తల్లిదండ్రులపై ఆర్థిక ఒత్తిడి పెరుగుతోందని, అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్న అధికారులు, వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఎంతోమంది ఉన్నారని గుర్తు చేశారు. గ్రామంలో ప్రైవేట్ పాఠశాలల వ్యాన్ల ద్వారా పిల్లలను ఇతర ప్రాంతాలకు పంపడం కంటే, గ్రామ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించడం ద్వారా పాఠశాల అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతం అయితే గ్రామ భవిష్యత్తు కూడా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

సమావేశంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్యను ఆదరించాలని, "మన బడి అభివృద్ధి -- మన పిల్లల అభివృద్ధి -- మన గ్రామ అభివృద్ధి" అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని గ్రామ ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు.

నినాదం:"ప్రభుత్వ బడి గొప్ప బడి -- మన పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట."

"మన బడి... మన పిల్లలు... మన బాధ్యత."

# పెర్కిట్ జెడ్పీహెచ్ఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్





**ఆర్మూర్ టౌన్ జూలై 03 (మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ మండలంలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో వారి పాఠ్యాభ్యాసం, పరీక్షల సన్నద్ధత, పాఠశాలలో కల్పిస్తున్న వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు విద్యపై మరింత దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ, బీఎల్‌వోలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను మోసం చేసిన ప్రభుత్వానికి పతనం తప్పదు...

- టియుజెఎస్సి రాష్ట్ర కమిటీ సభ్యులు పెంట సత్యనారాయణ.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 03:**ఉద్యమ కారులారా ఏకంకండి. మరో పోరాటానికి సిద్ధం కండి. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప.తెలంగాణ ఉద్యమ కారులకు మోసం చేసిన ప్రభుత్వానికి రానున్న ఎంపీటీసీ , జడ్పిటిసి ఎన్నికలలో పతనం తప్పదు. కాంగ్రెస్ పార్టీ మేని ఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే ఉద్యమ కారుల పై దాడులా..ఇప్పుడు మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చినందుకు బాధ పడాలో మనం సాధించు కున్న తెలంగాణలో ఇటు వంటి పరిస్థితులు చూస్తు న్నందుకు సిగ్గు పడాలో అర్థం కావడం లేదు. మొన్న వేసిన కేకే కమిటీ ఉద్యమ కారులను మభ్యపెట్టి కాలయాపన చేయడానికి మాత్రమే అని దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది. అందుకే కేకే కమిటీతో ఉద్యమకారులకు ఒరిగేది ఏమీ లేదు కాలం లేని కాలయాపన కమిటీగా అది తయారైంది కాబట్టి ఉద్యమ కారులకు పోరాటమే మార్గ మని తలపిస్తుంది. అందు కోసమే సచివాలయాన్ని తొందరలోనే ముట్టడి చేయాలి. ఉద్యమ కారులందరూ సిద్ధంగా ఉండాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు పెంట సత్య నారాయణ నెడోక ప్రకటనలో వెల్లడించారు.

# షాబాద్ మండలంలో సీతారామచంద్ర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి శ్రీకారం

- హాజరైన ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి,
- మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి





**షాబాద్, //జూలై 03( ప్రజావాణి)** షాబాద్ మండలంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన పునఃనిర్మాణ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. ఆలయ పునఃనిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక వైభవం మరింత పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అందోల్ జోగిపేటలో ఘనంగా హజ్రత్ మలంగ్ షా వలి (రా) సలానా ఉరుస్ షరీఫ్









**మన సమగ్ర ప్రజావాణి జులై 03సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ జోగిపేటలో హజ్రత్ మలంగ్ షా వలి (రహ్మతుల్లాహి అలైహి) సలానా ఉరుస్ షరీఫ్ సందర్భంగా జూలై 2, 2026న అందోల్ జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) ఆధ్వర్యంలో 15వ వార్డు ప్రజలు, నాయకులు, భక్తులతో కలిసి దర్గాకు గంధం సమర్పించి పూల చాదర్ సమర్పించారు. మరుసటి రోజు 03-07-2026 తేదీనాడు ఎండి ఖాజా ఆధ్వర్యంలో తీపి వంటలు చేసి నైవేద్యం పెట్టి అందరికీ భోజనాలు పెట్టారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, రాష్ట్ర అభివృద్ధి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలోఆత్మకమిటీ డైరెక్టర్ ఖాలేదు, ఎం డి ముక్తార్, అక్బర్,జావీద్, ఉస్మాన్, నవాజ్ స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, టీపు సుల్తాన్ యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండోరోజు విజయ వంతంగా కిసాన్ డ్రోన్ ఆపరేటర్ల శిక్షణ...

- హాజరైన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 03** కిసాన్ డ్రోన్ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమం రెండవ రోజున పాల్గొన్న జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్డిఏ--ఎస్ఈఆర్పి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవ సాయ , ఉద్యానవన శాఖల సహకారంతో , హెట్రో గ్రూప్ సంస్థల సిఎస్ఆర్ నిధుల సహకారంతో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) మహిళా సభ్యులకు నిర్వహిస్తున్న 10 రోజుల కిసాన్ డ్రోన్ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమం రెండవ రోజు విజయ వంతంగా కొనసాగింది. శిక్షణ కార్యక్రమం రెండవ రోజు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొని శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులతో మాట్లాడుతూ, ఆధునిక వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికత వినియో గం వల్ల వ్యవసాయ వ్యయాలు తగ్గడంతో పాటు పనుల సామర్థ్యం పెరుగు తుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు నైపుణ్యాలను పెంపొందిం చుకొని స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. జిల్లాలోని 17 మండలాల నుండి ఎంపికైన



51 మంది స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. మీరై , ఫ్లేయింగ్ వెడ్జ్ బెంగళూరు సంస్థలకు చెందిన నిపుణుల బృందం డ్రోన్ ఆపరేషన్ , భద్రతా ప్రమాణాలు , నిర్వహణ , వ్యవసాయంలో డ్రోన్ వినియోగం తదితర అంశాల పై సైద్ధాంతిక , ప్రాయోగిక శిక్షణ అందిస్తోంది. గ్రామీణ మహిళలను సాంకేతికంగా తీర్చిదిద్ది , వ్యవసాయ రంగంలో నూతన ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ శిక్షణ



కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెట్రో గ్రూప్ సంస్థల సిఎస్ఆర్ హెడ్ యన్ సుధాకర్ , జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి , జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రవీందర్ పాల్గొని శిక్షణ పొందుతున్న సభ్యులను అభినందించారు. అలాగే అదనపు డిఆర్డిఓ , జిల్లా ప్రాజెక్టు మేనేజర్ , జిల్లా సమాఖ్య ప్రతినిధులు , సంబంధిత అధికారులు కూడా పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో సందేహాల నివృత్తికి ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు:

- పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 03**పెద్దపల్లి, జూలై 3: కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ సమ్మరీ రివిషన్ ) ప్రక్రియలో భాగంగా ఓటర్ల సౌకర్యార్థం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ, పట్టణ పరిధిలోని ఓటర్లు తమ ఓటరు వివరాలు, సంబంధిత బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ) వివరాలు ఈ కేంద్రం ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటర్ ఐడీ కార్డు లేదా ఈపిక్ ఈ పి ఐ సి నంబర్‌తో మున్సిపల్ కార్యాలయంలోని సహాయ కేంద్రాన్ని సంప్రదిస్తే, అక్కడి సిబ్బంది




అవసరమైన పూర్తి సమాచారాన్ని అందిస్తారని తెలిపారు. ఈ సహాయ కేంద్రం ఏర్పాటుకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌కు ఆర్డీవో గంగయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ, పట్టణంలోని ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం




చేసుకుని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు పట్టణ ఓటర్లందరూ సహాయ కేంద్రాన్ని వినియోగించుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సమస్యలు పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ ఏర్పాటు చేశాము.

- పలాస శాసన సభ్యులు శ్రీమతి గౌతు శిరీష

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** పలాస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే గౌతు శిరీష.. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే కు దృష్టికి తీసుకురాగా,ఆమె ప్రతి వినతిని ఓర్పుతో ఆలకించి సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ పరిష్కారానికి తగిన ఆదేశాలు జారీ చేశారు.ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు, సమస్యల పరిష్కారంలో వేగం పెరగాలని ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా తీసుకొని ప్రతి సమస్యను బాధ్యతగా పరిష్కరించే దిశగా ఆమె నిరంతరం కృషి చేస్తున్నారు..పలాస నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా



పనిచేయడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈరోజు వచ్చిన వినతులలో ముఖ్యంగా



పెన్షన్, రోడ్లు భూ సమస్యలు,ఉద్యోగ సమస్యలమరియు ఎయిర్ పోర్ట్ పరిసర ప్రాంతాల అభివృద్ధి కొరకు 27 వినతులు రావడం జరిగింది. వీటన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు పంపించి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.

# రాజకీయాల్లో ముదిరాజులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి:

- ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 3 క్లబ్** నరాజకీయాల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి జనాభా ప్రాతిపదికన తగిన ప్రాధాన్యత కల్పించాలని, లేనిపక్షంలో తమ గళాన్ని బలంగా వినిపిస్తామని ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ హెచ్చరించారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమితిని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా కలవేన రవి ముదిరాజ్, జిల్లా మీడియా ఇన్‌చార్జిగా కారుపాకల రాజేందర్ ముదిరాజ్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా జోడు సంపత్ ముదిరాజ్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ




చేశారు. నూతన కార్యవర్గ సభ్యులు మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి, వారి సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేయాలని శ్రీనివాస్ ముదిరాజ్ సూచించారు. అనంతరం రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ, గత ప్రభుత్వం ముదిరాజ్ సామాజిక వర్గానికి అన్యాయం చేసిందని, అందుకే మార్పును కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో కూడా ముదిరాజులకు ఆశించిన స్థాయిలో రాజకీయ ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నామినేటెడ్ పదవులు, రాజకీయ పదవులు, ఎన్నికల టికెట్ల కేటాయింపులో ముదిరాజ్‌లకు కనీస ప్రాధాన్యత కూడా ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే గత ప్రభుత్వానికి ఎదురైన పరిణామాలే ప్రస్తుత ప్రభుత్వానికీ ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ముదిరాజ్‌ల జనాభా ప్రాతిపదికను గుర్తించి, వారికి తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కారుపాకల రమేష్, సుగ్లాంపల్లి మాజీ సర్పంచ్ పసేడ్ల రవీందర్ ముదిరాజ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణతర్లాలో పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజకవర్గం పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామంలో నిర్వహించిన రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో పలాస శాసనసభ్యులు శ్రీమతి గౌతు శిరీష పాల్గొని అర్హులైన రైతులకు పట్టాదారు పాసుబుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, రైతుల భూ హక్కులకు మరింత భద్రత కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో







కూడిన పట్టాదారు పాసుబుక్కులను అందజేస్తోందని తెలిపారు. రైతుల భూములకు సంబంధించిన రికార్డులు పారదర్శకంగా, శాశ్వతంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, భూ సమస్యల పరిష్కారం, వ్యవసాయాభివృద్ధి, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబు రావు ఏం సి చైర్మన్ మల్ల శ్రీనివాస్ , మండల అధ్యక్షులు కుత్తుం లక్ష్మణ్ కుమార్ , కార్యదర్శి దువ్వాడ సంతోష్ నాయుడు, వంకల కూర్మా రావు హర్ష నాయుడు యాదగిరి మురళి గారు కృష్ణారావు గారు సుధాకర్ బమ్మిడి ఆనందు గారు ప్రభుదాస్ గారు తహసిల్దార్ సంబంధిత రెవెన్యూ అధికారులు, , కూటమి నాయకులు, రైతులు, గ్రామ పెద్దలు, అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# భావితరాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** భావితరాల సంక్షేమం కోసం, పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి మొక్కలను పెద్ద ఎత్తున నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు.శుక్రవారం ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో విద్యార్థులు, యువత, ప్రజలతో జేవీఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన వనమహోత్సవ సభలో నిర్వహించిన కార్యమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరై సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి ప్రారంబించారు. ముందుగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం జేవీఆర్ కళాశాల నుంచి పాత సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. జానపద కళాకారుల ప్రదర్శనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఇంత భారీ స్థాయిలో, ఉత్సాహభరితంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఉత్సాహం కలిగించిందని, ప్రజల భాగస్వామ్యం కలిగిన కార్యక్రమాన్ని చూస్తున్నానని సంతోషాన్ని వ్యక్త పరిచారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులకు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వనమహోత్సవం అంటే కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాదని, అది ఒక పండుగగా, సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. దీపావళి, దసరా, సంక్రాంతి వంటి పండుగలను ఎలా ఆనందంగా జరుపుకుంటామో, అదే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా పండుగలా నిర్వహించా లని పిలుపునిచ్చారు. చరిత్రలో చక్రవర్తి అశోకుడు ఒక వృద్ధుడు మొక్కలు నాటుతున్న దృశ్యాన్ని చూసి, తన కోసం కాకుండా భావితరాల కోసం మొక్కలు నాటుతున్నానన్న ఆ వృద్ధుడి మాటలతో స్ఫూర్తి పొంది తన రాజ్యం అంతటా రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటించే కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు.భావితరాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం



ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమం ద్వారా ప్రతి ఏడాది కోట్లాది మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ఫలితంగా రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోందని, యూరప్‌లోని జర్మనీ వంటి దేశాల్లో కూడా తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా రహదారులు దెబ్బతినడం, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు.ప్రకృతిని నిర్లక్ష్యం చేయడం, విచ్చలవిడిగా వనరులను వినియోగించడం వల్లే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.చెట్లు, పక్షులు, నేల, నీటి వనరులు, జీవ వైవిధ్యాన్ని కాపాడటం ద్వారా మాత్రమే భావితరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించగలమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడమూ అంతే ముఖ్యమని అన్నారు. వనమహోత్సవం ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, భావితరాల భవిష్యత్తును కాపాడే సామాజిక ఉద్యమమని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర అత్యంత కీలకమని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలకు మొక్కల



పెంపకమే శాశ్వత పరిష్కారమని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని, ప్రతి పౌరుడు తన ఇంటి వద్ద, విద్యాసంస్థల్లో, కార్యాలయాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.ఈ రోజు మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు అమూల్యమైన ఆస్తి అని, ప్రకృతిని కాపాడితేనే ప్రకృతిమనలను కాపాడుతుందని, పచ్చదనం పెరిగితేనే ఆరోగ్య కరమైన సమాజం, సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గం విద్య, అభివృద్ధి, సామాజిక చైతన్యంలో ముందంజలో ఉందని, ఈ భారీ వనమహోత్సవ ర్యాలీ రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక గుర్తింపును పొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్, ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ భాద్యులు మట్టా దయనంద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపల్లి పత్తి మిల్లులో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

- పత్తి గింజల బస్తాలు దగ్ధం
- షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెల్లరేగినట్లు అనుమానం
- మంటలను అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది
- లక్ష ల విలువ చేసే పత్తి గింజల బస్తాలు దగ్ధం
- పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు




**ఇల్లంతకుంట/ప్రజావాణి** ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ పత్తి మిల్లులో అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. పత్తి గింజల బస్తాల గోదాంలో ఆకస్మత్తుగా మంటలు చెలరేగి చాలా బస్తాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో లక్షల్లో రూపాయల నష్టం వాటిల్లిందని అంచనా మంటలకు షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# గట్ల మల్యాల గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహణ



**నంగునూరు, జూలై 3:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలో సర్పంచ్ ఇంగే నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి, పారిశుధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఇంగే నరేష్ మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను నివారించాలంటే ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కూలర్లు, నీటి పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ అనిల్, ఆశా వర్కర్లు కారు దేవేంద్ర, మాటూరి రేణుక, గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కదంబాపూర్‌లో శీతలాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న

● మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 3:** సుల్తానాబాద్ మండలంలోని కదంబాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి భూలక్ష్మి సమేత శ్రీ శీతలాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆలయానికి చేరుకున్న ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు దాసరి మనోహర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ లక్ష్మి భూలక్ష్మి సమేత శీతలాదేవి అమ్మవారి కటాక్షం గ్రామ ప్రజలతో పాటు రైతాంగంపై, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి



ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా జీవించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు, బీఆర్ఎస్ నాయకులు



బాయిని రాజమల్లు, కదంబాపూర్ సర్పంచ్ కర్రె గట్టయ్య, మాజీ సర్పంచ్ అజయ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



**ప్రజావాణి నంగునూరు, జూలై 3 :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామపంచాయతీలో శుక్రవారం ఇందిరమ్మ గృహ పథకం లబ్ధిదారులకు ఇంటి పట్టాలను గ్రామ సర్పంచ్ బల్ల మల్లేశం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బల్ల మల్లేశం మాట్లాడుతూ.. గ్రామంలో ఇంకా ఇల్లు మంజూరు కాకుండా మిగిలిపోయిన అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారమే ఇళ్ల నిర్మాణం చేపట్టాలని,మంజూరైన ఇళ్ల నిర్మాణాన్ని ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్య సాధనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యుడు శనిగరం రాజు పాల్గొన్నారు. లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# పారిగామ్ గ్రామ సమీపంలో వాగు వంతెనపై భారీ గుంతలు -- రక్షణ గోడలు లేక ప్రజలు ఆందోళన



**ప్రజావాణి ప్రతినిధి నక్క సునీల్ కుమార్, జూలై 03, సిర్పూర్ (టి):** మండలం పారిగామ్ గ్రామ సమీపంలోని వాగు వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెనపై పలుచోట్ల భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, ద్విచక్ర వాహనాల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా, వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు (పారాపెట్ గోడలు) లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో, వర్షాకాలంలో ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, అత్యవసర సేవల వాహనాలు ఈ మార్గంలోనే రాకపోకలు సాగించాల్సి రావడంతో భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వంతెనపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చడంతో పాటు, రక్షణ గోడలను నిర్మించి ప్రజలకు సురక్షిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# నూతన బాస్ స్టాండ్ ను ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 03** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు స్టేజ్ వద్ద నూతనంగా నిర్మించిన బస్టాండ్‌ను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శుక్రవారం రోజున ప్రారంభించారు.గ్రామ ప్రజలు , స్థానిక ప్రజా ప్రతినిధులు , నాయకులు , యువకులు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ బస్టాండ్‌ను దివంగత గుంటుకు యశోధమ్మ-యాదగిరి రెడ్డి జ్ఞాపకార్థం జనగాం ఉపేందర్ రెడ్డి స్వంత నిధులతో నిర్మించి సమాజానికి అందించడం అభినందనీయమని బీర్ల అయిలయ్య కొనియాడారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణికులు ఎండ , వర్షాలకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బస్టాండ్‌లు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర



ప్రభుత్వ లక్ష్యమని , ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని పేర్కొన్నారు.అలాగే దాతృత్వంతో ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాన్ని అందించిన జనగాం ఉపేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. దివంగత యశోధమ్మ-యాదగిరి రెడ్డి స్మృతిని చిరస్థాయిగా నిలిపే విధంగా నిర్మించిన ఈ బస్టాండ్ గ్రామ ప్రజలకు ఎన్నో సంవత్సరాల పాటు




సేవలందిస్తుందని అన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆస్తులను , సామాజిక సేవా కార్య క్రమాల ద్వారా నిర్మించిన వసతులను సంరక్షించు కోవాలని , పరిశుభ్రంగా ఉంచాలని బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , గ్రామ పెద్దలు , వివిధ పార్టీల నాయకులు, అధికారులు , నిర్మాణ దాత కుటుంబ సభ్యులు , మహిళలు , యువకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా ధర్మారెడ్డి..





**నడి కూడా జులై 3( ప్రజావాణి) :** పరకాల సీనియర్ జర్నలిస్ట్ కానుగంటి హిమజ - కరుణాకర్ దంపతుల కుమారుడు క్రాంతి - నవ్యశ్రీ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కానుకను అందచేసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు.

# మోతే మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని గా మరోసారి ఎన్నికైనా కీసర సంతోష్ రెడ్డి....

● తన ఎన్నికను హర్షిస్తూ మోకాళ్ళ పర్వతం ద్వారా తిరుపతి వెంకన్నను దర్శించుకున్న మామిళ్ళగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవిలే అనిల్ కుమార్......

**ప్రజావాణి మోతే జులై 03:** మోతే మండలం కి మరోసారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి కీసర సంతోష్ రెడ్డి కోసం వారి వీరాభిమాని నవిలే అనిల్ కుమార్ మామిళ్లగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతికి పాదయాత్ర కెళ్ళి మోకాళ్ళ పర్వత మెట్ల ద్వారా తన మొక్కును చెల్లించుకున్నారు. సంతోష్ రెడ్డి ని మళ్లీ మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు సంతోషంగా తిరుపతి వెళ్లడం జరిగింది అని వారు వెల్లడించడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రజల మనిషి ఐనటువని సంతోష్ రెడ్డి ని మండలఅధ్యక్షునిగా నియమించినందుకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.





Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పోందిన అర్లెగూడెం వాసి



**చిలుకూరు జూలై 03(ప్రజావాణి):** చిలుకూరు మండలం అర్లెగూడెం గ్రామానికి చెందిన ఆర్మ్డ్ రిజర్వ్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న గువ్వల రమేష్ ఏఅర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ నరసింహ ప్రమోషన్ పొందిన గువ్వల రమేష్ కి హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఎస్పీ వెంట ఆర్.ఐ జానయ్య ఎఆర్ సిబ్బంది ఉన్నారు. హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పోందిన రమేష్ గ్రామ పెద్దలు,ప్రజలు, మిత్రులు అభినందనలు తెలిపారు.

# రెడ్ క్రాస్ సేవలు జిల్లా మొత్తం విస్తరింప చేయాలి...

- జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 03 :** రెడ్ క్రాస్ సేవలను జిల్లా మొత్తం విస్తరింప చేసేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ , రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం రోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీతో సమావేశమయ్యారు. జిల్లాలో ఆపదలో ఉన్న వారికి , తలసేమియా రోగులకు రక్తం అందించేందుకు ప్రభుత్వ శాఖలన్నింటినీ సమన్వయ పరిచి , రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారు లను ఆదేశించారు. సీనియర్ సిటిజెన్లకు క్యాన్సర్ పేషంట్ల కోసం ప్రత్యేకంగా అవగాహన , వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం ఇండో అమెరికన్ నంద మూరి బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రితో శిబిరాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయమని ఆదేశించారు. ఉన్నత పాఠశాలల్లో జూనియర్ రెడ్ క్రాస్ కమిటీలు,జూనియర్ , డిగ్రీ కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ కమిటీలను ఏర్పాటు చేసేందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులను తోడ్పడాలని సూచించారు విద్యార్థి , యువతను స్వచ్ఛంద సేవా కార్య క్రమాల వైపు మళ్లించేందు కు ఇప్పటినుంచే వారికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. జిల్లాలోని పరిశ్రమలను రెడ్ క్రాస్కు తోడ్పాటున అందించే విధంగా చూడాలన్నారు. జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఏర్పాటు కోసం కేటాయించిన స్థలం కోసం అన్ని అనుమతులు ఇప్పించేం దుకు సహక రిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని కూడా పెంచాలన్నారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి. లక్ష్మి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ , డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డిలు కలిసి మాట్లాడుతూ జిల్లా లో చేపడుతున్న రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు సభ్యత్వ నమోదు , రెడ్ క్రాస్ జూనియర్ , యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్య క్రమాలను వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , భువనగిరి , చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , డీఈవో బిక్షపతి , ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బి.శేఖర్ రెడ్డి , రెడ్ క్రాస్ డైరెక్టర్లు శేక్.హమీద్ పాశ , కే ప్రభాకర్ రెడ్డి , పన్నాల శ్రీనివాస్ రెడ్డి , ఎస్.ఎన్.చారి , రామ్ రెడ్డి , భువనగిరి పట్టణ చైర్మన్ పురుషోత్తం రెడ్డి , చంద్ర శేఖర్ , యూత్ వింగ్ జిల్లా చైర్మన్ బీసు మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం:

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 3:** పెద్దపల్లి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ)లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.శు క్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, పదో తరగతి ఉత్తీర్ణులైన అర్హత కలిగిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని వివిధ కేజీబీవీల్లో అందుబాటులో ఉన్న ఖాళీ సీట్ల వివరాలను వెల్లడించారు.ఖాళీ సీట్ల వివరాలు:ధర్మారం కేజీబీవీ: ఎంపీహెచ్‌డబ్ల్యూ -- 5 సీట్లు జూలపల్లి కేజీబీవీ: బైపీసీ -- 12 సీట్లు ముత్తారం (మంథని) కేజీబీవీ: సీఈసీ -- 10 సీట్లు ఓదెల కేజీబీవీ: ఎంపీసీ -- 14 సీట్లు, బైపీసీ -- 14 సీట్లు పాలకుర్తి కేజీబీవీ: ఎంఎల్‌టీ -- 5 సీట్లు, బైపీసీ -- 10 సీట్లు రామగిరి కేజీబీవీ: కంప్యూటర్ సైన్స్ -- 15 సీట్లు శ్రీరాంపూర్ కేజీబీవీ: సీఈసీ -- 2 సీట్లు, ఎంపీహెచ్‌డబ్ల్యూ -- 2 సీట్లు సుల్తానాబాద్ కేజీబీవీ: సీఈసీ -- 6 సీట్లు కేజీబీవీల్లో విద్యార్థినులకు ఉచిత వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన విద్యతో పాటు ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.పరిమిత సంఖ్యలో మాత్రమే సీట్లు అందుబాటులో ఉన్నందున, అర్హత కలిగిన విద్యార్థినులు వెంటనే సంబంధిత కేజీబీవీ ప్రధానోపాధ్యాయులను సంప్రదించి ప్రవేశాలు పొందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు.

# చిన్నపాటి చినుకుకే జలమయమైన సిరిసిల్ల

- రహదారులపై నిలిచిన వర్షపు నీరు
- వాహనదారులు, పాదచారులకు తప్పని తిప్పలు.
- చెరువుల తలపిస్తున్న బస్టాండ్ ప్రాంతం.
- డ్రైనేజీ వ్యవస్థను మెరుపరచలని అధికారులకు స్థానికుల విన్నపం.





**ప్రజావాణి, సిరిసిల్ల** చిన్నపాటి వర్షానికే సిరిసిల్ల పట్టణం జలమయమైంది. శుక్రవారం కురిసిన 2 గంటల స్వల్ప వర్షానికే ప్రధాన రహదారులు, కూడళ్లు, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా సిరిసిల్ల బస్టాండ్ పరిసరాలు చెరువును తలపించేలా మారడంతో ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.పట్టణంలోని పలు డ్రైనేజీలు పొంగిపొర్లడంతో వర్షపు నీరు రోడ్లపైకి చేరింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, ద్విచక్ర వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని చోట్ల నీరు ఎక్కువగా నిలవడంతో ట్రాఫిక్ స్తంభించి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.వర్షాకాలం ప్రారంభమైనప్పుడల్లా ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు పట్టణంలో వర్షపు నీరు వేగంగా వెళ్లిపోయేలా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలని వారు అధికారులను కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు దొడ్డి కొమురయ్య వర్ధంతి



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** శనివారం (నేడు) ఉదయం 9 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విప్లవ తార గానం మూగ పోయింది అనంత లోకాలకు ప్రయాణించిన గాయకుడు కామ్రేడ్ నాగన్నకు కార్మిక గిరిజన సంఘాల విప్లవ జోహార్



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు జూలై 3( ప్రజావాణి )** కామ్రేడ్ అరుణోదయ నాగన్నకు అరుణారుణ జోహార్లు.. శ్రీశైలం నియోజకవర్గం లో స్థానిక కార్యాలయంలో కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం ఆశీర్వాదం మాట్లాడుతూ. సుదీర్ఘంగా విద్యార్థి దశ నుండి భారత విప్లవ ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటం చేసిన రచయిత గాయకుడు అరుణోదయ. కామ్రేడ్ నాగన్నకు విప్లవ జోహార్లు తెలియజేస్తూ ప్రస్థానం 50 ఏళ్ల ఉద్యమ గానం మూగబోయింది. ఎమర్జెన్సీ చీకట్లను చీల్చుకుంటూ సైరన్ మోతై ప్రజలను మేల్కొల్పుతూ ప్రారంభమైన నాగన్న పాట నేడు ఆగిపోయింది. ఎమర్జెన్సీ కాలంలో రాజ్యం బూటకపు ఎన్కౌంటర్ కు బలైన శ్రీపాద శ్రీహరి జన్మస్థలమైన రాజారంలో పుట్టిన నాగన్న ఆయన వారసత్వాన్ని స్వీకరించి ఎమర్జెన్సీ ముగిసిన వెంటనే కంజర పట్టుకొని, కాలుకు గజ్జ కట్టుకొని ఉద్యమ గానమై ఊరూరు తిరిగాడు. అవి ఎన్నికలైనా, సభలైనా అక్కడ నాగన్న గొంతు గర్జించాల్సిందే. ఆయన తిరగని ఊరు లేదు, పాడని పాట లేదు. 50 ఏళ్ల తన విప్లవ సాంస్కృతిక ప్రస్థానంలో నాగన్న ఉన్నత శిఖరాలను అందుకున్నాడు. నేడు నాగన్న అనే పేరు ఉద్యమ పాటకు మారుపేరుగా నిలిచింది.1978 /79 లలో మొదటిసారి నేను నాగన్న పాట విన్నాను. బయ్యారం మండలం గందంపల్లిలో ఎమ్మెల్ పార్టీ రాజకీయ తరగతుల సందర్భంగా పెట్టిన బహిరంగ సభలో నాగన్న అన్న అమరుడురా మన రామనర్సయ్య పాటను పాడాడు. ఎవరీ నాగన్న అని అడిగితే ఖమ్మం దగ్గర ఒక టైలర్ అని చెప్పారు. ఆ తర్వాత నేను ఖమ్మంలో డిగ్రీ చదువుకుంటున్న రోజుల్లో పిడిఎస్యూ సభలతో సహా ఏ సభలలోనైనా నాగన్న పాటలు విధిగా వుండేవి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాగన్న లేని సభలు లేవంటే కూడా అతిశయోక్తి కాదు. ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కూడా నాగన్న గొంతు మారుమోగింది.1986లో మద్దివంచలో మా నాన్న స్మారక స్తూపావిష్కరణ సభలో నా పెండ్లి జరిగినప్పుడు దానికి నాగన్న సృజన నూతనలతో వచ్చి పాటలు, కళా రూపాల ప్రదర్శన ఇచ్చాడు. 96 నుండి నాగన్న నేను పార్టీ ఖమ్మం జిల్లా కమిటీలో సభ్యులుగా కొనసాగాము. అప్పటినుండి నాగన్నతో మరింత సాన్నిహిత్యం ఏర్పడింది. బయ్యారంలో అరుణోదయ శిక్షణా క్యాంపులు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం సందర్భంగా నాగన్న సాంస్కృతిక కార్యక్రమాలు, బయ్యారం వీరపుత్రులు క్యాసెట్ రికార్డింగ్ తదితర అనేక సందర్భాలలో రోజుల తరబడి కలిసి వున్న సందర్భాలెన్నో. 2019లో మద్దివంచలో నిర్మించిన అమ్మా నాన్నల ప్రాంగణం ఆవిష్కరణకు నాగన్నను గెస్ట్ గా ఆహ్వానించాము. దానిని ఆవిష్కరించిన సందర్భంగా నాగన్న 'మొదటిసారి నువ్వే నా పేరు శిలాఫలకంపై ఎక్కించావని' నవ్వుతూ మాట్లాడాడు. నాగన్న నిరాడంబరుడు, నిస్వార్థ విప్లవ సైనికుడు. ఆయన నమ్మిన రాజకీయ విలువల కోసం చివరిదాకా పనిచేశాడు. విప్లవోద్యమంలో ముందుకొచ్చిన కొంత మంది కవులు, కళాకారులు కాలక్రమంలో గాడి తప్పి రకరకాల ప్రవాహాలలో కొట్టుకు పోయినా నాగన్న చివరిదాకా నికరంగా నిలబడ్డాడు. ఆర్థిక సమస్యలతో పాటు ఎన్ని ఆటంకాలెదురైనా ఎదుర్కొని ముందుకు సాగాడు. కానూరి వారసుడిగా అరుణోదయ పతాకాన్ని సమున్నతంగా ఎత్తిపట్టి సంస్థ పేరును ఇంటి పేరుగా మార్చుకున్నాడు. ఉక్కు క్రమశిక్షణ కలిగిన సాంస్కృతిక ఉద్యమ శిఖరం కామ్రేడ్ నాగన్న. ఆయన పాటలు ఉద్యమ కార్యకర్తలకు నిరంతర ఉత్తేజాన్ని అందిస్తాయి. ఆయన గళం అజరామరంగా వెలుగుతుంది. మన కాలపు స్ఫూర్తి ప్రధాత, విప్లవ సాంస్కృతిక ధృవతార కామ్రేడ్ నాగన్నకు అరుణారుణ జోహార్లు. కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ. సంఘం శివపార్వతుల చెంచు గిరిజన సంక్షేమ సంఘాలు ఆయనకి విప్లవ జోహార్లు తెలియజేయడమే .

# చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా కీతా వెంకన్న

**చిలుకూరు జూలై 03 (ప్రజావాణి):** చిలుకూరు మండలం రామాపురం (కట్టకోమ్ముగూడెం) గ్రామానికి చెందిన కీతా వెంకన్నను కాంగ్రెస్ పార్టీ చిలుకూరు మండల అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రెండోసారి ఎంపిక చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి మండలంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని నేతలు అన్నారు. రెండోసారి అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కీతావెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కీతా వెంకన్నను సన్మానించారు.



# రైతుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం...

- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 03** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య రైతులకు సబ్సిడీ పై పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయ మని పేర్కొన్నారు. రైతులపై సాగు భారం తగ్గించడంతో పాటు అధిక దిగుబడులు సాధించేలా నాణ్యమైన విత్తనాలను సబ్సిడీ పై అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ సూచించిన నాణ్యమైన విత్తనాలనే వినియోగించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి మంచి దిగుబడులు సాధించాలని సూచించారు.వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు , విత్తనాలు , సాగునీటి సౌకర్యాలు , వ్యవసాయ సలహాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు.రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సబ్సిడీ పై పత్తి విత్తనాలు పొందిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం , ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , వ్యవసాయ శాఖ అధికారులు , మండల అధికారులు , పార్టీ నాయకులు , రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అవసరమైతే దీనిని పత్రికల్లో ప్రచురించే శైలిలో మరింత విస్తృతంగా సిద్ధం చేస్తామన్నారు.

# 122 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్





**ప్రజావాణి--బీర్కూర్:** బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామానికి చెందిన 122 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు శుక్రవారం బాన్సువాడ లోని పోచారం నివాసంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి, బీర్కూర్ తహసీల్దార్ సవాయి సింగ్, బాన్సువాడ పట్టణ, బీర్కూర్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దామోదర్ రాజనర్సింహ చొరవతో ఏళ్ల తరబడి ఎదురుచూసిన రహదారికి అభివృద్ధి శ్రీకారం



**మన సమగ్ర ప్రజావాణి జులై 03 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** 40 కోట్ల రూపాయలతో సంగుపేట చౌరస్తా నుండి పోతిరెడ్డిపల్లి నుండి ఎస్ ఇటిక్యాల్ నుండి ముదిమాణిక్యం ప్రక్కన ఉన్న పలు గ్రామాలలో ఉన్న రోడ్లకు మహర్దశ ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర రాజనరసింహ ఆదేశాల మేరకు రోడ్ల పనులకు పూజలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణ రెడ్డి ఆందోల్ జోగిపేట వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) పెద్దలు శేరి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభ రెడ్డి సంగుపేట సర్పంచ్ రామచంద్రా రెడ్డి,ఆందోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజు, మాజీ ఎంపీటీసీ రాజా రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డి అరుణ్ కుమార్, మర్రి అరుణకుమారి, కల్పన హరికృష్ణ గౌడ్, శశిరేఖ అనిల్ కుమార్, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ రాజశేఖర్ రెడ్డి అలాగే మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్,మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# కోదాడలో "మన ప్రజావాణి" ప్రకంపనలు...!

- ఆ లాటు ఒక్కటే.. అలా ఉన్నదని అనుమానం...?
- అమ్మకాలు చేయవద్దంటూ ఆదేశించాం..
- నేలకొండపల్లి వ్యవసాయ అధికారిని నివేదిక అందజేయమని ఆదేశించాం
- కోదాడ ఏ డి ఏ ప్రశాంతి వివరణ
- ఉలిక్కిపడ్డ అధికారులు డీలర్లు వ్యాపారులు...?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం...2


కోదాడలో నకిలీ విత్తనాలు...?

**మన ప్రజావాణి (నెట్వర్కింగ్ విభాగం)**సూర్యాపేట జిల్లా కోదాడ ఫెర్టిలైజర్ షాప్ లో మొలకెత్తని విత్తనాలు అంటగట్టారని తీవ్రంగా నష్టపోయామంటూ రైతులు ఆందోళన ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిలదీసిన నేపద్యంలో మన ప్రజావాణి తెలుగు దినపత్రిక ప్రత్యేక కథనానికి విశేష స్పందన వ్యక్తం అయింది. కాగా విశ్వసనీయ సమాచారం మేరకు పొరుగున ఉన్న ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలానికి చెందిన వందలాది మంది రైతులు విత్తనాలు ఎరువులు కోసం కోదాడలోని వ్యాపారులను ప్రతి సీజన్కు ఆశ్రయిస్తూ కొనుగోలు చేస్తారని తెలిసింది. గతంలో కొందరు వ్యాపారులు నేలకొండపల్లి మండలానికి చెందిన రైతులకు అధిక రేట్లకు యూరియా విక్రయాలు జరిపి లక్షలాది రూపాయలు వెనకేసుకున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. తాజాగా ఖరీఫ్ సీజన్ కు ఓ రకం వరి విత్తనాలు సాగు చేస్తే ఉత్పత్తి దండిగా ఉంటుందని కొందరు వ్యాపారులు ఏజెంట్లు నమ్మబలికి నాసిరకం విత్తనాలు అంటగట్టినట్లు ఆరోపణలు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. అసలే ప్రతికూల వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో ప్రభుత్వం ఈ సీజన్కు ముందు అనేక సమీక్ష సమావేశాలు నిర్వహించి తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయ అధికారులకు విత్తనాలు ఎరువులు లాంటి విషయాలపై ఆదేశాలు ఇచ్చి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపినప్పటికీ కొందరు అధికారులు నిర్వాకం వలన వ్యాపారులు ఏజెంట్లు ధన ఆర్జనే ధ్యేయంగా భావించి దండిగా వ్యాపారం నిర్వహించినట్లు బాధిత రైతులు ఆరోపిస్తున్నారు.కాగా ఈ విషయంపై కోదాడ ఏడిఏ ప్రశాంతి వివరణ ఇస్తూ ఆ లాటు ఒక్కటే అనుమానం ఉన్నదని ఆ లాటు లో ఉన్న విత్తనాలు అమ్మకుండా ఆదేశాలు జారీ చేశామని క్షేత్రస్థాయిలో నేలకొండపల్లి వ్యవసాయ అధికారిని పరిశీలించి నివేదిక తయారుచేసి అందించాలని కోరినట్లు చెప్పారు. నీళ్ల తక్కువగా ఉండటం లేదా కొన్ని ప్రతికూల పరిస్థితులు వలన మొలక రాలేదని అనుమానం ఉందని నివేదిక అందితే పూర్తి వివరాలు తెలుస్తాయని చెప్పారు. కాగా మన ప్రజావాణి సమగ్ర వార్తా కథనంతో అధికారులు దిద్దుబాటు చర్యలకు దిగినట్లు తెలిసింది. కాగా ఇదే విషయంపై ఖమ్మం జిల్లా నేలకొండపల్లి వ్యవసాయ అధికారిని రాధాను వివరణ కోరేందుకు చరవాణిలో ప్రయత్నించగా స్పందించకపోవడం విశేషం. ఇప్పటికైనా జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించి రైతులకు మేలైన విత్తనాలు అందించేటట్లు చర్యలు తీసుకోని రైతులను నష్టపరిచే వ్యాపారులు డీలర్లపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు రైతు సంఘాల నేతలు కోరుతున్నారు.

మరి కొన్ని సమగ్ర వివరాలతో రేపటి కథనం..3లో వేచి చూడండి...!





# బేతుపల్లి రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి..

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** బేతుపల్లి రీ సర్వే ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఖచ్చితమైన భూ రికార్డుల తయారీ లక్ష్యంగా బేతుపల్లి గ్రామంలో చేపట్టిన రీ సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ బేతుపల్లి గ్రామంలో భూ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. ప్రతి రైతుకు రీ సర్వే ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించి, వారి సమక్షంలోనే పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. రీ సర్వే ద్వారా భూముల విస్తీర్ణాలు, హద్దులు, యాజమాన్య వివరాలను శాస్త్రీయ పద్ధతిలో నమోదు చేసి భూ రికార్డులను ఆధునికీకరించనున్నట్లు తెలిపారు.రీ సర్వే నిర్వహణ కోసం గ్రామంలో పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి బృందంలో ఒక సర్వేయర్‌తో పాటు ఇద్దరు జీపీవోలు పనిచేస్తారని చెప్పారు. రైతు వేదికను కేంద్రంగా ఉపయోగించుకుని అక్కడే కంప్యూటర్ వ్యవస్థ ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలను వెంటనే డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) ప్రకారం ప్రతి దశను కచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనలను పాటించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రభుత్వ భూములు, రహదారులు, చెరువులు, కాలువలు, ప్రజా స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల స్థలాలను కోఆర్డినేట్లతో సహా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములకు సంబంధించి పంచనామాలు నిర్వహించి ఖచ్చితమైన రికార్డులు సిద్ధం చేయాలని తెలిపారు.ప్రతి బృందం రోజుకు 50 నుంచి 60 ఎకరాల వరకు రీ సర్వే పూర్తి చేయాలని, పది బృందాలు కలిసి రోజుకు సుమారు 500 నుంచి 600 ఎకరాల వరకు సర్వే నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించి, రైతుల సమక్షంలో భూ వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రతి రైతు పేరు, భూ విస్తీర్ణం, సరిహద్దులు, ఇతర వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడంతో పాటు ప్రతిరోజూ సర్వే పురోగతిపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సర్వే పూర్తయ్యే వరకు డేటా ఎంట్రీ, డిజిటల్ మ్యాప్ తయారీ ప్రక్రియ కూడా సమాంతరంగా కొనసాగాలని స్పష్టం చేశారు.రీ సర్వే వల్ల ఏ రైతు తన భూమి విస్తీర్ణాన్ని కోల్పోయే పరిస్థితి ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తిగా శాస్త్రీయ విధానంలో, పారదర్శకంగా జరుగుతుందని రైతులు అపోహలకు గురికావద్దని సూచించారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, రెవెన్యూ గ్రామ పరిధిలోని ప్రతి రైతును గ్రామ సభలకు ఆహ్వానించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకోవాలని అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి వివాదాలకు తావులేకుండా రీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు.ఈ పరిశీలనలో సత్తుపల్లి తహసీల్దార్, తిరుమలాయపాలెం తహసీల్దార్ విల్సన్, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# వరి వద్దు... చిరుధాన్యాలే ముద్దు రైతుల సమావేశంలో వ్యవసాయ అధికారుల పిలుపు






**మన ప్రజావాణి చౌడేపల్లి, జూలై 3:** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని బోయకొండ ఆర్ఆర్ కాలనీలో శుక్రవారం ఎస్టీ రైతుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి శివన్నారాయణ మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, వడగాలుల తీవ్రత కూడా అధికంగా ఉండొచ్చని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ కాలంలో పండే, బెట్ట పరిస్థితులను తట్టుకునే జొన్న, సజ్జ, రాగులు వంటి చిరుధాన్య పంటలను సాగు చేయాలని సూచించారు.వర్షాకాలం ప్రారంభానికి ఒకటి నుంచి రెండు వారాల ముందే పొడి నేలలో విత్తనాలు నాటే ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని అనుసరిస్తే మొక్కల వేర్లు బలంగా పెరిగి, తేమ కొరతను సమర్థవంతంగా తట్టుకునే అవకాశం ఉంటుందని వివరించారు.అనంతరం ఎస్టీ రైతులకు ప్రభుత్వ 50 శాతం సబ్సిడీ కింద కంది విత్తనాలను పంపిణీ చేశారు. బోర్‌బావులు ఉన్న రైతులు ప్రభుత్వ రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఏర్పాటు చేసుకుంటే తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో సాగు చేయడంతో పాటు మెరుగైన దిగుబడులు సాధించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివకుమార్, వ్యవసాయ అధికారి మోహన్‌కుమార్, ఆత్మ బీటీఎం అమృత్‌కుమార్, ఏఈఓ శివశంకర్, వీఏఏ శ్రీదేవి, నవీన్, ఎస్ఆర్ఆర్ఐ ఎన్‌జీఓ ప్రతినిధులు ఎస్. రామాచారి, పి. శ్రీనివాసులు, ఆర్. శరత్, జి. సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో యానాది రైతులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

## కొండ్రపోలు గ్రామపంచాయతీ పరిధిలోని గేరి తండాలో SIRపై కాంగ్రెస్ పార్టీ BLOలు, ప్రభుత్వ BLOలతో సమీక్ష నిర్వహించిన

- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జులై 03:**ఈరోజు దామరచర్ల మండలం, కొండ్రపోలు గ్రామపంచాయతీ పరిధిలోని గేరి తండాలో కాంగ్రెస్ పార్టీ దీూాలు మరియు ప్రభుత్వ BLOలుతో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ SIR (Special Intensive Revision) ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR), కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా తీసుకోవాల్సిన చర్యలు, ఓటరు వివరాల సవరణ, ఇంటింటి ధృవీకరణ వంటి అంశాలపై ఎమ్మెల్సీ సమగ్రంగా సమీక్షించారు.ప్రతి దీూా మరియు BLO సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా SIR ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, BLOలు, ప్రభుత్వ దీూాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి: చిమ్ముల గోవర్ధన్ రెడ్డి




**గుమ్మడిదల, జూలై 3 (ప్రజావాణి):**యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సూచించారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ యువనేత పాదాల జహంగీర్ ఏర్పాటు చేసిన కామధేనువు పాల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వయం ఉపాధి ద్వారా యువత తమ జీవితాలను స్థిరపరుచుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని అన్నారు. పట్టుదల, కష్టపడి పనిచేస్తే ఏ రంగంలోనైనా విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాల ఉత్పత్తులు, పాల వ్యాపారానికి మంచి అవకాశాలు ఉన్నాయని, యువత ఇలాంటి వ్యాపారాలపై దృష్టి సారించాలని సూచించారు. కామధేనువు పాల కేంద్రం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సీజీఆర్ యువసేన సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యం లేకుండా విగ్రహాల ఆవిష్కరణ సరికాదు

- కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్



**బెజ్జంకి, జూలై 3 (ప్రజావాణి):**తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ముసుగు తొలగింపు వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వ్యవహరించిన తీరు మహనీయులను అవమానించినట్లేనని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ విమర్శించారు.శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ వంటి మహనీయుల విగ్రహాల ఆవిష్కరణను ప్రజల భాగస్వామ్యంతో, ఘనంగా నిర్వహించాల్సి ఉండగా రసమయి బాలకిషన్ ఏకపక్షంగా ముసుగు తొలగించడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేగా పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో మహనీయుల విగ్రహాలను ఎందుకు ఆవిష్కరించలేదని ప్రశ్నించారు.ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి విగ్రహాల ప్రారంభోత్సవానికి అనుమతులు తీసుకురాగానే,ఉనికి చాటుకునే ప్రయత్నంలో ప్రజలను భాగస్వామ్యం చేయకుండా ముసుగు తొలగించడం సరైన విధానం కాదని అన్నారు. మహనీయులను అవమానించే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. రసమయి బాలకిషన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలని, లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని లింగాల శ్రీనివాస్ హెచ్చరించారు.

## మిర్యాలగూడ స్థానిక 17వ వార్డులో నూకల వేణుగోపాల్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వ BLO మరియు కాంగ్రెస్ పార్టీ దీూాలపెSIR సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జులై 03** ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ BLOలు, ప్రభుత్వ BLOలుతో SIR ప్రక్రియపై ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నూకల వేణుగోపాల్ రెడ్డి గారి సారథ్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR), ఓటరు జాబితా పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్సీ సమగ్రంగా సమీక్షించారు .అలాగే, ప్రతి BLO తమ పరిధిలోని ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా SIR ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ దీూా లు రఫీ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, BLOలు, వార్డు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈర్యా తండాలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



**చెన్నారావుపేట జూలై 03 ప్రజావాణి** :అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఈర్యా తండాకు చెందిన ధారంసోత్ ఈరమ్మ, గుగులోత్ శ్రీదేవిలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యతా ప్రమాణాలతో ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఈర్యా నాయక్, వార్డు సభ్యుడు ముదు రమేష్, కుమారస్వామి (కేకే) తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

- సద్వినియోగం చేసుకోవాలని కాక రమేష్ పిలుపు

**దమ్మపేట, ప్రజావాణి న్యూస్ జులై 03:** తెలంగాణ ప్రజా ప్రభుత్వం, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) భద్రాచలం ఆధ్వర్యంలో, స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ సహకారంతో అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఉన్న గిరిజన భవన్‌లో గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు దమ్మపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్ తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల గిరిజన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాలకు చెందిన యువతకు



ఐటిడిఏ ఆధ్వర్యంలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్, బ్యూటీ థెరపిస్ట్, కన్సైన్‌మెంట్ బుకింగ్ అసిస్టెంట్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ పోర్ట్‌ఫోలియో మేకప్ ఆర్టిస్ట్ వంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.
అదనంగా ఎంఎస్ ఆఫీస్, కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, మాక్ ఇంటర్వ్యూలపై కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్ అందించబడతాయని, శిక్షణ పూర్తిచేసిన వారికి గుర్తింపు పొందిన సర్టిఫికెట్‌తో పాటు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వంటిదని, అందువల్ల ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కాక రమేష్ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు మరిన్ని వివరాలకు: 9553323641ను సంప్రదించాలని సూచించారు.

# అమీనాబాద్ సొసైటీ చైర్మన్‌గా మొగిలి వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకారం





**చెన్నారావుపేట జూలై 03 ప్రజావాణి** చెన్నారావుపేట మండల కేంద్రంలోని అమీనాబాద్ సొసైటీ నూతన చైర్మన్‌గా పాపయ్యపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. సొసైటీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఈవో నూతన చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిలా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కూడా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, తమ ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్, సొసైటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యం:సొసైటీ చైర్మన్‌గా భూక్య గోపాల్ నాయక్ బాధ్యతల స్వీకారం





**చెన్నారావుపేట జూలై 03 ప్రజావాణి** చెన్నారావుపేట స్థానిక మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) నామినేటెడ్ చైర్మన్‌గా భూక్య గోపాల్ నాయక్, నూతన కమిటీ సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. సొసైటీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఈఓ చిట్టె రవి వారితో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సొసైటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్లు జున్నుతుల మహేందర్ రెడ్డి, ఆవుల రాములు, చిప్ప లక్ష్మణ్, బిళ్ళ ఇంద్రారెడ్డి, ననుమాస వీరాస్వామి, టిక్క రాజు, వట్టే స్వరూప, కందిక విజయ, భూస నర్సింహ రావు, బాణోత్ రఘు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి దంపతుల ఆత్మహత్య



**చెన్నారావుపేట జూలై 03 ప్రజావాణి** :మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ సమీపంలో గురువారం రాత్రి వరంగల్ జిల్లాకు చెందిన దంపతులు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతులను చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన బుడిగే రవికుమార్, శిరీషగా గుర్తించారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కుటుంబ కలహాలు లేదా మరేదైనా కారణంతో ఆత్మహత్య చేసుకున్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. స్వగ్రామ నివాసితులు మృతి చెందడంతో పాపయ్యపేటలో తీవ్ర విషాదం అలముకుంది. కేసు నమోదు చేసిన పోలీసులు మృతుల బంధువుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు.

# అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**రాయికల్; జూలై03 (ప్రజావాణి)** :రాయికల్ మండలం వడ్డే లింగాపూర్ గ్రామంలోని 1వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ బండారి మానస-సాయిరాజ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో "విలేజ్ హెల్త్ సానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే" కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సామాజిక వేడుకలో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి, చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నారులను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారి మానస-సాయిరాజ్, ఉప సర్పంచ్ భూక్యా శంకర్, వార్డు సభ్యులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, అంగన్వాడీ టీచర్ పాలకుర్తి గంగజల, ఆశావర్కర్ లక్ష్మీనర్సు, కారోబార్ సంపూర్ణ, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ కు లేదు

- సింగరేణిని విస్మరించిన బిఆర్ఎస్
- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్

**మన ప్రజావాణి, మందమర్రి:- జులై 3** బిఆర్ఎస్ గత పదేళ్ల పాలనలో సింగరేణి నిధులను ఇతర ప్రాంతాలకు తరలించి, సింగరేణి, సింగరేణి ప్రాంత అభివృద్ధిని విస్మరించి, నేడు సింగరేణి పరిరక్షణ పేరుతో సింగరేణి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, సింగరేణి గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ విమర్శించారు. శుక్రవారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి పరిరక్షణ పేరుతో బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, బాల్క సుమన్ లు కార్మికులను, సింగరేణి ప్రాంత ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సింగరేణిని, కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, సింగరేణిని నాశనం చేసిందని వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు సింగరేణిలో ఉన్న కార్మికుల సంఖ్య ఎంత, వారి పదేళ్ల పాలన అనంతరం సింగరేణిలో ఉన్న కార్మికుల సంఖ్య ఎంత అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఓసీపిలను అడ్డుకుంటామని ప్రగల్భాలు పలికి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి ఓసిపి లు ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని బొందలగడ్డగా మార్చారని విమర్శించారు. సింగరేణిని ఏటీఎం లాగా వాడుకుంటూ, సింగరేణిని దోపిడీ చేసింది బిఆర్ఎస్ పార్టీ అని ఆరోపించారు. సింగరేణి డిఎంఎఫ్టీ, సిఎస్ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించి, ఇక్కడి ప్రాంత అభివృద్ధిని



విస్మరించారన్నారు. సింగరేణి ప్రాంతంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అధికారులు ఉన్న కాలంలో ఇక్కడి ప్రజల ధనాన్ని లూటీ చేసి, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడంతో పాటు అనేక అరాచకాలకు పాల్పడ్డారని,మరలా అటువంటి నేతలను గెలిపించాలని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే మంత్రి వివేక్ చెన్నూరులో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ వేదికగా సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు పెన్షన్ పెంపు కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఎంపి గా ఉన్న సమయంలో బాల్క సుమన్ ఒక్కసారి సైతం సింగరేణి ప్రాంత సమస్యలపై పార్లమెంట్ లో గళమెత్తలేదని విమర్శించారు. బిఆర్ఎస్ శ్రేణులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ,ఈ ప్రాంతంలో విధ్వంసాలకు ప్రేరేపించడంతో బాల్క సుమన్ జైలు పాలు అయ్యాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత కక్షలకు పాల్పడదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ హయాంలో సింగరేణి దోచుకోవడంతోపాటు బిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా సింగరేణి ఆస్తులను కబ్జా చేశారని విమర్శించారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన అనేక హామీలను బిఆర్ఎస్ పార్టీ విమర్శించడంతో గత సింగరేణి ఎన్నికల్లో బిఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ పోటీ చేయలేదని, వారి నేతలు విజిలెన్స్ కేసుల నుండి తప్పించుకునేందుకు ఏఐటీయూసీతో జట్టు కట్టారని విమర్శించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సింగరేణి, సింగరేణి కార్మికుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని లేదని ధ్వజమెత్తారు. కార్మికుల సంక్షేమం, సింగరేణి అభివృద్ధి, నూతన గనుల కొరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పాటు పడుతుందని తెలిపారు. కార్మికుల్లో కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే సింగరేణి పరిరక్షణ పేరుతో ఇక్కడి ప్రజలను, కార్మికులను బిఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ సింగరేణి అభివృద్ధికి కొరకు చేసిన కృషిని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాది లాగా సింగరేణి ఆస్తులను ధ్వంసం చేయాలని బాల్క సుమన్ పిలుపునివ్వడం జరిగిందని, అందుకొరకే ఆయన జైలు జీవితం గడపారని గుర్తు చేశారు. సింగరేణి అభివృద్ధి, సింగరేణి కార్మికుల సంక్షేమం కొరకు కాకా కుటుంబం నిరంతరం కృషి చేస్తుందన్నారు. గతంలో సింగరేణి బిఐఎఫ్ఆర్ లోకి పోకుండా కాకా వెంకట స్వామి కాపాడారని. అదేవిధంగా సింగరేణి కార్మికులకు పెన్షన్ ఇప్పించిన ఘనత కాకా వెంకటస్వామి కుటుంబానికి దక్కుతుందన్నారు. ఆయన వారసత్వంలో నుండి వచ్చిన ఎంపీ వంశీకృష్ణ సింగరేణి పరిరక్షణకు పాటుపడుతూనే, రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుదలకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరువట్ల శ్రీనివాస్, కనకం రాజు, సుద్దాల రాజ్ కుమార్, ఎండి సామ్యూల్, గడ్డం శ్రీనివాస్, పానుగంటి లక్ష్మణ్, ప్రదీప్, సునీల్, విజయ్, జైపాల్, మంథన లక్ష్మణ్, కాసీపేట సతీష్, అల్లూరి స్వామి ఇరిగిరాల శ్రావణ్, శ్రీరామ్, సంతోష్, కొమురయ్య, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఆలంపల్లి శ్రీ బోనమ్మతల్లి ఆలయ పునః ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూలై 03:** వికారాబాద్ జిల్లా ఆలంపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ బోనమ్మతల్లి సహిత సప్తమాతృక గ్రామ దేవతా ఆలయ విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవంలో ప్రముఖులు పాల్గొన్నారు. ఈ శుభ సందర్భంగా ఆలయాన్ని సందర్శించి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మరియు బిఆర్ఎస్ నాయకులు చైతన్య కిరణ్ పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# వ్యవసాయ అధికారులకు ఘన సన్మానం





**మన ప్రజావాణి, మందమర్రి రూరల్:- జులై 3 :** గత ఎనిమిది సంవత్సరాలుగా మండలంలోని రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, సేవలందించిన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) ముత్యం తిరుపతి బదిలీపై కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు వెళ్లగా, శుక్రవారం మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచులు, రైతులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తిరుపతి సేవలను కొనియాడారు. అదే విధంగా నూతన ఏఈఓ గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ ను సైతం శాలువాతో ఘనంగా సన్మానించి, ఘనస్వాగతం పలికారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సారంగపల్లి గ్రామ సర్పంచ్ బచ్చలి రాములు, పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు, శంకరపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల వెంకటేష్ వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన బండి సదానందం యాదవ్



**మన ప్రజావాణి, మందమర్రి:- జులై 3:** అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందించి అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బండి సదానందం యాదవ్ మరోమారు మానవత్వాన్ని చాటారు. పట్టణంలోని ఏడవ వార్డుకు చెందిన, పట్టణంలోని ఇందూ గార్డెన్ లో పని చేస్తున్న గండి వేణుగోపాల్ అనారోగ్యంతో బాధపడుతూ, ఇటీవల శస్త్ర చికిత్స చేసుకోగా శుక్రవారం పట్టణంలోని వేణు గోపాల్ నివాసంలో బండి సదానందం యాదవ్ ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ కుటుంబ సభ్యులకు సదానందం 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా సదానందం కు వేణు గోపాల్, ఆయన కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# మహేశ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట జులై 3 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలోని కొండూరీ కాంప్లెక్స్ లో ప్రముఖ వ్యాపార వేత్త అయిత మహేష్ అకాలమరణం చెందగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వారు ఎక్కడున్నా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చందా రాజు, లెంకలపల్లి శరత్, పాతకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అందోల్ నియోజకవర్గంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో అభివృద్ధి పనులువేగవంతంగా కొనసాగుతున్నాయి



**మన సమగ్ర ప్రజావాణి జులై 03 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సుమారు రూ. 40 కోట్ల వ్యయంతో సంగుపేట చౌరస్తా నుంచి పోతిరెడ్డిపల్లి, ఎస్. ఇటిక్యాల, ముదిమాణిక్యం పరిసర గ్రామాలకు రహదారుల అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే ఈ అభివృద్ధి కార్యక్రమానికి కృషి చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాహిత కార్యక్రమాలు మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# నాయిని చెరువు కట్టపై నీటి నిల్వ తక్షణమే స్పందించి నీటిని తొలగించిన

**● మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ విష్ణువర్ధన్**

**జమ్మికుంట జూలై 3 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు కట్టపై ఇటీవల ఎల్ఈడీ లైట్లు, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడంతో పాటు కట్ట మరమ్మతులలో భాగంగా బతుకమ్మ ఘాట్ నిర్మాణం, చెరువు చుట్టూ వెంచర్ మాదిరిగా మొరము పోసి లెవెలింగ్ పనులు చేశారు. ఈ అభివృద్ధి పనులతో నాయిని చెరువు కట్ట ప్రాంతం ప్రజలకు మరింత ఉపయోగకరంగా మారింది అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు కట్టపై నీరు నిల్వ ఉండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా మోత్కులగూడెం, మాచనపల్లి గ్రామాల ప్రజలు ఈ కట్టపైనే రాకపోకలు సాగిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. క్రీడా ప్రాంగణాన్ని వినియోగించే యువతకు కూడా సమస్యలు తలెత్తాయిఈ విషయాన్ని గుర్తించిన 11వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్ వెంటనే మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి కి ఫోన్ ద్వారా సమాచారం అందించి, నీటి నిల్వను తొలగించేందుకు జేసీబీ పంపించాలని కోరారు. కౌన్సిలర్ విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించి జేసీబీని పంపించారుజేసీబీ సహాయంతో చెరువు కట్టపై







నిల్వ ఉన్న నీటిని తొలగించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా తక్షణమే స్పందించిన కౌన్సిలర్ కు మోత్కులగూడెం, మాచనపల్లి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడి చిన్నారులకు యూనిఫాంల పంపిణీ



**రాయికల్; జూలై 03(ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "అమ్మ మాట–అంగన్వాడీ బాట" కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలంలోని మంగ్యానాయక్ తండా గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ మాలోవత్ తిరుపతి ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి,యూనిఫాంలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల విద్య, ఆరోగ్యం,వ్యక్తిత్వ వికాసానికి తొలి మెట్టుగా నిలుస్తాయని అన్నారు.పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, ప్రాథమిక విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, అంగన్వాడి టీచర్ ఎన్. రమాదేవి,గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైలు ప్రమాద బాధితుల కుటుంబాలకు పెద్ది పరామర్శ

**చెన్నారావుపేట జూలై 03 ప్రజావాణి** ఘటకేసర్–బీబీనగర్ మధ్య గురువారం జరిగిన అనుమానాస్పద రైలు ప్రమాదంలో మరణించిన మండల కేంద్రంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన బుడిగే రవికుమార్, శిరీష దంపతుల కుటుంబ సభ్యులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. మృతురాలి తల్లిదండ్రులను కలిసి తన గాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శించిన వారిలో పాపయ్యపేట సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, నెక్కొండ మాజీ వైస్ ఎంపీపీ సారంగపాణి, మాచర్ల శరత్ చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దంపతుల అకాల మరణం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.



# కళ్ళుండి చూడలేని వ్యక్తి కౌశిక్ రెడ్డి వొడితల ప్రణవ్

- అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ విధానం
- ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నాం.
- కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా,విప్ గా,ప్రభుత్వం అధికారంలో ఉన్నా చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వంలో మేము చేస్తున్నాం.
- హుజురాబాద్ లో సర్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమం

**జమ్మికుంట జులై 3 (ప్రజావాణి)**సమగ్ర ఓటు సవరణలో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని,దానికి సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత బిఎల్ఓ,బిఎల్ఏలను సంప్రదించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.శుక్రవారం రోజున హుజురాబాద్ పట్టణంలోనీ 14,17 వార్డులలో సర్ పై ఇంటి ఇంటికి తిరుగుతూ సవరణ ప్రక్రియ గురించి ఆరా తీశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బీహార్,పచ్చిమ బెంగాల్ లో జరిగినట్టు ఇక్కడ కూడా ఓట్ల తొలగింపు కార్యక్రమం పేరుతో నిజమైన ఓటర్లను తొలగించకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఈ సవరణ ప్రక్రియ కార్యక్రమంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.దీనికి వార్డ్ కో ఆర్డినేటర్లు,బూత్ లెవెల్ ఏజెంట్లు



ఓటర్లకి అవగాహన కల్పించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు కళ్ళముందు కనిపిస్తుంటే,గ్యారంటీల్లో ఒక్కటైన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశానికి స్వయంగా కౌశిక్ రెడ్డి వెళ్ళి రిబ్బన్ కట్ చేస్తున్నాడని ఇది కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పనితీరు అని,200 యూనిట్ల ఉచితవిద్యుత్,సన్నబియ్యం,ఉచిత బస్,రుణమాఫీ,రైతు భరోసా, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,మహిళా సాధికారతకు భరోసా ఇస్తూ వారికి వడ్డీలేని రుణాలు ఇచ్చామని,అంతే కాకుండా వైద్య విషయంలో ముందుండాలని ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కోసం 30 లక్షలు,డయాలసిస్ సెంటర్ లు మంజూరు చేయించామని ,ఇల్లందుకుంట లో నూతన రెవెన్యూ భవనం మంజూరు చేయించామని అన్నారు.2న్నర ఏండ్లు ఎమ్మెల్సీ,విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నా





కూడా ఇవి ఎందుకు చేయలేదని అన్నారు.ఇప్పుడిస్తున్న కళ్యాణ లక్ష్మీ,సీఎంఆర్ఎఫ్ చెక్కులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నవే అని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,సర్ హుజురాబాద్ కో ఆర్డినేటర్,పట్టణ,మండల అధ్యక్షులు,వార్డ్ కో ఆర్డినేటర్లు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

**● గ్రామాల్లో డాగ్ స్క్వాడ్ తో పోలీసుల విస్తృత తనిఖీలు**



**బెజ్జంకి, జూలై 3 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చర్యలను మరింత ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం డాగ్ స్క్వాడ్ బృందం తోటపల్లి, గాగ్గిలాపూర్ గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ప్రజలకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పించి,గంజాయి, డ్రగ్స్‌తో పాటు ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి గుర్తింపు, నివారణ చర్యలపై గ్రామస్తులకు వివరించారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ఇందిరా మహిళా శక్తితో మహిళల ఆర్థిక సాధికారతకు మరో ముందడుగు

**తంగళ్ళపల్లి ప్రజావాణి జూలై 03** ఇందిరా మహిళా శక్తి యూనిట్లు మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) మహిళలు వెంకటసాయి కోల్డ్ ప్రెస్ ఆయిల్ & ఫ్లోర్ మిల్ యూనిట్, కోవిదా మిల్క్ పాయింట్ ఏర్పాటు చేసుకోగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రారంభించారు. వాటి పని తీరు, ఉపాధి, ఆదాయం తదితర వివరాలను మహిళలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి కింద రెండు యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. ఒక యూనిట్లో కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్, పిండి గిర్ని, ఇతర దాదాపు ఆరు యంత్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దాదాపు రూ. 11 లక్షల 50 వేలతో యూనిట్ ప్రారంభించారని వివరించారు. దీనికి పీ ఎం ఎఫ్ ఎం ఈ కింద రూ . 3 లక్షల 50 వేల సబ్సిడీ అందుతుందని వెల్లడించారు. అలాగే మరో మహిళ డైరీ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నారని, దీనికి మహిళా సంఘాల నుంచి దాదాపు రూ.5 లక్షల రుణం ఇప్పించామని తెలిపారు. ఇక్కడ ఇతర డైరీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇలాంటి మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేసేందుకు



మహిళలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. యూనిట్లు ఏర్పాటు చేయడంతో ఉపాధితోపాటు మహిళా సాధికారతకు దోహదం చేస్తుందని వివరించారు. నిన్న బ్యాంకర్ల సమావేశంలో ఇదే విషయంపై చర్చించి.. మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ మహిళా, పురుష అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సేథీ ఆధ్వర్యంలో అందుబాటులో ఉందని వెల్లడించారు. శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించేందుకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఏఎంసీ వైస్ చైర్మెన్ నర్సింగం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఇంచార్జి





ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ మీర్జా, సర్పంచ్ లక్ష్మీరాజం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టాఫీసులో రెవెన్యూ స్టాంపుల కొరత

**రాయికల్; జులై 03 (ప్రజావాణి):**రాయికల్ పోస్టాఫీసులో గత 20 రోజులుగా రెవెన్యూ స్టాంపులు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రూ.1 విలువైన రెవెన్యూ స్టాంపు పోస్టాఫీస్ లో స్టాక్ లేకపోవడంతో అఫిడవిట్లు, అగ్రిమెంట్లు, రశీదులు, స్కాలర్‌షిప్ దరఖాస్తులకు వచ్చిన విద్యార్థులు,బ్యాంకు రుణాలు పొందే రుణగ్రహీతలు,ప్రభుత్వ కార్యాలయంలో వివిధ పత్రాలకు అవసరమయ్యే రెవెన్యూ స్టాంపు లు లేక సామాన్య ప్రజలు వెనుదిరుగుతున్నారు. దీనితో కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో బ్లాక్ మార్కెట్ లో కొనాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రైవేట్ దుకాణాల్లో బ్లాక్‌లో రూ.1 స్టాంపును రూ.3 నుండి రూ.5 వరకు విక్రయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం రెవెన్యూ స్టాంపులను సరఫరా చేసిన పోస్టాఫీస్ సిబ్బంది బ్లాక్ మార్కెట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారే మోనని ప్రజలు గుసగుసలాడుతున్నారు.తక్షణమే స్టాంపులు సరఫరా చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.ఈ విషయమై పోస్ట్‌మాస్టర్‌ను వివరణ కోరగా "జిల్లా ప్రధాన కార్యాలయం నుండి స్టాక్ రాలేదు. రెండు రోజుల్లో వచ్చే అవకాశం ఉంది" అని తెలిపారు.




# కొరపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంక్ బీసీ పాయింట్ ప్రారంభోత్సవం

**● పాల్గొన్న బండారి ప్రశాంత్**



**జమ్మికుంట జులై 3 (ప్రజావాణి)**జమ్మికుంట మండలంలోనికొరపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంక్ బీసీ బ్యాంకింగ్ కరస్పాండెంట్ పాయింట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందిఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లపల్లి గ్రామ పంచాయతీ 3వ వార్డు సభ్యులు బండారి ప్రశాంత్ పాల్గొని, నూతనంగా ప్రారంభమైన బీసీ పాయింట్ నిర్వాహకులు ఈర్ల దివ్య రమేష్ ని శాలువాలతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా బండారి ప్రశాంత్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ చేయడంలో బీసీ పాయింట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వృద్ధులు, రైతులు, మహిళలు, విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు నగదు జమ, నగదు ఉపసంహరణ, ఖాతా వివరాలు, ఆధార్ ఆధారిత బ్యాంకింగ్ సేవలు వంటి అనేక సౌకర్యాలను గ్రామంలోనే సులభంగా పొందగలరని పేర్కొన్నారుఅలాగే గ్రామ ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకుని సమయం, ప్రయాణ వ్యయాన్ని ఆదాచేసుకోవాలనిసూచించారుఈ కార్యక్రమంలో బ్యాంకు ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు సిబ్బంది గ్రామస్థులు పాల్గొని కార్యక్ర

# పార్కు స్థలాన్ని కబ్జా యత్నం.. హైడ్రా జోక్యంతో ఫెన్సింగ్ ఏర్పాటు



**పటాన్చెరు, జూలై 3 (ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని మహదేవ పురం కాలనీలో పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు జరిగిన ప్రయత్నాన్ని హైడ్రా అధికారులు అడ్డుకున్నారు.కాలనీలోని సర్వే నంబర్ 214లో ఉన్న సుమారు 650 గజాల పార్కు స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించిన అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థలాన్ని పరిశీలించి, ఆక్రమణలు జరగకుండా రక్షణ చర్యల్లో భాగంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు కాలనీవాసుల ఆరోపణల మేరకు, ఇంద్రేశం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ కో-ఆప్షన్ సభ్యుడు పార్కు స్థలంలో బోర్ వేయించి ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని హైడ్రా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు తక్షణమే చర్యలు చేపట్టి పార్కు స్థలాన్ని పరిరక్షించారు.పార్కు స్థలాన్ని పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉంచి భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.


# పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్‌పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు





**మన సమగ్ర ప్రజావాణి జులై 03 సంగారెడ్డి :**సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు మరియు ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, పార్టీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# జులైలో శుభకార్యాలకు మంచిరోజులివే! - "ఆషాడం" ఆ రోజు నుంచే ప్రారంభం!



: హిందూ పంచాంగం ప్రకారం తెలుగు మాసాలలో "ఆషాఢ" మాసానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఈ మాసంలో శుభకార్యాలు జరగనప్పటికీ దైవారాధనకు ఎంతో విశిష్టమైనదిగా చెబుతారు. ఒకవైపు జప, తపాది ఆధ్యాత్మిక సాధనలకు, మరోవైపు ఆకాశంలో జరిగే అద్భుతమైన ఖగోళ మార్పులకు ఈ మాసం వేదికగా నిలుస్తోంది. పౌర్ణమి రోజు చంద్రుడు "పూర్వాషాఢ" లేదా "ఉత్తరాషాఢ" నక్షత్రంలో ఉండటం వల్ల ఈ మాసానికి ఆ పేరు వచ్చిందని చెబుతున్నారు జ్యోతిష్యులు డాక్టర్ శంకరమంచి శివశాయి శ్రీనివాస్. మరి, అంతటి విశిష్టమైన ఆషాఢ మాసం ఎప్పటి నుంచి ప్రారంభమవుతుంది? జులైలో రానున్న పుణ్యతిథులు, శుభ ముహూర్తాల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం. వర్ష రుతువుకు స్వాగతం పలికే జులై మాసంలో ఆకాశంలో గ్రహాల కదలికలు భూమిపై వాతావరణాన్ని, అలాగే మానవ జీవన విధానాన్ని ప్రభావితం చేస్తాయని చెబుతున్నారు జ్యోతిష్య పండితుడు శంకరమంచి శివశాయి శ్రీనివాస్. ఆధ్యాత్మిక సాధనకు అద్భుత కాలమైన ఈ మాసంలో చోటుచేసుకునే వివిధ సంఘటనల గురించి ఇప్పుడు చూద్దాం. ఈ నెలలోనే వ్యాస పూర్ణిమ జులై 29న వచ్చే 'వ్యాస పూర్ణిమ' కేవలం ఆధ్యాత్మిక పర్వదినం మాత్రమే కాదు, ఖగోళ అద్భుతంగానూ చెప్పుకోవచ్చంటున్నారు జ్యోతిష్యులు శ్రీనివాస్. వ్యాస పూర్ణిమకే మరొక పేరు 'గురు పూర్ణిమ'. ఆధ్యాత్మిపరంగా చూస్తే, వేదాలను నాలుగు భాగాలుగా విభజించి, అష్టాదశ పురాణాలను అందించిన వేదవ్యాసుని ఆరాధించే రోజుగా వ్యాస పూర్ణిమను జరుపుకొంటాం. అలాగే, ఈ రోజు నుంచే పరివ్రాజకులు చాతుర్మాస్య దీక్షను స్టార్ట్ చేస్తారు. ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే, ఈ ఏడాది గురుపూర్ణిమ రోజు గురువు ఉచ్ఛ రాశిలో ఉండడం విశేషం. జ్యోతిష్యపరంగా, రవి-గురు గ్రహాల కలయిక అంటే సంపూర్ణ మౌఢ్యమి స్థితి. ఈ టైమ్?లో జప, ధ్యానాలు చేయడం వల్ల విశేషమైన మానసిక ప్రశాంతత లభిస్తుందంటున్నారు. ముఖ్యంగా గురు ధ్యానం చేయడం, గురువులకు నమస్కరించడం, వ్యాస పూజ మొదలైనవి శ్రేయస్సునిస్తాయని చెబుతున్నారు. "పూజ" చేసేటప్పుడు నేల మీద కూర్చోకూడదంటారు ఎందుకు? - మరి ఎలా చేస్తే మ ఫలితాలు? దక్షిణాయన పుణ్యకాలం :జులైలో దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ఇది ఖగోళపరంగా జరిగే అతి పెద్ద ఘట్టం. జులై 17నాడు ఉదయం 11 గంటల 04 నిమిషాలకు సూర్య భగవానుడు నిరయణ రాశి చక్రంలో పునర్వసు నక్షత్రం 4వ పాదంతో పాటు కర్కాటక రాశిలోకి ప్రవేశం చేస్తాడు. దీనినే "కర్కాటక సంక్రమణం" అని పిలుస్తారు. ఉత్తరం వైపుగా ప్రయాణించే సూర్యుడు, ఈ రోజు నుంచి తన దిశను మార్చుకుని దక్షిణ దిశగా ప్రయాణించడం స్టార్ట్ చేస్తాడు. సూర్యుడు భూమధ్యరేఖకు దక్షిణంగా ప్రయాణించే ఈ ఆరు నెలల సమయాన్ని "దక్షిణాయనం"గా పేర్కొంటారు. ఉత్తరాయణం దేవతలకు పగలు అని, దక్షిణాయనం దేవతలకు రాత్రి టైమ్ అని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే, ఈ కాలంలో పితృ దేవతల ఆరాధన, వ్రతాలు, దానధర్మాలు చేయడం వల్ల విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయని చెబుతున్నారు జ్యోతిష్యులు. గ్రహ గమన విశేషాలు :ఈ నెలలో ఆకాశంలో జరిగే గ్రహాల కదలికలు సమాజంపై, వాతావరణంపై స్పష్టమైన ప్రభావాన్ని చూపుతాయంటున్నారు. జులై 3వ తేదీన సూర్యుడు ఆర్ద్ర-4లోకి ప్రవేశించడం వల్ల వాతావరణంలో మార్పులు సంభవించి వానలు పడుతాయి. జులై 4న శుక్రుడు రవి క్షేత్రమైన సింహ రాశిలోకి, కుజుడు రోహిణి నక్షత్రంలోకి ఎంట్రీ ఇవ్వడం వల్ల రాజకీయాల్లో కీలక నిర్ణయాలు, ప్రజల్లో ఉత్సాహం పెరుగుతాయని చెబుతున్నారు జ్యోతిష్యులు శివశాయి శ్రీనివాస్. జులైలో ముఖ్యమైన పర్వదినాలు, శుభ ముహూర్తాలివే :జులై మాసంలో జప, ధ్యానాదులు ఆచరించడానికి విశేషమైన పర్వదినాలు చాలా ఉన్నాయని చెబుతున్నారు జ్యోతిష్య పండితుడు డాక్టర్ శంకరమంచి శివశాయి శ్రీనివాస్. వాటిల్లో కొన్నింటిని ఇప్పుడు చూద్దాం. సంకట హర చతుర్థి : జులై 3వ తేదీన విఘ్న నివారణకు గణపతి ఆరాధన చేసే "సంకట హర చతుర్థి" పర్వదినం వస్తోంది. యోగిని ఏకాదశి : జులై 10న ఆరోగ్య ప్రాప్తినిచ్చే "యోగిని ఏకాదశి" రానుంది.

ప్రదోష వ్రతం : పరమేశ్వరుని పూజకు అత్యంత పవిత్రమైన మాస శివరాత్రి, ప్రదోష వ్రతం జులై 12న వస్తుండగా, మళ్లీ జులై 26న ప్రదోష వ్రతం ఆచరించవచ్చు.

ఆషాఢం : ఆధ్యాత్మిక సాధనకు అనుకూల మాసమైన "ఆషాఢం" జులై 15న ప్రారంభం కానుంది. పూరీ రథయాత్ర : జులై 16న విశ్వనాథుడైన పూరీ జగన్నాథుని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పవిత్ర "రథయాత్ర" అత్యంత వైభవంగా మొదలవుతుంది.

తొలి ఏకాదశి : జులై 25న శ్రీమహావిష్ణువు

# అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!





సృష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది? తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందారట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహిస్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్రతో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదర్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోను పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య , పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరఫున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!


**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# సిగార్ గెలాక్సీ గుట్టు విప్పిన జేమ్స్ వెబ్: ధూళి పొరలను ఛేదించి కోట్ల నక్షత్రాల గుర్తింపు!



భూమికి సుమారు 1.2 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఒక వింత గెలాక్సీ ఉంది. దీన్ని 'వీ82 గెలాక్సీ' లేదా 'సిగార్ గెలాక్సీ' అని పిలుస్తారు. అంతరిక్షంలో అత్యంత వేగంగా నక్షత్రాలను ఉత్పత్తి చేసే 'స్టార్-ఫ్యాక్టరీ'గా దీనికి పేరుంది. నాసాకు చెందిన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ఈ గెలాక్సీపై 65 గంటల పాటు నిశితంగా పరిశీలనలు జరిపి, సుమారు 1.65 కోట్ల నక్షత్రాలను విజయవంతంగా గుర్తించింది. అయితే ఇది గెలాక్సీలోని మొత్తం నక్షత్రాల సంఖ్య కాదని, టెలిస్కోప్ విడివిడిగా గుర్తించగలిగిన నక్షత్రాలను మాత్రమే సూచిస్తుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఈ 1.65 కోట్లకు అదనంగా, మసకగా ఉండటం వల్ల టెలిస్కోప్ గుర్తించలేని నక్షత్రాలు ఇంకా ఎన్నో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ ఎలా సాధ్యమైంది?: గతంలో హబుల్, స్పిట్జర్ టెలిస్కోప్‌లు కూడా వీ82 గెలాక్సీని పరిశీలించినప్పటికీ, అక్కడ దట్టంగా అలుముకున్న అంతరిక్ష ధూళి కారణంగా నక్షత్రాలను స్పష్టంగా చూడలేకపోయాయి. అయితే, ఆ ధూళిని సులభంగా దాటగల 'ఇన్‌ఫ్రారెడ్ కాంతి' ఆధారంగా పనిచేసే జేమ్స్ వెబ్ టెలిస్కోప్ ఈ అడ్డంకిని అధిగమించింది. ఇందులోని నియర్-ఇన్‌ఫ్రారెడ్ కెమెరా (చీ×=ఝఎ) లాంగ్ ఎక్స్‌పోజర్ ద్వారా గెలాక్సీ పొరలను చీల్చుకుంటూ వెళ్లి, అక్కడ దాగున్న లక్షలాది నక్షత్రాలను విడివిడి బిందువులుగా స్పష్టంగా ఆవిష్కరించింది. వాషింగ్టన్ విశ్వవిద్యాలయానికి చెందిన బెంజమిన్ విలియమ్స్ ప్రకారం, ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న విడి నక్షత్రాలను స్పష్టంగా గుర్తించడం ఇంతకు ముందెన్నడూ సాధ్యం కాలేదు. ఈ నక్షత్రాలన్నీ కలిసి వీ82 ఆవిర్భావం, పరిణామ క్రమాన్ని వెల్లడిస్తున్నాయి. మిల్కీ వే కంటే పది రెట్లు వేగం: ఈ వీ82 గెలాక్సీ, మన మిల్కీ వే (పాలపుంత) గెలాక్సీతో పోలిస్తే దాదాపు పది రెట్లు వేగంగా సరికొత్త నక్షత్రాలను ఏర్పరుస్తోంది. అయితే, ఈ వేగం ఎక్కువ కాలం కొనసాగే అవకాశం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ గెలాక్సీలో నక్షత్రాల పుట్టుకకు సంబంధించిన ఈ క్రియాశీల (ూామీఱజవ) దశ కొన్ని వందల కోట్ల సంవత్సరాల పాటు కాకుండా, కేవలం కొన్ని పదుల కోట్ల సంవత్సరాలు మాత్రమే కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే అక్కడ ఉన్న భారీ నక్షత్రాలు 'సూపర్‌నోవా'లుగా (నక్షత్రాల పేలుడు దశ) మారుతుండటం వల్ల, నక్షత్రాల ఉత్పత్తికి అవసరమైన వాయువు (గ్యాస్) అత్యంత వేగంగా గెలాక్సీ నుంచి బయటకు ప్రవహిస్తోంది. గెలాక్సీకి ఇరువైపులా (పైకి, కిందికి) వెలువడుతున్న రెండు భారీ ప్లూమ్‌లు (వాయు ధారలు) కూడా ఈ అలజడికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. వాటిలో డిస్క్‌కు దగ్గరగా అయనైజ్డ్ వాయువు, దూరంగా సూక్ష్మ ధూళి కణాలు ఉన్నాయి. ఈ పరిశోధన బృంద సభ్యురాలు క్రిస్టన్ మెక్‌క్విన్ అభిప్రాయం ప్రకారం, ఏ ఒక్క మిషన్ కూడా దీని పూర్తి చిత్రాన్ని ఆవిష్కరించలేదు. అందుకే జేమ్స్ వెబ్, హబుల్ టెలిస్కోప్‌ల డేటాను అనుసంధానిస్తూ ఈ గెలాక్సీ గతాన్ని, భవిష్యత్తును అర్థం చేసుకునే ప్రయత్నాలు సాగుతున్నాయి.

# కస్టమర్లకు గుడ్ న్యూస్- జులై 23న సరికొత్త మారుతి బ్రెజ్జా ఎంట్రీ- హైలైట్స్ ఇవే!

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మారుతి సుజుకి తమ పాపులర్ కాంపాక్ట్ ూఖఙ 'బ్రెజ్జా' () అప్‌డేటెడ్ మోడల్‌ను జూలై 23న భారతదేశంలో విడుదల చేయడానికి సిద్ధమైంది. 2022లో లాంఛ్ అయిన సెకండ్ జనరేషన్ బ్రెజ్జాకు లభిస్తున్న మొదటి మేజర్ ఫేస్‌లిఫ్ట్ (భారీ అప్‌డేట్) ఇదే కావడం విశేషం. ఈ ఫేస్‌లిఫ్ట్ ద్వారా ప్రస్తుత నాచురల్లీ ఆస్పిరేటెడ్ పవర్‌ట్రెయిన్‌ను కొనసాగిస్తూనే, కాస్మెటిక్ మార్పులు, అదనపు ఫీచర్లు, సరికొత్త టర్బో-పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్‌ను తీసుకువస్తారని భావిస్తున్నారు.

ఎక్స్‌టీరియర్ డిజైన్: ఈ కారు ఎక్స్‌టీరియర్ మార్పులు చాలా స్వల్పంగా ఉండే అవకాశం ఉంది. కారు ముందు భాగంలో ( చిన్నపాటి మార్పులు, రీడిజైన్ చేసిన అలాయ్ వీల్స్, సరికొత్త కలర్ ఆప్షన్లను ) మారుతి సుజుకి పరిచయం చేయనుంది. కారు డిజైన్‌ను పూర్తిగా మార్చేయకుండా, బ్రెజ్జా పాత క్లాసిక్ లుక్‌ను అలాగే కొనసాగిస్తూ.. కేవలం మరింత ఆకర్షణీయంగా కనిపించేలా మాత్రమే ఈ ఫేస్‌లిఫ్ట్ అప్‌డేట్‌ను తీసుకువస్తున్నారు.

ఇటీరియర్ ఙ కంఫర్ట్ ఫీచర్లు: కాంపాక్ట్ ూఖఙ సెగ్మెంట్‌లో తీవ్రమైన పోటీని తట్టుకుని బ్రెజ్జా స్థానాన్ని మరింత పటిష్టం చేసేందుకు, మారుతి సుజుకి ఈ కారు క్యాబిన్ లోపల ఫీచర్ల జాబితాను భారీగా పెంచే అవకాశం ఉంది. వినియోగదారుల సౌకర్యం కోసం వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లతో పాటు ప్రయాణాన్ని మరింత సుఖమయం చేసే మరికొన్ని సరికొత్త ఆధునిక ఫీచర్లను కూడా ఈ అప్‌డేట్‌లో జోడించొచ్చు.

ఇంజిన్ ఙ మెకానికల్ అప్‌డేట్స్: ఈ ఫేస్‌లిఫ్ట్ మోడల్‌లో రాబోతున్న అతిపెద్ద మెకానికల్ అప్‌డేట్?గా సరికొత్త 1.0-లీటర్ టర్బో-పరిచయం కావచ్చు. ప్రస్తుతం ఉన్న 1.5-లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్‌కు

**CHANGE OF NAME**

I, **ABDUL AMEER** (old Name), S/o RAHMAN ABDUL, R/o. H.No.2-1-28, DUBBA WADA, Town & Mandal: METPALLY Pincode: 505325, Dist. JAGTIAL, Telangana State, India, have changed my name to **ABDUL AMEER PASHA** Here after my name is known as **ABDUL AMEER PASHA**

**CHANGE OF NAME**

I, **MOHAMMED ALEEM PASHA** (old Name), S/o **ANWAR PASHA**, R/o. H.No.1-10-27,KALA NAGAR, Town & Mandal: METPALLY Pincode: 505325, Dist. JAGTIAL, Telangana State, India, have changed my name to **MOHAMMAD ALEEM PASHA** (new name) S/o **ANWAR PASHA** Here after my name is known as **MOHAMMAD ALEEM PASHA** S/o **ANWAR PASHA**

**CHANGE OF NAME**

I **RUTHE MEGHANA** ,D/o Late RUTHE VITTAL , W/o MOHAMMED ABDUL WAJEED R/o H NO 4-1-1082 IB ROAD VILLAGE & MANDAL KORUTLA DIST JAGTIAL , 505326 (T.G) have changed my name and shall hereafter be known as **AYESHA MARIYAM** It is certified that I have complied with other legal requirements in this connection.
**RUTHE MEGHANA**

# టీ20తో గ్లోబల్ స్పోర్ట్స్‌గా క్రికెట్

వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్ యొక్క దీర్ఘకాలిక భవిష్యత్తుపై భారత స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి కేవలం టీ20 ఫార్మాట్ మాత్రమే అత్యంత అనుకూలమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. తక్కువ సమయంలో ముగిసే మ్యాచ్‌లను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు ఎక్కువగా ఇష్టపడతారని, క్రికెట్‌ను ఒక గ్లోబల్ స్పోర్ట్స్‌గా మార్చాలనే ఐసీసీ ఆశయాలకు ఈ ఫార్మాట్ ఎంతో కీలకమని అశ్విన్ పేర్కొన్నారు. క్రికెట్ చరిత్రలోనే ఒక కీలకమైన మలుపు తిరుగుతున్న తరుణంలో అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు 128 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత, 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ మళ్లీ రీ-ఎంట్రీ ఇవ్వబోతోంది. చివరిగా 1900 పారిస్ ఒలింపిక్స్‌లో మాత్రమే క్రికెట్ పోటీలు జరిగాయి. వీటికి సంబంధించిన అర్హత ప్రమాణాలను కూడా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇటీవల అధికారికంగా ప్రకటించింది.వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం అశ్విన్ మాట్లాడుతూ.. "మరో రెండు సంవత్సరాలలో ఒలింపిక్స్ జరగబోతోంది. క్రికెట్‌ను ప్రపంచ స్థాయి క్రీడగా మార్చడంలో ఐసీసీ నిజంగానే సీరియస్‌గా ఉంటే, ప్రస్తుతం నడుస్తున్న వివిధ టీ20 లీగ్‌లలోని జట్లు ఈ విస్తరణలో చాలా కీలక పాత్ర పోషిస్తాయి" అని అన్నారు. అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ లో 'సాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్' జట్టు తరపున ఆడుతున్న అశ్విన్, ప్రపంచవ్యాప్తంగా ఫ్రాంచైజీ టీ20 లీగ్‌ల వేగవంతమైన వృద్ధి మరియు ఒలింపిక్స్‌లో క్రికెట్ చేరడం వల్ల ఈ క్రీడకు ఆటగాళ్లు మరియు అభిమానుల సంఖ్య విపరీతంగా పెరుగుతుందని విశ్వసిస్తున్నారు. అదే సమయంలో 50 ఓవర్ల ఫార్మాట్ ఉనికిపై ఆయన నేరుగా ప్రశ్నలు లేవనెత్తారు. "క్రికెట్ మరింత పెద్దగా విస్తరించాలంటే ఇదే సరైన మార్గం. దీనివల్ల



వివిధ దేశాల నుంచి ఎక్కువ మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లు వెలుగులోకి వస్తారు. ఏడాది పొడవునా జరిగే లీగ్‌లకు కూడా ఇది చాలా అవసరం. క్రీడగా టీ20 ఫార్మాట్ ఎప్పటికీ నిలిచిపోతుంది. కానీ, వన్డే క్రికెట్ భవిష్యత్తు ఎంతవరకు ఉంటుందో నాకైతే ఖచ్చితంగా తెలియడం లేదు" అని అశ్విన్ నిర్మొహమాటంగా చెప్పారు. వన్డే క్రికెట్ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేసిన మొదటి దిగ్గజం అశ్విన్ మాత్రమే కాదు. ఒకవైపు సంప్రదాయ టెస్ట్ క్రికెట్‌కు ఉన్న ఆదరణ, మరోవైపు టీ20 లీగ్‌లకు ఉన్న కమర్షియల్ సక్సెస్ (ఆర్థిక లాభాలు) మధ్య వన్డే ఫార్మాట్ ప్రస్తుతం నలిగిపోతోంది. ఐసీసీ టోర్నమెంట్లు మినహా, రెండు దేశాల మధ్య జరిగే ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లకు ఆదరణ భారీగా తగ్గుతోంది. ఇదే విషయమై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ చాపెల్ సైతం గతంలో ఆందోళన వ్యక్తం చేశారు. క్రికెట్ బోర్డుల నిర్వాహకులు తీసుకుంటున్న స్వల్పకాలిక నిర్ణయాలు, టీ20ల ద్వారా వచ్చే ఆర్థిక లాభాలపై చూపిస్తున్న వ్యామోహం వల్లే వన్డేల ప్రజాదరణ తగ్గిపోయిందని, ఈ ఫార్మాట్ కేవలం వరల్డ్ కప్ సమయానికే పరిమితమయ్యేలా మార్చేశారని చాపెల్ విమర్శించారు.

# 36 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిన ఉనై సైమన్

ఫిఫా ప్రపంచ కప్ 2026 లో స్పెయిన్ జట్టు తన విజయ పరంపరను కొనసాగిస్తూ ఘనంగా ప్రీక్వార్టర్స్‌కు చేరుకుంది. టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన రౌండ్-32 పోరులో స్పెయిన్ ఏకపక్షంగా ఆస్ట్రియాను 3-0 తేడాతో చిత్తు చేసింది. మ్యాచ్‌లో స్పెయిన్ స్టార్ ప్లేయర్ మైకెల్ 36వ, 89వ నిమిషాల్లో రెండు అద్భుతమైన గోల్స్ సాధించగా, పెడ్రో పోర్రో 66వ నిమిషంలో మరో గోల్ కొట్టి జట్టుకు భారీ విజయాన్ని ఖాయం చేశాడు. ఈ విజయంతో పాటు స్పెయిన్ గోల్ కీపర్ ఉనై సైమన్ ఫుట్‌బాల్ చరిత్రలో ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకుని, 36 ఏళ్లనాటి సుదీర్ఘ రికార్డును బద్దలు కొట్టాడు. ప్రపంచకప్ బరిలో ప్రత్యర్థులకు సింహస్వప్నంగా మారిన ఉనై సైమన్, ఏకంగా 519 నిమిషాల పాటు ప్రత్యర్థులను ఒక్క గోల్ కూడా చేయనీయకుండా అడ్డుకుని సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. దీనితో 1990 వరల్డ్ కప్‌లో ఇటలీ లెజెండరీ ప్లేయర్ వాల్టెర్ జెంగా నెలకొల్పిన 517 నిమిషాల నాటి క్లీన్-షీట్ ఘనతను సైమన్ అధిగమించాడు.గత ప్రపంచ కప్ నుంచి ఈ స్పెయిన్ గోల్ కీపర్ అద్భుత ఆటతీరుకు తిరుగులేకుండా పోయింది. చివరిగా 2022 ప్రపంచ కప్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో జపాన్ జట్టు స్పెయిన్‌పై 51వ నిమిషంలో గోల్ చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు జరిగిన ఏ మ్యాచ్‌లోనూ స్పెయిన్ నెట్‌లోకి బంతిని పంపడం ప్రత్యర్థులకు సాధ్యం కాలేదు.ఈసారి లీగ్ స్టేజ్‌లో ఆడిన మూడు మ్యాచుల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో గ్రూప్ ఎ లో అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్న స్పెయిన్.. ఇప్పుడు నాకౌట్ మ్యాచ్‌లోనూ ఆస్ట్రియాను గోల్ కొట్టనీయకుండా ఉనై సైమన్ అడ్డుకోవడంతో అప్రతిహతంగా దూసుకుపోతోంది. ప్రీక్వార్టర్స్‌లో (రౌండ్-ఆఫ్-



16) స్పెయిన్ జట్టు తదుపరి పోరులో క్రిస్టియానో రొనాల్డో నాయకత్వంలోని బలమైన పోర్చుగల్ జట్టుతో తలపడనుంది. ఫిఫా వరల్డ్ కప్ 2026 నాకౌట్ పోరులో అభిమానులను ఉత్రూతలూగించే హై-డ్రామా మ్యాచ్ చోటుచేసుకుంది. స్టార్ స్ట్రైకర్ క్రిస్టియానో రొనాల్డో, యువ సంచలనం గొంకాలో రామోస్ అద్భుత గోల్స్‌తో పోర్చుగల్ జట్టు 2-1 తేడాతో బలమైన క్రొయేషియాను మట్టికరిపించింది. హోరాహోరీగా సాగిన ఈ రౌండ్-ఆఫ్-32 పోరులో విజయం సాధించడం ద్వారా పోర్చుగల్ ప్రికార్టర్స్ (రౌండ్-ఆఫ్-16) కు దూసుకెళ్లింది.

# రొనాల్డో ప్రపంచ రికార్డ్ నమోదు

పోర్చుగల్ సాకర్ దిగ్గజం 41ఏళ్ల క్రిస్టియానో రొనాల్డో నయా హిస్టరీ క్రియేట్ చేశాడు. 2026 ఫిఫా ప్రపంచ కప్ 'రౌండ్ ఆఫ్ 32'లో క్రొయేషియాతో జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ 2-1 తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలోనే రొనాల్డో ఫిఫా టోర్నమెంట్ చరిత్రలో కీలక రికార్డును కూడా నెలకొల్పాడు. టొరంటో వేదికగా శుక్రవారం తెల్లవారుజామున పోర్చుగల్ - క్రొయేషియా మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగడంతోనే రొనాల్డో అరుదైన ఘనత సాధించాడు. ఫిఫా చరిత్రలో నాకౌట్ మ్యాచ్ ఆడిన అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డు కొట్టాడు. నేటికి రొనాల్డో వయసు 41ఏళ్ల 147 రోజులు. అంతేకాకుండా ఈ మ్యాచ్‌లో అతడు ఓ గోల్ సాధించాడు. సెకండ్ హాఫ్‌లో 68వ నిమిషంలో పెనాల్టీ కిక్ ద్వారా రొనాల్డో గోల్ కొట్టాడు. దీంతో ఫిఫా హిస్టరీలో నాకౌట్ మ్యాచ్‌ల్లో గోల్ సాధించిన అత్యంత పెద్ద వయస్కుడిగానూ రొనాల్డో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అంతకుముందు ఈ రికార్డు పోర్చుగల్ ఆటగాడు పేపే పైన ఉంది. అతడు 39ఏళ్ల 283 రోజుల వయసులో 2022 ప్రపంచకప్‌లో స్విట్జర్లాండ్‌పై గోల్ చేశాడు. దీంతో ఈ మ్యాచ్‌కు ముందు పేపే పైనే ఈ రికార్డు కొనసాగుతూ వచ్చింది. తాజాగా దాన్ని రొనాల్డో బ్రేక్ చేశాడు. అయితే ఓవరాల్‌గా ఫిఫా ప్రపంచ కప్ చరిత్రలో గోల్ చేసిన అత్యంత పెద్ద వయస్కుడిగా మాత్రం రోజర్ మిలా (కామెరూనియన్) కొనసాగుతున్నారు. అతడు 42ఏళ్ల 39 రోజుల వయస్సులో 1994 ఫిఫా ప్రపంచ



కప్‌లో రష్యాపై గోల్ కొట్టాడు. ఫిఫా ప్రపంచ కప్ నాకౌట్ మ్యాచ్‌లో గోల్ సాధించడం రొనాల్డోకు ఇదే తొలిసారి కావడం విశేషం. అతడు అంతకుముందు ఫిఫాలో అనేక గోల్స్ చేసినా, కీలకమైన నాకౌట్ మ్యాచ్‌ల్లో మాత్రం గోల్ కొట్టలేదు. తాజా మ్యాచ్‌తో రొనాల్డో కెరీర్‌లో ఆ లోటు కూడా తీరిపోయింది. ఇక ప్రస్తుత వరల్డ్‌కప్‌లో రొనాల్డోకు ఇది మూడో గోల్. గ్రూప్ స్టేజ్‌లో అతడు ఉజ్బెకిస్థాన్‌పై రెండు గోల్స్ చేశాడు. అలాగే ఓవరాల్‌గా ఫిఫాలో రొనాల్డోకు ఇది 15వ గోల్. కెరీర్ చివరిదశలో ఉన్న రొనాల్డో ఈ వరల్డ్‌కప్ ముగిసేలోపే రిటైర్మెంట్ ఇచ్చేస్తాడని ప్రచారం మొదలైంది. పైగా దీనిపై తన నిర్ణయాన్ని ఈ వరల్డ్‌కప్‌లోనే ప్రకటిస్తాడని రొనాల్డో సోదరి ఈ మ్యాచ్‌కు ముందు సోషల్ మీడియాలో ఓ పోస్టు షేర్ చేసింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత రొనాల్డో ఈ ప్రచారంపై స్పందించాడు. తొందరపడి ఎప్పుడూ తాను నిర్ణయాలు తీసుకోనని స్పష్టం చేశాడు. 'నేను తొందరపడి ఏ నిర్ణయం తీసుకోను. ఏ విషయంలోనైనా ఈ వరల్డ్‌కప్ ముగిసిన తర్వాతే నిర్ణయం తీసుకుంటా' అని రొనాల్డో రిటైర్మెంట్‌పై క్లారిటీ ఇచ్చాడు. కాగా, తాజా విజయంతో పోర్చుగల్ రౌండ్ ఆఫ్ 16 (ప్రీ క్వార్టర్స్) కు అర్హత సాధించింది. ఇక ప్రీ క్వార్టర్స్‌లో ఆ జట్టు స్పెయిన్ ఢీ కొట్టాల్సి ఉంది. ఈ మ్యాచ్ జులై 07న జరగనుంది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలి అర్ధభాగంలో ఏ జట్టు కూడా గోల్ కొట్టలేదు. కానీ అద్భుతమై ఆటతో క్రొయేషియా ఆకట్టుకుంది. రెండో అర్ధభాగం ప్రారంభంలోనే ఇవాన్ పెరిసిచ్ కొట్టిన గోల్‌తో క్రొయేషియా ఆధిక్యంలోకి వచ్చింది. ఆ తర్వాత 68వ నిమిషంలో పెనాల్టీ ద్వారా రొనాల్డో గోల్ సాధించి, స్కోరును సమం చేశాడు. అదనపు సమయంలోని 94వ నిమిషంలో గొంజలో రామోస్ గోల్ సాధించి పోర్చుగల్‌ను విజేతగా నిలిపాడు.

# వైభవ్ ఇంకా వెయిట్ చేయించడం ఎందుకు..?

**● సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్**



ప్రపంచ క్రికెట్‌లో ప్రస్తుతం టీమిండియా యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ హాట్ టాపిక్‌గా మారిపోయాడు. ఐపీఎల్ 2026లో పరుగుల వరద పారించి.. హేమాహేమీ ప్లేయర్లను సైతం వెనక్కి నెట్టి ఆరెంజ్ క్యాప్ దక్కించుకున్న ఈ బుడ్డోడు.. ఇటీవల ముక్కోణపు సిరీస్‌లోనూ సత్తాచాటాడు. ఇదే జోరులో టీమిండియా టీ20 జట్టు నుంచి పిలుపు అందుకున్నాడు. అయితే జట్టులో చోటు దక్కించుకున్నప్పటికీ.. అతడికి ప్లేయింగ్ లెవెన్‌లో ఆడే అవకాశం రావట్లేదు. ఇటీవల ఐర్లాండ్‌తో ముగిసిన రెండు టీ20లు, ఇంగ్లాండ్‌తో తొలి టీ20లోనూ అతడు బెంచ్‌పైనే కూర్చున్నాడు. ఇదే విషయంపై సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ మాట్లాడాడు. ముఖ్యంగా అందరు ఆటగాళ్ల మాదిరిగానే అరంగేట్రం విషయంలో వైభవ్ సూర్యవంశీ కూడా వెయిట్ చేయాల్సి ఉంటుందని ఇటీవల టీమిండియా అసిస్టెంట్ కోచ్ దస్కటే చేసిన వ్యాఖ్యలను డివిలియర్స్ వ్యతిరేకించాడు. ప్రస్తుతం అతడి ప్రదర్శన చూశాక.. ఇంకా వెయిట్ చేయించడం ఎందుకని ప్రశ్నించాడు. "వైభవ్ సూర్యవంశీని ఎప్పుడు భారత తుది జట్టులోకి తీసుకుంటారు ఐర్లాండ్‌తో సిరీస్ అతడికి మంచి అవకాశంగా ఉండేది. కానీ అతడిని ఆ సిరీస్‌లో ఆడించలేదు. ఇది దురదృష్టకరం. సూర్యవంశీ కూడా ఇతర ఆటగాళ్ల మాదిరిగానే అరంగేట్ర ప్రక్రియను అనుసరించాల్సిందేనన్న భారత కోచ్‌తో నేను విభేదిస్తున్నాను. ఐపీఎల్‌లో అతడి ఆటను చూశాక.. ఇంకా అతడిని వెయిట్ చేయించడం ఎందుకు వైభవ్‌ను ఐర్లాండ్‌పై ఆడిస్తే బాగుండేది. కాస్త అనుభవం కూడా వచ్చేది కదా" అని ఏబీ డివిలియర్స్ వ్యాఖ్యానించాడు. మరోవైపు టీమిండియా ఓపెనర్ సంజూ శాంసన్ ఇటీవల దారుణంగా విఫలం అవుతున్నాడు. ఐర్లాండ్‌తో 2 మ్యాచ్‌లు, ఇంగ్లాండ్‌తో తొలి టీ20లో సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ చేరిపోయాడు. దీంతో అతడి ప్లేసులో వైభవ్‌కు రెండో టీ20లో చోటు ఇవ్వాలనే డిమాండ్‌లు పెరిగిపోయాయి. అయితే మరికొందరు మాత్రం.. సీనియర్లను తప్పించి కుర్రాడిని ఇప్పుడే ఆడించొద్దని సూచిస్తున్నారు. మరి రెండో టీ20లో అతడికి చోటు ఉంటుందా.. మరోసారి బెంచ్‌కే పరిమితం కావాల్సి వస్తుందా అనేది తేలాల్సి ఉంది.

# మెదక్‌పై నల్గొండ ఘన విజయం

నురాగ్ నల్గొండ నైట్స్ గెలుపు ట్రాక్ ఎక్కింది. గత మ్యాచ్‌లో ఖమ్మం చేతిలో ఓడిన నల్గొండ, తాజాగా మెదక్‌ను చిత్తు చేసింది. ఉప్పల్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మెదక్‌పై నల్గొండ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మెదక్ నిర్దేశించిన 181 పరుగుల టార్గెట్‌ను నల్గొండ 16.3 ఓవర్లలోనే ఛేదించింది. ఓపెనర్ గౌరవ్ రెడ్డి (101 నాటౌట్) సెంచరీతో ఆకట్టుకున్నాడు. జశ్వంత్ మోతె (34 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. మెదక్ బౌలర్లలో అర్జున్, మధుకర్ చెరో 1 వికెట్ పడగొట్టారు. ఓ మోస్తారు ఛేదనను నల్గొండ ఘనంగానే ఆరంభించింది. గౌరవ్ రెడ్డి తొలి నుంచే దూకుడుగా ఆడడంతో పవర్ ప్లేలోనే భారీగా పరుగులు వచ్చాయి. జస్వంత్ కూడా ఆకట్టుకున్నాడు ఈ ఇద్దరు తొలి వికెట్‌కు 40 బంతుల్లోనే 83 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 6.4 ఓవర్ వద్ద జస్వంత్ ఔట్ అయ్యాడు. అయినా గౌరవ్ జోరు తగ్గలేదు. బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. వన్ డౌన్‌లో వచ్చిన నితీశ్ (21) స్వల్ప స్కోరుకే మధుకర్ బౌలింగ్‌లో 12.2 వద్ద ఔటయ్యాడు. కానీ అప్పటికే నల్గొండ గెలుపు ఖాయమైంది. చివర్లో సెంచరీతోపాటు గౌరవ్ మ్యాచ్‌ను కూడా ముగించాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన మెదక్ ఫాల్కన్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. విక్రమ్ నాయక్ (48 పరుగులు నాటౌట్), వరుణ్ ఎర్రమ్ (44 పరుగులు) రాణించారు. శ్రుంజిత్ రెడ్డి



(30 పరుగులు), తెలుకుపల్లి రవితేజ (33 పరుగులు) ఫర్వాలేదనిపించారు. నల్గొండ బౌలర్లలో ఇయాన్ సతాని, చింతల రక్షన్ రెడ్డి, అనికేత్ రెడ్డి తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా ఓటమితో మెదక్ టీజీ 20 లీగ్ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది! ఇప్పటిదాకా ఆరు మ్యాచ్‌లు ఆడిన ఆ జట్టు కేవలం ఒకే దాంట్లో నెగ్గింది. మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయి పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. మరోవైపు, నల్గొండ నాలుగో విజయంతో రెండో స్థానంలోకి దూసుకెళ్లింది. ఇప్పటిదాకా ఆరు మ్యాచ్‌లు ఆడిన నల్గొండ రెండు ఓటములు, నాలుగు విజయాలు 8 పాయింట్లతో ప్లేఆఫ్స్‌కు దగ్గరైంది. ఇక ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ 10 పాయింట్లతో టాప్‌లో ఉంది.

# సంజూ శాంసన్ తీవ్రమైన ఒత్తిడి



ఇండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ప్రెజెంట్ కెరీర్ లోనే మోస్ట్ డిఫికల్ట్ ఫేజ్ ను ఫేస్ చేస్తున్నాడు. టీమిండియా మేనేజ్‌మెంట్ అతనిపై నమ్మకం ఉంచినప్పటికీ, బయట నుంచి వస్తున్న విమర్శలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. లాస్ట్ మూడు ఇన్నింగ్స్‌లలో 5, 0, 1 రన్స్ మాత్రమే చేసి దారుణంగా ఫెయిల్ అవ్వడం శాంసన్ పొజిషన్ ను రిస్క్ లో పడేసింది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్ లతో పాటు ఇంగ్లాండ్‌తో జరిగిన ఫస్ట్ టీ20 మ్యాచ్ లోనూ అతను పూర్తిగా నిరాశపరిచాడు. ఇదే టైమ్‌లో 15 ఏళ్ల బ్యాటింగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ ప్లేయింగ్ ఎలెవన్ లో ఛాన్స్ కోసం వెయిట్ చేస్తుండటంతో శాంసన్ పై ప్రెజర్ నెక్స్ట్ లెవెల్ కు చేరింది. ఈ నేపథ్యంలో ఇండియా మాజీ లు సంజూ శాంసన్ బ్యాటింగ్ లో ఉన్న ఒక మేజర్ టెక్నికల్ లోపాన్ని ఎక్స్ పోజ్ చేశారు.సంజూ శాంసన్ ను అవుట్ చేయడానికి బౌలర్లు ఎలాంటి ప్లాన్ ఫాలో అవుతున్నారో నిపుణులు క్లియర్ గా ఎక్స్ ప్లెయిన్ చేస్తున్నారు. సంజూ బ్యాటింగ్ చేసేటప్పుడు అతని బ్యాట్ ఫేస్ కంప్లీట్‌గా క్లోజ్ అయి ఉంటుందని, అందుకే బౌలర్లు బాల్ ను ఆఫ్ స్టంప్ కు వెలుపల వేయడానికి ట్రై చేస్తున్నారని అంటున్నారు. క్లోజ్డ్ బ్యాట్ ఫేస్ తో ఉన్నప్పుడు అతను ఆఫ్ సైడ్ షాట్లు ఆడటానికి ప్రయత్నించినప్పుడు బ్యాట్ ఫేస్ ఒక్కసారిగా ఓపెన్ అవుతుందని, ఈ టెక్నికల్ ఫ్లా వల్లే అతను వికెట్లు పారేసుకుంటున్నాడని మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ స్పష్టం చేశాడు. ఐర్లాండ్ తో జరిగిన ఫస్ట్ మ్యాచ్ లో బాల్ ను ఆన్ ది అప్ ఆడబోయి ఇన్‌సైడ్ ఎడ్జ్ తో క్లీన్ బౌల్డ్ అయ్యాడని, ఇంగ్లాండ్ పై జరిగిన మ్యాచ్ లోనూ ఆఫ్ స్టంప్ అవతలి బాల్ ను అనవసరంగా కెలుక్కుని థర్డ్ మ్యాన్ లో క్యాచ్ ఇచ్చాడని పఠాన్ విశ్లేషించాడు.మరో ఎండ్ లో బిహార్ కు చెందిన 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ ఇంటర్నేషనల్ డెబ్యూ కోసం క్రికెట్ లోకమంతా ఈగర్‌గా వెయిట్ చేస్తోంది.

## 10వ తరగతి కూడా పాస్ కాలేదు.. కానీ ఇండస్ట్రీలో తోప్ హీరోయిన్.




హీరోయిన్స్ గా రాణించడం అంటే అంత ఈజా కాదు. అవకాశాలు రావడమే కష్టం.. అయితే వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవడం కూడా అంతే కష్టం. చాలా మంది హీరోయిన్స్ తమ నటనతో ప్రేక్షకులను కట్టిపడేస్తూ హీరోయిన్స్ గా రాణిస్తున్నారు. చాలా మంది అందాల తారలు చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చి సక్సెస్ అయ్యారు. అవుతున్నారు కూడా.. అలాగే కొంతమంది ముద్దగుమ్మలు పెద్దగా చదువుకోకపోయినా సెలబ్రేటీలుగా మారి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ కూడా పెద్దగా చదువుకోకపోయినా ఇండస్ట్రీలో స్టార్ గా ఎదిగింది. ఈ స్టార్ హీరోయిన్ పదోవ తరగతి కూడా పాస్ కాలేదు.. కానీ రెమ్యునరేషన్ మాత్రం రూ.25 కోట్లు.. ఆస్తులు రూ.200 కోట్ల పైనే..ఇంతకూ ఆ వయ్యారి భామ ఎవరో తెలుసా..? ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేసి రాణించింది ఆ వయ్యారి. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు. చాలా మంది అభిమాన హీరోయిన్ ఆమె. ఆమె పేరు చెప్తే కుర్రకారు కేరింతలు కొడతారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ కూడా పెద్దగా చదువుకోకపోయినా ఇండస్ట్రీలో స్టార్ గా ఎదిగింది. ఈ స్టార్ హీరోయిన్ పదోవ తరగతి కూడా పాస్ కాలేదు.. కానీ రెమ్యునరేషన్ మాత్రం రూ.25 కోట్లు.. ఆస్తులు రూ.200 కోట్ల పైనే..ఇంతకూ ఆ వయ్యారి భామ ఎవరో తెలుసా..? ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేసి రాణించింది ఆ వయ్యారి. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు. చాలా మంది అభిమాన హీరోయిన్ ఆమె. ఆమె పేరు చెప్తే కుర్రకారు కేరింతలు కొడతారు. తెలుగులో వెంకటేష్, బాలకృష్ణ లాంటి లెజెండ్ యాక్టర్స్ సరసన నటించి మెప్పించింది ఆ బ్యూటీ . కానీ ఆమె టాలీవుడ్ భామ కాదు. బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న ఆ అమ్మడు.. తెలుగులో రెండే రెండు సినిమాలు చేసింది. ఆమె మరెవరో కాదు కత్రినా

## హైదరాబాద్‌లో 20 కోట్ల లగ్జరీ విల్లా ఉందా?



యూట్యూబర్‌గా కెరీర్ ప్రారంభించింది స్రవంతి చొక్కారపు. తన చురుకైన మాటలు, అందంతో బుల్లితెరపై మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక బిగ్ బాస్ తెలుగు రియాలిటీ షోతోనూ ఈ ముద్దుగుమ్మకు మంచి క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం టీవీ ప్రోగ్రామ్స్, రియాలిటీ షోస్, ప్రీ రిలీజ్ ఈవెంట్స్, సినిమా ఈవెంట్స్, అవార్డు వేడుకలు.. ఇలా సినిమా ఇండస్ట్రీకి సంబంధించి ఏ కార్యక్రమంలోనైనా స్రవంతి నే కనిపిస్తోంది. కాగా ఎప్పుడూ ట్రెడిషినల్ దుస్తులతో గ్లామరస్ గా కనిపించే ఈ యాంకరమ్మ భారీగా సంపాదిస్తోందని నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే రూ. 20 కోట్లతో హైదరాబాద్‌లో ఒక లగ్జరీ ఇల్లు కూడా కొనేసిందని వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై స్వయంగా క్లారిటీ ఇచ్చింది స్రవంతి. ఇటీవల గోదారి గట్టుపైన సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో యాంకర్ మంజూష మాట్లాడుతూ.. నీ గురించి బాగా వైరల్ అయిన ఫేక్ న్యూస్ చెప్పమని స్రవంతిని అడిగింది. దీనికి ఆమె నాకు 20 కోట్ల విల్లా ఉందని వచ్చిందని చెప్పింది. అసలు అలాంటిది ఎక్కడుంది, 20 కోట్లు కాదు కదా? కనీసం 2 కోట్లు విలువ చేసే విల్లా కూడా లేదని ఆన్సర్ ఇచ్చిందీ స్టార్ యాంకరమ్మ. అయితే మరి నీ మెడలో ఉన్న నెక్లెస్ ఒరిజనలేనా? అని యాంకర్ అడగ్గా.. ఒరిజినలే కాకపోతే ఇది బ్రాండ్ అండార్స్‌మెంట్ అని చెప్పింది స్రవంతి. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్ అవుతుండగా.. తనకు ఎలాంటి లగ్జరీ విల్లా లేదని స్రవంతి ఒక్క ముక్కలో క్లారిటీగా చెప్పేసింది. ఇదే సమయంలో భవిష్యత్‌లో మంచి ఇల్లు కొనాలనే ఆకాంక్ష అందరికీ ఉంటుందని ఆమె తెలిపింది.కాగా అనంతపురం జిల్లా కదిరికి చెందిన స్రవంతి.. చిన్న వయసులోనే హైదరాబాద్‌కు వచ్చేసింది. తొలుత హాస్టల్‌లో తర్వాత హోస్ట్ గానూ తన ట్యాలెంట్ ప్రూవ్ చేసుకుంది. పుష్ప ది రైజ్ రిలీజ్ సందర్భంగా అల్లు అర్జున్- సుకుమార్‌లతో చిత్తూరు యాసలో మాట్లాడుతూ స్రవంతి చేసిన ఇంటర్వ్యూ బాగా హైలెట్ అయ్యింది. దీంతో ఈ ముద్దుగుమ్మ పేరు మార్మోగిపోయింది. ప్రస్తుతం ఈ యాంకరమ్మ పలు సినిమాల్లోనూ నటిస్తూ బిజీ బిజీగా ఉంటోంది.

## సీఎం విజయ్ చివరి సినిమాకు సెన్సార్ క్లియరెన్స్!




అన్నీ అనుకున్నట్లుగా జరిగి ఉంటే దలపతి విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్' విడుదలై ఆరు నెలలు అయ్యేది. మొదట ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతికి విడుదల చేయాలని ప్రణాళికలు వేసుకున్నారు. అయితే వివిధ కారణాల వల్ల ఈ చిత్రం వాయిదా పడింది. ఇప్పటివరకు చిత్ర బృందం ఇంకా అధికారిక ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించలేదు. దీంతో విజయ్ ఫ్యాన్స్ బాగా నిరాశలో ఉన్నారు. దీనికి తోడు ఈ సినిమా గురించి అధికారిక సమాచారం లేకపోవడంతో, సోషల్ మీడియాలో కొత్త పుకార్లు వ్యాపిస్తున్నాయి. ఈ సినిమా గురించి ఇప్పటికే చాలా వార్తలు వచ్చాయి. అంతకుముందు, విజయ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా జూన్‌లో విడుదల అవుతుందని చెప్పారు. అయితే, అలా జరగలేదు. ఇప్పుడు వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం జన నాయగన్ చిత్రానికి సెన్సార్ పూర్తయిందని వార్తలు వస్తున్నాయి. విజయ్ సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి 'ఎ' సర్టిఫికేట్ లభించిందని తెలుస్తోంది. దీంతో ఈ సినిమా జూలై మధ్యలో విడుదల కావచ్చని అంచనా వేస్తున్నారు.కొన్ని నివేదికల ప్రకారం జననాయగన్ చిత్రం ఆగస్టు 7న విడుదలయ్యే అవకాశం ఉందని కూడా చెబుతున్నారు. కాగా ఈ సినిమా పైరసీ ఇప్పటికే సోషల్ మీడియాలో లీక్ అయ్యింది. దీంతో వీలైనంత త్వరగా ఈ సినిమాను రిలీజ్ చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. అయితే ఈ వార్తలకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లభించలేదు. ఈ చిత్రం జూన్‌లో విడుదలవుతుందన్న మునుపటి వార్తలు కూడా అవాస్తవమే. ఈ గందరగోళాన్ని తొలగించేందుకు, నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ త్వరలోనే అధికారిక తేదీని ప్రకటించే అవకాశం ఉంది. హెచ్. వినోద్ తెరకెక్కించిన ఈ సినిమాలో పూజా హెగ్డే, బాబీ డియోల్, మమితా బైజు, ప్రకాష్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటించారు. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.

## రెండు సర్జరీలు.. 48 కుట్లు



అఖిల్ అక్కినేని హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా లెనిన్. ఏజెంట్ తర్వాత ఏకంగా మూడేళ్లు గ్యాప్ తీసుకుని మరీ ఈ సినిమా చేశాడీ అక్కినేని అందగాడు. మురళీ కిశోర్ తెరకెక్కించిన లెనిన్ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటించింది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, సాంగ్స్, ట్రైలర్ కంటెంట్ మూవీపై అంచనాలు పెంచేసింది. అన్ని హంగులు పూర్తి చేసుకున్న లెనిన్ సినిమా జులై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో సినిమా ప్రమోషన్లలో చిత్ర బృందం బిజీ బిజీగా ఉంటోంది. హీరో, హీరోయిన్లు అఖిల్, భాగ్యశ్రీ బోర్సేలు కూడా చురుగ్గా ప్రమోషన్లలో పాల్గొంటున్నారు. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఈ క్రమంలో రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూకు హాజరైన అఖిల్ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే మూడేళ్లు గ్యాప్ ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో వివరించాడు.'ఏజెంట్' సినిమా తర్వాత వరసగా సినిమాలు చేయాలనుకున్నాను. కానీ ఆ సినిమా విడుదలైన మూడు నెలలకు ప్రమాదవశాత్తు బాత్రూంలో జారి పడ్డాను. నా చేతికి గాజు ముక్కలు బలంగా గుచ్చుకున్నాయి. ఎడమ చేతి వేళ్లకు రెండు శస్త్ర చికిత్సలు జరిగాయి. మొత్తం 48 కుట్లు పడ్డాయి. 8 నెలల పాటు బరువులు ఎత్తలేకపోయాను. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి దాదాపు 16 నెలలు పట్టింది. ఇలా మూడేళ్లు విరామం తీసుకున్నందుకు నా అభిమానులు నాపై చాలా కోపంగా ఉన్నారు. ఇలా మరోసారి జరగదని వాళ్లకు నేను హామీ ఇస్తున్నాను' అని అఖిల్ చెప్పుకొచ్చారు.

## క్షణ క్షణం ఉత్కంఠ.. జనాలు తెగ చూస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్..



ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఒక యాక్షన్ థ్రిల్లర్ డ్రామా తెగ వైరలవుతుంది. ఆ సినిమా పేరు అనలి. ఈ మూవీ ప్రస్తుతం ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ఒక తల్లి తన బిడ్డను రక్షించుకోవడానికి పడే తపన, చేసే పోరాటమే ఈ సినిమా ముఖ్య కథాంశం. థ్రిల్లర్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక విభిన్నమైన అనుభూతిని అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింథియా లూర్దే (జఎత్ప్రఋ రాశీబతీసవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.'జాన్సి' అనే ఒక సామాన్యమైన మహిళ, ఆమె ఎనిమిదేళ్ల చిన్నారి ఒక ఊహించని ప్రమాదకరమైన పరిస్థితిలో చిక్కుకుంటారు. ఒక భయంకరమైన రాత్రి వేళ ముగ్గురు క్రూరమైన వ్యక్తులు వారిని వేటాడుతుంటారు. ఆ ముగ్గురు హంతకుల బారి నుంచి తన బిడ్డను కాపాడుకోవడానికి ఆ తల్లి ఎలాంటి సాహసాలు చేసింది? తన తెలివితేటలు, మనోధైర్యంతో ఆ రాత్రిని ఎలా దాటగలిగింది? అనేదే సినిమా. సింథియా లూర్దే (జఎత్ప్రఋ రాశీబతీసవ) ప్రధాన పాత్ర అయిన జాన్సిగా అద్భుతమైన నటనను కనబరిచారు. ఒకవైపు భయం, మరోవైపు బిడ్డను రక్షించుకోవాలనే పట్టుదలను ఆమె తన నటనతో పండించారు.నెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (ర్తాఘునేప్తఱ ఖుంబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేనా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా నిలిచిందినెగెటివ్ పాత్రల్లో కబీర్ దుహాన్ సింగ్, శక్తి వాసు (ర్తాఘునేప్తఱ ఖుంబ) తమ నటనతో మెప్పించారు. దినేష్ దేనా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. సర్వైవల్ థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ దృష్ట్యా, ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ మూవీ మంచి వీక్షక ఆదరణను సొంతం చేసుకుంది. హిందీ, తమిళ వెర్షన్లతో పాటు దక్షిణాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా

## చేతికి కట్టుతో ఫోటో షేర్ చేసిన టాలీవుడ్ హీరో..



పైన ఫోటోలో కనిపిస్తున్న హీరో ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. ముఖ్యంగా వరుస హిట్స్ అందుకుంటూ దూసుకుపోతున్నారు. తాజాగా తన కొత్త సినిమా కోసం తన బాడీ మేకోవర్ పూర్తిగా మార్చేశాడు. ఇందుకు సంబంధించిన ఫోటోస్ తన ఇన్ స్టా ఖాతాలో షేర్ చేయగా.. న్యూలుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. ఇంతకీ అతడు ఎవరో గుర్తుపట్టారా.. ? ఈ హీరో మరెవరో కాదండి.. న్యాచురల్ స్టార్ నాని. అసిస్టెంట్ డైరెక్టర్ గా సినీ రంగంలోకి అడుగుపెట్టిన నాని.. అష్టా చెమ్మా సినిమాతో హీరోగా మారారు. మొదటి సినిమాతోనే సూపర్ హిట్ అందుకున్నారు. తన ప్రతిభతో తక్కువ సమయంలోనే మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం నాని డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఈ సినిమా కోసం నాని లుక్ పూర్తిగా మార్చేశారు.ఇదిలా ఉంటే.. తాజాగా నాని తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలు వైరలవుతున్నాయి. అందులో నాని లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. లాంగ్ హెయిర్.. గుబురు గడ్డం, స్టన్నింగ్ బాడీ లుక్ తో కనిపించారు నాని. అలాగే ఆ ఫోటోలలో నాని ఎడమచేతి మోచేతికి పెద్ద బ్యాండేజ్ కట్టి ఉండటం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఫోటోస్ షేర్ చేస్తూ.. "ఘాయల్ హూ.. ఇస్లీయే ఘాతక్ హూ" (గాయపడ్డాను.. అందుకే మరింత ప్రమాదకరంగా మారాను) అంటూ ఒక పవర్‌ఫుల్ దురందర్ సినిమా డైలాగ్‌ను క్యాప్షన్‌గా జోడించారు. జూలై నెలను ఇలాంటి ఒక క్రేజీ అప్‌డేట్‌తో ప్రారంభించిన నాని, త్వరలోనే ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తోంది.అయితే ఈ గాయం సినిమా షూటింగ్ సమయంలో జరిగిందా లేదా మరేదైనా కారణమా అనే విషయంపై నాని ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఇక నాని లుక్ చూసి ఫైర్ అంటూ ఎమోజీస్ షేర్ చేస్తున్నారు ఫ్యాన్స్. మరోవైపు, నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com